తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-1-2019 మంగళవారం సంపుటి : 24 సంచిక : 333 పేజీలు :16 వెల : 6.50

హ్యాపీ న్యూ ఇయర్ 2019



కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

నేటి నుంచే హైకోర్టు

ఉదయం గం.11.30కి ముహూర్తం

విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ప్రవీణ్ కుమార్ చేత ప్రమాణం చేయించనున్న గవర్నర్ నరసింహన్

హైదరాబాద్ నుండి సిబ్బంది, ఫైళ్లు తరలింపు

ప్రత్యేకంగా 10 బస్సులు ఏర్పాటు

ఎపి లాయర్లకు తెలంగాణ లాయర్ల వీడ్కోలు



సోమవారం హైదరాబాద్‌లోని హైకోర్టువద్ద ఎపి జడ్జిలకు, న్యాయాధికారులకు వీడ్కోలు పలుకుతున్న తెలంగాణ జడ్జీలు

విజయవాడ సిటీ హైదరాబాద్/డిసెంబరు 31,ప్రభాతవార్త: హైకోర్టుతరలింపు ప్రక్రియప్రారంభమైంది. హైకోర్టులో సోమవారం హడావుడి నెలకొంది. కేంద్రం ఆదేశాల మేరకు రాష్ట్ర హైకోర్టు విభజన జరిగిన నేపథ్యంలో దానిని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఎపి న్యాయవాదులు హైకోర్టు ఏర్పాటుకు కొంత సమయం ఇవ్వాలని కోరుతూ పిటీషన్‌ను దాఖలు చేసినవిషయం విదితమే. అయితే దీనిపై దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇది అత్యవసరంగా విచారించదగ్గ పిటీషన్ కాదని,దీనిని సాధారణ పిటీషన్‌గా ఈ నెల 2న విచారిస్తామని పేర్కొనడంతో హైకోర్టు తరలింపు ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో హైకోర్టులో ఎపి రాష్ట్ర హైకోర్టు కోసం విభజించిన సిబ్బందిని,ఫైళ్ళను తరలించేందుకు 10 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.ఎపి న్యాయవాదులకు తెలంగాణా న్యాయవాదులు భావోద్వేగంతో సోమవారం హైకోర్టులో వీడ్కోలు పలికారు. మంగళవారం ఉదయం ఎపి రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ఛీఫ్ జస్టిస్‌గా ఉదయం 11.30కు విజయవాడ లోని ఇందిరాగాంధీ ≫2

1332 ఉద్యోగాలకు ఏడు నోటిఫికేషన్లు

నిరుద్యోగులకు కొత్త సంవత్సర కానుక

అమరావతి,డిసెంబర్31,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : నిరుద్యోగల యువతీ యువకులకు రాష్ట్రప్రభుత్వం కొత్త సంవత్సరకానుకను పురస్కరించుకొని ఏపిపిఎస్సీచే 1332 ఉద్యోగాలకు సోమవారం ప్రభుత్వ నోటిఫికేషన్‌కు గ్రీన్ సిగ న్నల్ ఇచ్చింది.గ్రూప్-1క్రింద 169,గ్రూప్-2కు 446, నాన్ ఎగ్జిక్యూటీవ్ పోస్టులకు 292,ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 154,ఏఎస్‌ఓ పోస్టులకు 150,సీనియర్ ఎకౌంటెంట్లు 50,ఎక్సైజ్ శాఖలో ఎస్సై పోస్టులకు 50, పంచాయితీ రాజ్ శాఖలో ఎక్స్‌టెన్షన్ అధికారులు 40, డిప్యూటీ తహసీల్దార్లు 40, ఖజానాశాఖలో సీనియర్ ఎకౌంటెంట్లు 13,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్ పోస్టులు 405,పిషరీస్ డెవలప్‌మెంట్ అధికారులు 43,ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్లు 10,ప్రభుత్వ డిగ్రీకళాశాలో లెక్చరర్ పోస్టులు 308,డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఫర్మేషన్ ఇంజనీర్ పోస్టులు 5లకు నోటిఫికేషన్ జారీచేశారు.ఈనెల 7నుంచి 31వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించనున్నారు.

దేశంలో తిరుగులేని శక్తిగా ఎపి: కలెక్టర్లు 2లో



సోమవారం గుంటూరు జిల్లాలోని జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం

డివైడర్‌ను ఢీకొన్న కారు

నలుగురు విద్యార్థుల దుర్మరణం

అతివేగమే ప్రమాదానికి కారణం

గుంటూరు,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి: గుంటూరు జిల్లా లాల్‌పురం వద్ద గుంటూరు-చిలకలూరిపేట జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆర్,వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు మృతి చెందారు.వీరు వెళ్తున్న వాహనంలో మొత్తం7గురు విద్యార్థులు ఉండగా ప్రమాదంలో అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. ఒక వ్యక్తి ఆసుపత్రిలో మృతి చెందాడు. గుంటూరు రూరల్ పోలీసులు కథనం ప్రకారం ప్రమాదరం జరిగిన కారు ఆసమయంలో 160 కి,మీ వేగంతో వెళ్తున్నట్లు ≫2

తగ్గిన వంటగ్యాస్ ధర



న్యూఢిల్లీ, డిసెంబరు 31: సబ్సిడీతో కూడిన వంటగ్యాస్ సిలిండర్ ధరను కేంద్రం రూ.5.91 రూపాయలు తగ్గించింది. నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి వంటగ్యాస్ సిలిండర్లను తగ్గించింది. ఇపుడు ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.494.99గాను, నాన్ సబ్సిడీ సిలిండరు ధర 689 గాను ≫2

ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు 7న ప్రారంభం



సోమవారం రాత్రి విజయవాడలో న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు, సిఎస్ పునేఠ, డిజిపి ఠాకూర్ తదితరులు

సేవారంగంలో అన్ని రాష్ట్రాలకు దీటుగా ఎపి: సిఎం చంద్రబాబు

అమరావతి,డిసెంబర్31,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల స్థాపన,సీడ్ పార్కు నెలకొల్పడం ఉపాధి నైపుణ్యరంగాల్లో పరుగులు తీసు_ందని తెలంగాణా రాష్ట్రంకంటే అన్ని రంగాల్లో ఏపిని తీసుకొచ్చామని తలసరి ఆదాయం పెంపొందించడానికి పరిశ్రమ, పర్యాటకం,సేవరంగాలే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.సోమవారం 9వ శ్వేతపత్రం విడుదలతోపాటు విలేకర్ల సమావేశంలో కూడా ప్రస్తావించారు.చారిత్రక కారణాల వల్లే ఏపిలో సేవారంగం పారిశ్రామిక రంగం వెనుకబడ్డాయని ఆ రంగాలను ముందుకు తీసుకెళ్ళేందుకు నాలుగున్నరేళ్ళుగా అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు.వ్యవసాయ అనుబంధ పరి శ్రమల్లో అభివృద్ధి సాధనే లక్ష్యంగా సర్వీసు సెక్టార్‌లో పర్యాటక రంగం పెంపొందించడం హెల్త్,టూరిజం,ఎడ్యుకేషన్,టూరిజం గ్రోత్ ఇంజన్లు అని ఆయన అన్నారు.కర్నూలు ఓర్వకల్లులో 12,203ఎకరాల్లో మెగాపారిశ్రామిక హబ్ అదేజిల్లాలో 600ఎకరాల్లో సీడ్‌పార్కు, కడపలో 6,553ఎకరాల్లో మెగా పారిశ్రామిక పార్కు, కర్నూలు ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో గ్రీన్‌ఫీల్డులో 999.50 ≫2

ఓటర్ ఐడితో మొబైల్ నంబర్ అనుసంధానం

దేశంలోనే ఈ విధానం తొలిసారి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శిసోడియా

విజయవాడ డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి : ఓటర్‌ఐడి (ఎలక్ట్రోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డ్) తో ఓటర్‌సెల్ నెంబరు అనుసంధానం చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి.సిసోడియా చెప్పారు. దేశంలో ఈ విధంగా అనుసంధానం చేస్తున్న మొదటి రాష్ట్రం మనదేనన్నారు. సచివాలయం 5వబ్లాకు మొదటి అంతస్థులోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం కొత్తగా ఓటర్లుగా చేరిన పదామందిని సన్మానించి వారికి టాబ్‌లు అందజేశారు. 2019 ఎన్నికలకు కమీషను క్యాలండర్‌ను సిసోడియా విడుదలచేసి కృష్ణాజిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి బి.లక్ష్మీకాంతంకు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యఓఉడు యు.మురళీకృష్ణ సంఘం మహిళా నాయకురాళ్ళకు అందజేశారు.ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ రాష్ట్రంలో 3కోట్ల70లక్షల మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దాదాపు అందరూ ఓటర్లకు సెల్‌ఫోన్లు అధిక మందికి స్మార్ట్ ఫోన్లు ఉండే అవకాశం ఉందన్నారు. ఈ విధంగా అనుసంధానం చేయడం ≫2

దేశంలో తిరుగులేని శక్తిగా ఎపి: కలెక్టర్లు

విజయవాడ డిసెంబరు 31 ప్రభాతవార్త ప్రతినిధి : నీరు-ప్రగతి పురోగతిపై సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాల కలెక్టర్లు వివిధ శాఖల అధికారులు 2018లో అద్భుతంగా పనిచేశాం అన్ని శాఖలలో మంచి పురోగతి సాధించాం ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్టంటో ప్రతిఒక్కరికీ సదుపాయాలు కల్పించాం ప్రజల ఇబ్బందులను తొలగించాం. 2018లో చేసిన కృషిఫలితాలు 2019లో వస్తాయని తెలిపేరు. తొలి 6నెలల్లోనే 11.5% వృద్దిసాధించామని తెలిపారు. ఈ ఏడాది వివిధరంగాలలో 675 పైగా అవార్డులు సాధించారు.
కృషి, కళ్యాణ యోజనలో మన3 జిల్లాలు దేశంలోనే నెంబరు1గా గుర్తింపు పొందాయని తెలిపారు. విజయనగరం, విశాఖ, కడప ఈ ఘనతసాధించాయి. ముందు చూపు, నూతన ఆవిష్కరణలు, జవాబుదారీతనం, డిజిటలై జేషన్, ఉబరైజేషన్, కన్వర్జెన్స్, టెక్నాలజీ మరియు ట్రాన్స్ ఫరేషన్(వయాడక్ట్) తోనే ఇన్ని అవార్డులు సాధించామన్నారు. నేను బృంద నాయకుడ్ని మాత్రమే. మొత్తం ఘనత బృందానికే చెల్లుతుందని తెలిపారు. సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. 2019లో అందరికీ శుభం జరగాలని కోరారు. తిరుగులేని శక్తిగా ఎపి రూపొందాలన్నారు. విశాఖలో మెడ్‌టెక్ జోన్ దేశానికే తలమానికం. 175 నియోజకవర్గాలలో యువత ఉపాథి కోసమే ఎంఎస్‌ఎంఈ పార్కులు 5వేల మంది కౌలు రైతులకు పంటరుణాలు దేశంలోనే చరిత్ర రాష్ట్రంలో కౌలురైతులు పెట్టుబడికి ఇబ్బంది లేకుండా చేశాం అని తెలిపారు. పంటభీమా రాష్ట్రప్రభుత్వ వాటా వెంటనే విడుదలచేయాలని కోరారు. కేంద్రంవాటా విడుదల చేసేలా వత్తిడి తేవాలని తెలిపారు. రబీలో వ్యవసాయంలో వృద్ధి మరింత పెరగాలి.

నరేగాలో ఇప్పటికే 7వేల కోట్లు సద్వినియోగం

ఇదేస్ఫూర్తితో రాబోయే 4నెలలు మరిన్ని నిథులు పొందాలి అన్నారు. 345కరువు మండలాలలో 150రోజుల పనిదినాలను కల్పించాలి. 18లక్షల కుటుంబాలకు అదనపు పనిదినాలలబ్ధి. ఇంకుడుకుంటల త్రవ్వకం ముమ్మరం చేయాలని కోరారు.

ఈ రోజు ఇక్కడ క్రొత్త ఓటర్లను సన్మానించి ట్యాబ్‌లు అందజేసినట్లు తెలిపారు. ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జనవరి 11వ తేదీన ఓటర్ల జాబితా బిడుదల చేస్తామని అందులో తమ పేరు ఉందో లేదో అందరూ చూసుకొని లేనివారు తమ పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ వేసే చివరి రోజు వరకు ఓటర్లుగా నమోదు చేయించుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత తుది జాబితా విడుదల చేస్తామన్నారు. ఎవరికైనా ఏమైనా అనుమానాలు ఉంటే ఎన్నికల సంఘం టోల్‌ఫ్రీ నెంబరు 1950కి ఫోన్‌చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఓటుహక్కుకు సంబంధించిన ఓటర్లను చైతన్య పరచటానికి సామాజిక మాధ్యమాన్నికూడా విస్తృతంగా ఉపయోగించుకున్నట్లు సిసోడియా చెప్పారు. జనవరి 26న ఓటర్స్‌డే సందర్భంగా కూడా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించి అధిక మందిని ఓటర్లుగా చేర్చడానికి ప్రయత్నిస్తామన్నారు. ఎలక్షన్ కమీషన్ క్యాలెండర్‌లోకూడా ఓటరుకు కావలసిన సమాచారమంతా పొందు పరచినట్లు తెలిపారు.
అవకతవకలకు తావు లేకుండా 4 ఐఏఎస్‌అధికారుల పర్యవేక్షణ ఓటర్ల జాబితాలో ఎక్కడా ఎటువంటి అవకతవకలకు తావులేకుండా రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో 4గురు ఐఏఎస్ అధికారులు స్వయంగా పర్యవేక్షి స్తుంటారని తానుకూడా వివిధ ప్రాంతాలలో పరిశీ లిస్తుంటానని సిసోడియా చెప్పారు. 85ఏళ్ళు దాటిన వృద్ధుల జాబితా ప్రత్యేకంగా తయారు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న భోగస్ ఓటర్ల విషయం ఒక విలేఖరి ప్రస్తావించగా అన్నిటిని పరిశీలిస్తున్నామని 2,3 చోట్ల నమోదయిన వాటిని తొలగిస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షాల వారు 58లక్షల భోగస్ ఓట్లు ఉన్నట్లు ఒక జాబితా ఇచ్చారని తెఇపారు. వాటిలో 2,3చోట్ల నమోదయిన 27లక్షల పేర్లను తొలగించారని తెలిపారు.

అనుసంధానం

≫ ద్వారా ఎన్నికల సంఘం ఓటరుకు ఎస్‌ఎమ్మెస్ ల ద్వారా నేరుగా సమాచారం పంపించటానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. మధ్యలో మరొకరి అవసరం ఉండదని తెలిపారు. వెబ్‌సైట్‌లో ఓటరు ఐడి, సెల్‌నెంబరు అనుసంథానం చేసే ప్రక్రియ ఒక వారంలో అందుబాటులోకి తీసుకువస్తామని చేప్పారు. అలాగే ఓటరుకూడా మెసేజ్‌లు పంపి తనకు కావలసిన సమాచారం తెలుసుకోవచ్చన్నారు. ఓటరు మెసేజ్ పంపిన ఆథారంగా అతని పేరు, తండ్రిపేరు. ఊరు పేరు, పోలింగ్‌కేంద్రం, అడ్రస్, పోస్టల్, పిన్‌కోడ్ వంటి విషయాలన్నీ మాకు తెలిసిపోతాయని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ఓటరుకు ఓటు వేయవలసిన పోలింగ్‌స్టేషన్‌తో పాటు ఇంటి నుంచి ఏ మార్గంలో వెళ్ళాలో చూపించే మ్యాప్ కూడా పంపుతామని తెలిపారు. రాజ్యంగం ప్రకారం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుంటూ ఉత్తమ పాలన కోసం ఓటుహక్కు ప్రాధాన్యతను వివిధ సమాచార మాధ్యమాలద్వారా ఓటర్లకు తెలియజేస్తామన్నారు. గ్రామీణప్రాంతాలలో పోలైన ఓటింగ్‌శాతం బాగానే ఉంటుందని పట్టణ ప్రాంతాలలో తక్కువగా ఉంటుందని దానిని పెంచడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పట్టణప్రాంతాలలో ఓటర్లు ఎక్కువ మంది ఓటు వేసే విథంగా వారిలో చైతన్యం కలిగిస్తామని తెలిపారు. అవకాశం ఉంటే వారు ఓటువేసే పోలింగ్‌బూత్‌వద్ద ఏ సమయంలో ఎంత మంది బారులుతీరి ఉన్నారోకూడా తెలియటానికి సాథ్యాసాథ్యాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. 18ఏళ్ళ దాటిన ప్రతిఒక్కరూ ఓటర్లుగా చేరటానికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రొత్తగా ఓటర్లుగా చేరే యువతీయువకులను, దివ్యాంగులను రాష్ట్ర స్థాయిలో జిల్లాస్థాయిలో మండల గ్రామస్థాయిలో సన్మానిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే

మ్యారేజ్ యాక్టు ప్రతి మతానికి సమానంగా ఉండాలి

సిఎం చంద్రబాబు

అమరావతి,డిసెంబర్31,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: దేశంలో అందరికీ ఒకే చట్టం ఉండాలని తమ సిద్ధాంతం కూడాఅదేనని ఒక కులానికి,ఒక మతానికి ఒకరూలు తీసుకొచ్చేయత్నం చేస్తుందని మ్యారేజీ యాక్టు ప్రతి ఒక్కరికి సమానంగా ఉండాలని లోకసభలో ఎన్డీయే ప్రభుత్వం విపక్ష ఎంపీలపై దౌర్జాన్యాలు చేసి తలాక్ బిల్లును ఆమోదించడం అన్యాయమన్నారు.సోమవారం తలాక్‌బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో బిల్లు వీగిపోయే విధంగా చర్యలు తీసుకోవలాని ఏపి సీఎం చంద్రబాబు నాయుడు ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి బిజేపేతర పార్టీ నేతలకు సూచించారు.

వారం - వర్జ్యం

1-1-2019 మంగళవారం
శ్రీ విళంబినామ సంవత్సరం, దక్షిణాయణం,
మార్గశిరమాసం, మూల కార్తి, కృష్ణపక్షం
ఏకాదశి రా 01-28
స్వాతి ఉ.08.45
వ.మ.2.34-4.13వ
రా.కా.మ.3.00-4.30
యమ ఉ.9.00-10.30

మేషం: ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు. బంధుమిత్ర కలయికలు, సామాన్య ధనం.

వృషభం: భూ సంబంధ వ్యవహారాలందు నష్టాలకు అవకాశం. మనశ్శాంతిని ఆశిస్తారు.

మిథునం: రాజకీయ నాయకులు నిందలు పాలవ్వవచ్చును. వృత్తులందు అధిక ధనలాభాలు.

కర్కాటకం: ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు. బంధుమిత్ర కలయికలు, సామాన్య ధనం.

సింహం: ప్రతి విషయంలో ఇతరులు కూడ మిమ్ములను సంప్రదిస్తారు. నిరాశ ఉంటుంది.

కన్య: ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు. బంధుమిత్ర కలయికలు, సామాన్య ధనం.

తుల: మీ ఆలోచనలు కార్యరూపం దాల్చి కార్యసిద్ధిని ప్రసాదిస్తాయి. సామాన్య ధనప్రాప్తి.

వృశ్చిక: ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు. బంధుమిత్ర కలయికలు, సామాన్య ధనం.

ధనస్సు: మీ ఆలోచనలు కార్యరూపం దాల్చి కార్యసిద్ధిని ప్రసాదిస్తాయి. సామాన్య ధనప్రాప్తి.

మకరం: ప్రభుత్వ అధికారులను కలుసుకుంటారు. బంధుమిత్ర కలయికలు, సామాన్య ధనం.

కుంభం: మీ ఆలోచనలు కార్యరూపం దాల్చి కార్యసిద్ధిని ప్రసాదిస్తాయి. సామాన్య ధనప్రాప్తి.

మీనం: చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన రోజు. వాహన ప్రయాణాలలో జాగ్రత్తను వహించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

నేటినుంచే హైకోర్టు





సోమవారం హైదరాబాద్‌నుండి ప్రత్యేక బస్సుల్లో విజయవాడకు బయలుదేరిన హైకోర్టు సిబ్బంది

≫ స్టేడియంలో జస్టిస్ ప్రవీణ్‌కుమార్,తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌గా నేటి ఉదయం 8.30కు జస్టిస్ రాధాకృష్ణలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ వీరిద్దరితో ఆయా ప్రాంతాల్లో ప్రమాణ స్వీకారాన్ని చేయించనున్నారు.ఇదిలా ఉంటే విజయవాడలో ఎపి రాష్ట్ర హైకోర్టు కార్యకలాపాలకు, న్యాయమూర్తులకు, న్యాయస్థాన సిబ్బందిల వసతికి తగిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నూతన సంవత్సరమైన జనవరి 1న ఎపి హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌తో పాటు ఇతర న్యాయమూర్తులు కూడ ఇందిరాగాంధి స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. హైకోర్టు కార్యాలయం కోసం మహాత్మాగాంధి రోడ్డు (బందరు రోడ్డు) లోని ఎపిఏటి భవనంలో 10వేల చదరపు అడుగులు కేటాయిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేఠ ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో పర్నిచర్ సమకూర్చాలని సిఆర్‌డిఏ అధికారులను ఆదేశించారు. హైకోర్టు కార్యకలాపాలకవసరమైన కంప్యూటర్లను సమకూర్చాలని ఐటి శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. హైకోర్టు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్లకు నోవోటెల్ హోటల్‌లో వసతి ఏర్పాటు చేయాలని ప్రొటోకాల్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఇతర న్యాయశాఖ అధికారులకు స్టేట్ గెస్ట్‌లో వసతులను ఏర్పాటు చేయనున్నారు.

ఉద్వేగభరితమైన న్యాయవాదులు

హైదరాబాద్ లోని హైకోర్టు వద్ద సోమవారం ఉద్వేగభరిత సన్నివేశాలు కల్పించాయి. ఉమ్మడి ఏపిలో,విభజన తర్వాత హైదరాబాద్ లోని హైకోర్టు తెలుగు రాష్ట్రాలకు ప్రధాన న్యాయాలయం ఉండగా నేటి నుండి ఏపికి నేటి నుండి ప్రస్తుతం విజయవాడలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కొలువుదీరనుంది.ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ లోని హైకోర్టు వద్ద ఎపి హైకోర్టు సిబ్బంది,లాయర్లు చివరి రోజైన సోమవారం తెలంగాణా లాయర్లు,న్యాయస్థాన సిబ్బందితో సెల్ఫీలు దిగి జ్ఞాపకాల ఊసులతో బయలుదేరారు. తెలంగాణా న్యాయవాదులు భావోద్వేగంతో ఎపి న్యాయవాదులకు స్వీట్లు తినిపించారు.సోమవారం సాయంత్రానికి న్యాయస్థాన ఉద్యోగులు బస్సుల్లో విజయవాడ లోని ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టుగా ఏర్పాటు చేయనున్న సిఎం క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. న్యాయమూర్తులు కూడ తరలివచ్చారు.

న్యాయవాదులకు ఎంట్రీ పాసుల సమస్య లేదు

నేడు జరుగనున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలనుకుంటున్న విజయవాడ,కృష్ణాజిల్లా న్యాయవాదులు గాని లేదా రాష్ట్రం లోని ఇతర ప్రాంతాల న్యావాదులు ఎవరైనా జనవరి 1న జరుగనున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకాదలుచుకుంటే ఎంట్రీ పాసులు లేకపోయినా,ఎంట్రీ వద్ద న్యాయవాదులు తమ ఐడెంటిటీ కార్డునుచూపిస్తే చాలని,సమయాభావం వల్ల పాసులు అందరికీ సకాలంలో అందచేయలేక పోయినందున,జిల్లా జడ్జి స్పందించి, పోలీసులకు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

సిఎం క్యాంప్ ఆఫీసులో 10 కోర్టు హాళ్ళ ఏర్పాటు

సిఎం క్యాంప్ ఆఫీసుకు తరలివచ్చిన హైకోర్టు కోసం ఇప్పటికే 10 కోర్టు హాళ్లను ఏర్పాటుచేశారు. న్యాయమూర్తులనుండి న్యాయస్థానసిబ్బంది వరకు అందరికీ వసతి సౌకర్యాలు అధికారులు కల్పించారు. నాలుగు రోజులపాటు రాష్ట్ర హైకోర్టు పనిచేసిన తర్వాత సంక్రాంతి సెలవులు వస్తాయి. ఈ లోగా నేల పాడులో నిర్మిస్తున్న రాష్ట్ర తాత్కాలిక హైకోర్టు భవన నిర్మాణాన్ని ఈ నెలాఖరులోపు పూర్తిచేస్తామని ఇప్పటికే మంత్రి నారాయణ ప్రకటించారు.

గౌరవ వందనం స్వీకరించిన ఎపి హైకోర్టు ఛీఫ్ జస్టిస్ జస్టిస్ ప్రవీణ్‌కుమార్

విజయవాడ నగరానికి చేరుకున్న,నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న రాష్ట్ర తాత్కాలిక ఛీఫ్ జస్టిస్ జస్టిస్ ప్రవీణ్‌కుమార్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అత్యవసర విచారణకు నిరాకరించిన సుప్రీంకోర్టు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విభజనకు మరింత సమయం కోరుతూ ఏపీ న్యాయవాదుల సంఘం వేసిన పిటీషన్‌పై విచారణకు అత్యవసరంగా స్వీకరించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. విజయవాడలో హైకోర్టు నిర్వహించేందుకు సరైన వసతులు, సౌకర్యాలు లేవని, దీన్ని దృష్టిలో ఉంచుకుని విభజకు మరికొంత సమయం ఇవ్వాలని కోరుతూ ఏపీ న్యాయవాదుల సంఘం సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలోనే హైకోర్టు తరలింపును నిలుపుదల చేస్తూ అత్యవసరంగా ఆదేశాలు జారీ చేయాలని హౌస్ మోషన్ పిటీషన్‌ను కోర్టులో దాఖలు చేశారు. దీనిపై అత్యసవర విచారణకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. ఈ పిటీషన్‌ను అత్యవసరంగా విచారించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. జనవరి 2వ తేదీన ఇతర పిటీషన్లతో పాటు మామూలుగానే హైకోర్టు విభజనకు సంబంధించిన పిటీషన్‌ను విచారణకు చేపడతామని తేల్చిచెప్పింది. దీంతో ఆంధ్రప్రదేశ్ జడ్జిలు, న్యాయవాదులు విజయవాడకు వెళ్లేందకు సిద్ధపడ్డారు.

త్రిపుల్ తలాక్‌పై రాజ్యసభలో రచ్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 31: ముస్లింహక్కులపరిరక్షణకు ఉద్దేశించిన బిల్లుగా చెపుతున్న ట్రిపుల్ తలాక్‌బిల్లును రాజ్యసభలోప్రతిపక్షాలు తీవ్రంగా ప్రతిఘటించాయి. ఈ బిల్లును ఆమోదించేముందు జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపించాలని పట్టుబట్టాయి. ప్రతిపక్షాల ఐక్యకూటమి ముసాయిదా చట్టాన్ని ముందు సెలెక్ట్‌కమిటీకి పంపించి పునఃసమీక్ష చేయించాలని పట్టుబట్టింది. కేంద్ర న్యాయశాఖమంత్రి రవిశంకర్‌ప్రసాద్ ఈబిల్లును రాజ్యసభలో సోమవారం ప్రవేశపెట్టారు. ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య ఈబిల్లు ఆమోదంపై చిట్టచివరి నిమిషం వరకూ విఫలయత్నాలుజరిగాయి. చివరకు రోజంతా కూడా ఇదే తరహా వాగ్వాఆదాలతో నడవడంతో రాజ్యసభ కార్యకలాపాలేమీ సాగలేదు. ఒక్క ట్రిపుల్ తలాక్‌పైనే రోజంతా విఫలచర్చలుజరిగి చివరకు బుధవారానికి సభ వాయిదాపడింది. అంతేకాకుండా ఎఐఎడిఎంకె సభ్యులు కావేరి జలవివాదాలు, మేకధాతు ప్రాజెక్టునిర్మాణానికి కర్ణాటకకు అనుమతించడం వంటి అంశాలపై వెల్‌లోనికి దూసుకువచ్చి నిరసన ప్రకటించారు. సభ 15 నిమిషాలు వాయిదాపడితర్వాత తలాక్‌బిల్లు చర్చకు వచ్చింది. ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్ మాట్లాడుతూ కీలకబిల్లుపై పరిశీలన అవసరమని, సభలో సగానికపైగా సభ్యులు అనేక పార్టీలకు చెందినవారున్నారని, వారి ఆకాంక్షలమేరకు బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు.

పోలీసులను అన్నివిధాలా ఆదుకుంటా

ప్రతిస్టేషన్‌కు మౌలిక సదుపాయాలు

పలువురికి పదోన్నతులు

అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త: పోలీసుశాఖలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయంచేస్తుందని ఏండ్ల తరబడి పదోన్నతుల కోసం 2019కానిస్టేబుళ్ళకు హెడ్‌కానిస్టేబుళ్ళుగా,566మందికి హెడ్‌కానిస్టేబుళ్ళకు ఏఎస్సైగా పలువురు ఎస్సైలను సీఐలుగా,45డిఎస్పీలకు అడిషనల్‌ఎస్పీలుగా పదోన్నతి కల్పించామని సీఎం సోమవారం విజయవాడ నగరంలో జరిగిన సీఎంకు పోలీసులు చేసిన అభినందనకార్యక్రమంలో ప్రకటించారు.పోలీసులకు ద్విచక్రవాహనాలు, పోలీస్టేషన్లకు నాలుగు చక్రాల వాహనాలు,వాహనాల్లేని పోలీస్టేషనుకు వాహనాలు,జీపులు,మోటార్‌బైకులు,రూ.50కోట్ల నిధులు వెచ్చించి కొనుగోలు చేసిన వాహనాలను సీఎం చేతుల మీదుగా పంపిణీచేశారు.

ఢీకొన్న కారు

≫ పోలీసులు తెలిపారు.విద్యార్థులు వెళ్తున్న వాహనం డివైడర్‌ను బలంగా ఢీకొని అదే వేగంతో గుంటూరు కార్పోరేషన్‌కు చెందిన హెచర్ లారీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. కారు ఢీకొట్టిన వేగాని లారీ సైతం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో కారులోని నలుగురు విద్యార్థులు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిని అత్యవసర చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఆక్కడ ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతులను ఆవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుగా గుర్తించారు.వీరంతా బిటెక్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఒకే కారులో వీరు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా విజయవాడ వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. అతి వేగం ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రమాద సమయంలో కారు 160 కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో సాధినేని ధనుష్ (గుంటూరు, విద్యానగర్), చిరుముళ్ల సాయిరామ్(పెదకూరపాడు మండలం కమ్మంపాడు,గుంటూరు కోటేశ్వరావు, (శావల్యాపురం), దూదేకుల గఫూర్ పిడగురాళ్లకు చెందిన వారుగా పోలీసులు తెలిపారు. మృతులంతా 20 ఏళ్లలోపు వారు కావటం విశేషం. మరో ఇద్దరు విద్యార్థులు దొప్పలపూడి కౌషిక్,ఆల్ల శివాజి తీవ్రంగా గాయాలపాలై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.ప్రమాదంలో హచర్ లారీ డ్రైవర్,క్లీనర్ ఇరువురు గాయపడ్డారు.వీరిని చికిత్స నిమిత్త ఆసుపత్రికి తరలించారు.
సంఘ టన తెలిసి వెంటనే గుంటూరు ఆర్బన్ ఎస్పీ సి,హెచ్.విజయరావు ,అడిషినల్ ఎస్పీ వై.టి. నాయుడు, గుంటూరు ఆర్బన్ డిఎస్పీ ఆర్.వి. ఎస్.ఎన్.మూర్తి ,లాండ్‌ఆర్డర్ అడిషినల్ ఎస్పీ బి.లక్ష్మీనారాయణ, తదితరుల ఆ ప్రాంతానికి చేరు కుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టంనిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ఆసుపత్రి ప్రాంగణం మృతుల బంధవులు ఆర్తనాదాలతో మిన్నంటాయి.

7న ప్రారంభం

≫ ఎకరాల్లో విమానా శ్రయం ట్రయల్‌రన్ జనవరి 7నుంచి ప్రారంభించడం జరగుతుందని ఆయన అన్నారు.పరిశ్రమలకు నాణ్యతకల్గిన విద్యుత్ సరఫరాతోవిద్యుత్ వినియోగం రెట్టింపు అవుతుందని పేర్కొన్నారు.కుప్పం నుంచి త్వరలో విమానాల రాకపోకలను ప్రారంభించనున్నట్లు చెప్పారు.ఈనెల 9న రామాయపట్నం పోర్టు పనులు పేపర్‌మిల్లు శంకుస్థాపన, కాకినాడలో మెగా పెట్రో కెమికల్ కారిడార్, కడపలో ఇప్పటికే ఉక్కుప్యాక్టరీ శంకుస్థాపన,కేంద్రం సహకరించకపోయినా నూతన రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇటీవల విజయవాడలో బోట్‌రేస్, ఎయిర్‌షోలను నిర్వహించి దేశంలోనే పర్యాటక పోటీని ఏపిలో నెలకొల్పా మని మూడురోజుల క్రితం ఎయిర్‌షో ప్రారంభా నికి అన్ని ఏర్పాట్లు చేయగా రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని కేంద్రం అక్కసుతో చివరినిమిషంలో ఎయిర్‌షోకు అనుమతి రద్దుచేసిందని బాబు ఆరోపించారు.

తగ్గిన వంటగ్యాస్ ధర

≫ ఉంది. 14.2 కిలోల సబ్సిడీ గ్యాస్‌సిలిండర్లు ఇప్పటివరకూ 500.90వద్ద ధరలు కొనసాగాయి. డిసెంబరు ఒకటవ తేదీ ఎల్‌పిజి ధరలను రూ.6.52లు తగ్గించింది. జూన్‌నెలనుంచి ఆరుపర్యాయాలు దరలు పెంచిన తర్వాత రెండుపర్యాయాలు తగ్గించారు. మొత్తంగాచూస్తే జూన్‌నవంబరు మధ్యకాలంలో రూ.14.13లు పెంచారు. ఇండియన్ ఆయిల్‌కంపెనీ తన ప్రకటనలో నాన్‌సబ్సిడీ సిలిండర్‌ధర 120.50 తగ్గించినట్లు వెల్లడించింది. ఎల్‌పిజి అంతర్జాతీయ మార్కెట్లలో దరలు తగ్గడం, అమెరికా డాలర్‌తోరూపాయి పటిష్టం కావడమే ఇందుకు కారణమని ఐఒసి వెల్లడించింది. నాన్‌సబ్సిడీ సిలిండర్లు ఇపుడు 689గా ఉంటాయి. డిసెంబరు ఒకటవ తేదీ నాన్‌సబ్సిడీ సిలిండరు ధరను రూ.133 తగ్గించింది. ఎల్‌పిజి అందరు కస్టమర్లు ఈకేటగిరీలో మార్కెట్‌దరలకే కొనునగోలు చేయాల్సి ఉంటుంది. అయితే సబ్సిడీగా 12 సిలిండర్లు అందించే ప్రభుత్వం పరిమితి దాటిపోతే వాటిని మార్కెట్ ధరలకే విక్రయిస్తుంది. సబ్సిడీ మొత్తం వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ అవుతన్నది. అంతర్జాతీయదరలు పెరిగితే సబ్సిడీ పెరుగుతుందని, తగ్గితే సబ్సిడీ కూడా తగ్గుతుందని ఐఒసి వెల్లడించింది.

SINGAM KUIL YELLOW MONDAY : Draw No:186 DrawDate on:31/12/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 933510
2nd Prize Rs.7,000/- 95847
3rd Prize Rs.3,500/-
03710 04816 11780 15480 36778
38619 77341 77695 85241 95166
4th Prize Rs.200/-
0848 2094 3246 3599 4311 4576 4704
7147 8547 8589
5th Prize Rs.100/-
1790 3005 3056 3481 3924 4580 4722
5412 9086 9724
6th Prize Rs.50/-
0109 2311 3806 5219 6782 8025 9314
0214 2385 3872 5331 6997 8090 9398
0453 2450 4005 5339 7237 8093 9463
0544 2606 4045 5380 7258 8095 9475
0642 2625 4186 5392 7263 8235 9541
1044 2772 4259 5484 7286 8241 9601
1202 2949 4264 5519 7361 8268 9806
1448 3001 4484 5575 7364 8363 9933
1472 3109 4581 5698 7381 8457 9946
1575 3211 4781 6212 7555 8558 9963
1730 3328 4973 6241 7810 8635
1732 3416 5036 6244 7819 8669
1917 3437 5123 6471 7889 8729
2045 3605 5172 6535 7969 8823
2083 3705 5183 6736 7973 9143

KUIL SERIES
1st Prize Rs.50,000/- 913352
2nd Prize Rs.7,000/- 35517
3rd Prize Rs.3,500/-
00029 04226 11505 42322 47229
49048 63234 71092 83315 94193
4th Prize Rs.200/-
0700 2408 3365 4203 5376 5400 6293
6491 7540 8443
5th Prize Rs.100/-
1551 1679 3266 4308 4640 4833 8787
8810 9362 9702
6th Prize Rs.50/-
0176 1927 3504 4510 6543 7798 9253
0211 1974 3523 4824 6763 8009 9258
0283 2101 3555 4967 6768 8076 9300
0361 2137 3586 5114 6825 8133 9412
0454 2252 3596 5381 6830 8315 9540
0470 2263 3638 5426 7111 8367 9603
0533 2302 3934 5544 7148 8469 9609
0693 2453 3969 5574 7178 8585 9830
1169 2497 4154 5643 7242 8616 9874
1222 2594 4188 5846 7410 8664 9893
1367 2743 4197 6020 7583 8680
1440 2754 4227 6281 7620 8723
1485 2794 4289 6289 7674 8939
1519 3104 4410 6292 7685 9066
1557 3456 4429 6375 7705 9242

ROSA DEER ROYAL MONDAY : Draw No:186 DrawDate on:31/12/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 162004
2nd Prize Rs.7,000/- 11386
3rd Prize Rs.3,500/-
20472 22895 27529 31973 49267
54450 55236 64677 72712 83605
4th Prize Rs.200/-
0160 1018 2684 2978 3483 4594 4782
5852 6066 9866
5th Prize Rs.100/-
0877 1661 1737 1759 2269 2547 4666
5489 8037 8661
6th Prize Rs.50/-
0011 1275 3167 4740 5670 7235 8755
0152 1286 3293 4765 5749 7336 8996
0173 1308 3327 4789 5750 7362 9078
0177 1552 3480 4953 5814 7454 9174
0245 1887 3502 5033 5869 7474 9291
0282 1928 3519 5078 6190 7478 9376
0357 2073 3724 5139 6337 7561 9676
0415 2168 3739 5323 6495 7671 9739
0496 2232 3776 5498 6547 7874 9819
0660 2430 3972 5538 6598 8401 9826
1131 2520 4049 5579 6615 8489
1146 2857 4140 5588 6916 8504
1165 2859 4215 5601 7109 8591
1167 3015 4298 5614 7151 8692
1232 3156 4343 5637 7190 8750

DEER SERIES
1st Prize Rs.50,000/- 451200
2nd Prize Rs.7,000/- 18897
3rd Prize Rs.3,500/-
05795 30690 35863 37853 41942
64217 77115 81922 82118 87936
4th Prize Rs.200/-
0721 2006 2399 2878 2976 3959 5619
7411 7876 9340
5th Prize Rs.100/-
1861 2383 2982 3184 3679 4010 5133
7520 7547 8305
6th Prize Rs.50/-
0093 2327 3307 5104 6211 7631 9232
0536 2334 3308 5215 6215 7675 9275
0584 2392 3330 5463 6283 7848 9292
0951 2462 3664 5502 6298 7849 9365
0999 2672 3713 5664 6352 7940 9527
1182 2837 3735 5671 6378 8030 9537
1358 2881 3905 5696 6750 8055 9605
1646 2924 4101 5781 6960 8158 9744
1831 3054 4252 5824 6993 8180 9797
1832 3057 4270 5832 7180 8230 9988
1918 3140 4285 5849 7350 8456
1945 3179 4471 5959 7426 8794
2036 3233 4569 5969 7506 8916
2114 3261 4609 6011 7522 8966
2201 3286 4654 6063 7548 9206

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:186 DrawDate on:31/12/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 128044
2nd Prize Rs.7,000/- 39981
3rd Prize Rs.3,500/-
07981 16481 31308 34364 44735
50348 83980 90549 92247 99239
4th Prize Rs.200/-
2410 3486 4923 5471 5874 6391 8337
8568 8874 9098
5th Prize Rs.100/-
0769 0862 2439 2539 2624 3671 5792
6139 6892 7192
6th Prize Rs.50/-
0023 1343 2650 4455 5777 7541 8786
0078 1423 2723 4459 5810 7585 8802
0129 1480 2734 4574 5885 7597 8873
0169 1549 2755 4664 5911 7603 9163
0387 1614 2757 4693 5947 7625 9224
0456 1736 2927 4714 5997 7629 9632
0481 1786 3183 4732 6094 7690 9735
0504 1837 3524 4734 6291 7718 9809
0620 1857 3918 4980 6305 7833 9827
0741 1878 3996 5060 6372 7971 9921
0831 2047 4100 5084 6738 8039
0903 2335 4251 5275 6974 8138
1122 2454 4399 5568 7317 8287
1251 2521 4444 5617 7423 8527
1277 2564 4453 5626 7464 8710

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 517844
2nd Prize Rs.7,000/- 77023
3rd Prize Rs.3,500/-
01071 32788 33817 36572 55552
72387 79898 82590 88939 89047
4th Prize Rs.200/-
1583 2165 4075 4534 6050 6501 8445
8460 9127 9480
5th Prize Rs.100/-
0471 0790 1268 1454 4860 5031 7183
8046 8136 9195
6th Prize Rs.50/-
0014 1617 3511 5210 6668 7924 9112
0101 1728 3597 5223 6687 7959 9168
0187 1827 3630 5256 6714 7974 9256
0216 1843 3712 5598 6761 8117 9263
0243 1962 3864 5753 6808 8409 9312
0339 2126 3898 5896 7007 8413 9501
0612 2147 4120 5933 7176 8446 9524
0727 2227 4138 5980 7256 8536 9881
1078 2513 4180 6029 7299 8557 9931
1116 2563 4328 6168 7395 8609 9994
1376 2686 4339 6417 7400 8748
1378 2722 4367 6427 7403 8751
1466 2777 4642 6544 7493 8948
1506 2958 4895 6569 7570 9044
1550 3119 4943 6636 7895 9067

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:186 DrawDate on:31/12/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 996301
2nd Prize Rs.7,000/- 20489
3rd Prize Rs.3,500/-
08330 13814 23590 24573 29818
41811 46455 60753 82616 87032
4th Prize Rs.200/-
1117 4421 4747 4812 5088 5298 5523
6435 6794 9765
5th Prize Rs.100/-
0006 0331 1171 1334 2929 4066 4233
8299 8358 8929
6th Prize Rs.50/-
0015 1711 3296 5044 6640 7767 9134
0070 1898 3409 5053 6753 7950 9248
0201 2249 3419 5145 6976 7983 9261
0450 2282 3464 5204 7116 8226 9308
0652 2378 3515 5212 7154 8261 9389
0671 2562 3568 5609 7198 8487 9519
0771 2685 3788 5755 7245 8563 9555
0828 2850 3888 5797 7287 8581 9627
1011 2921 3922 5940 7331 8604 9753
1437 2977 4153 6093 7418 8631 9829
1453 3178 4671 6133 7455 8694
1487 3204 4844 6263 7460 8889
1535 3227 4912 6290 7563 8894
1547 3280 4954 6527 7640 8947
1639 3285 4959 6534 7663 9125

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 189811
2nd Prize Rs.7,000/- 07522
3rd Prize Rs.3,500/-
00051 36451 44694 47112 54903
58582 63726 74296 83672 95791
4th Prize Rs.200/-
1072 2510 5533 5715 6170 7614 8056
8628 8938 9528
5th Prize Rs.100/-
1482 2259 2717 3744 4908 5924 6434
7159 7788 9684
6th Prize Rs.50/-
0067 1248 3012 4899 6446 8099 9379
0085 1326 3019 4905 6461 8303 9437
0128 1365 3028 4974 6540 8682 9449
0267 1417 3053 4986 6602 8740 9554
0330 1433 3192 5177 6882 8749 9587
0351 1675 3305 5231 6885 8872 9625
0384 1722 3376 5270 6919 8879 9700
0421 1840 3606 5349 7072 8898 9786
0437 1981 3702 5359 7365 8904 9908
0447 2031 3749 5636 7419 8986 9919
0492 2216 4274 5675 7842 9087
0706 2228 4456 5745 7910 9171
0910 2457 4575 6035 7939 9230
1156 2742 4832 6120 8071 9238
1194 2916 4847 6334 8081 9299

SWARNALAXMI PEARL MONDAY
Draw No:186 DrawDate on:31/12/18

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 351667
2nd Prize Rs.7,000/- 51350
3rd Prize Rs.3,500/-
11703 13770 17703 26438 30345
33282 33606 42021 70310 87213
4th Prize Rs.200/-
0540 1187 1348 2725 3073
3860 4288 5368 5475 6222
5th Prize Rs.100/-
0475 1395 1800 2841 4938
5590 6457 8329 8491 9922
6th Prize Rs.50/-
0139 1636 2264 3066 3270 4321 4713 5115 5929 6448 7351 7949 8434 9243 9840
0624 1683 2352 3076 3381 4334 4770 5178 6022 6464 7357 7954 8498 9245 9906
0679 1693 2550 3091 3491 4337 4787 5305 6101 6522 7386 8101 8608 9339
0756 2019 2646 3121 3768 4423 5024 5373 6103 6823 7462 8128 8689 9347
0791 2058 2705 3141 3773 4527 5047 5492 6285 6899 7824 8192 9043 9428
1016 2070 2904 3253 3907 4610 5057 5733 6349 7054 7900 8259 9201 9465
1586 2251 2955 3269 4009 4683 5064 5785 6363 7205 7946 8335 9204 9592

అంబరాన్ని అంటిన కొత్త సంవత్సర సంబరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 31: దేశవిదేశాల్లోకొత్త సంవత్సర ప్రారంభ వేడుకలు మిన్నంటాయి. అమెరికా, బ్రిటన్ ఇతర ఐరోపాదేశాలు అగ్రరాజ్యాలు అన్నింటిలోనూ కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటూ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూయార్క్‌లోని ట్రైడెంట్‌లో భారీ వేడుకలను ప్రారంబించారు. అమెరికాలోని న్యూయార్క్ ,శాన్‌ఫ్రాన్సిస్కో,వాషింగ్టన్, ఐటి నగరం సీటెల్ వంటి ప్రధాన నగరాల్లో భారీ ఎత్తున కొత్త సంవత్సరసంబరాలకు ప్రజలుఉర్రూతలూగారు. పబ్‌లు, క్లబ్బుల్లోను, రిక్రియేషన్ హాళ్లలోను భారీఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. బ్రిటన్ రాజధాని లండన్, ఫ్రాన్స్, బ్రస్సెల్స్,జర్మనీ వంటి అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా భారీ ఎత్తున కొత్త సంవత్సర వేడుకలు కొనసాగాయి. యువత ఉత్సాహంతో డాన్సులు చేస్తూ కోలాహలంగా కనిపించారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈవెంట్ సంస్థలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేసాయి. స్టార్ హోటళ్లు, ఇతర



ప్రముఖుల కార్పొరేట్ కార్యాలయాల్లోకూడా పండుగ వాతావరణం నెలకొంది. రాత్రి ఎనిమిది గంటలనుంచే పెద్ద ఎత్తున సంగీత కచేరిలతో ప్రారంభం అయిన కొత్త సంవత్సర వేడుకలు యువతను ఉర్రూతలూగించాయి. దేశరాజధాని న్యూఢిల్లీ, ఆర్థికరాజధాని ముంబయి, కోల్‌కత్తా, ముంబయి, ఉత్తరప్రదేశ్‌లోని లక్నో, గుజరాత్ అహ్మదాబాద్, తెలంగాణ రాజధాని హైదరాబాద్ వంటి మహానగరాల్లో పెద్దఎత్తున వేడుకలు కొనసాగాయి. కొత్త సంవత్సరం సంబంధంగా వివిధ ఆకృతుల్లో తయారుచేసిన కేక్‌లకు భారీ డిమాండ్ ఏర్పడింది. అన్ని బేకరీల్లోను ముందుగానే ఆర్డర్లిచ్చి ప్రత్యేక డిజైన్లలోకేక్‌లను తయారుచేయించారు. భారత కాలమానం ప్రకారం సరిగ్గా 12 గంటలు దాటిన మరునిమిషంలోనే కేక్‌ను కట్‌చేసి అందరికీ పంపిణీచేయడంతో పాటు పెద్దఎత్తున బాణాసంచానుసైతం కాల్చారు. మెట్రోనగరాల్లో అర్బన్ సంస్కృతి మరింతగా పెచ్చుమీరడంతో యువత రాత్రంతా నృత్యాలు కేరింతలతోనే గడిపారు. కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోనికి అడుగుపెడుతున్నామన్న ఉత్సాహం అన్నివర్గాల్లోను కనిపించింది. అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లోసైతం పెద్ద ఎత్తున కొత్త సంవత్సరవేడుకలు జరిగాయి. ఒకరినొకరు కలుసుకునికరచాలనంచేసుకుంటూ కొత్త సంవత్సరశుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుల మత వర్గ రహితంగా అన్నివర్గాలుకలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాయని చెప్పవచ్చు.

2019లో ఆశాజనకంగా అభివృద్ధి: యనమల

రైతు రుణమాఫీ చివరి విడత 8 వేల కోట్లు త్వరలో పంపిణీ



కాకినాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త: ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమానికి పెద్దపేట వేసి రైతు రుణమాఫీ చివరి విడత రూ. 8 వేల కోట్లు త్వరలో విడుదల చేసి పంపణీ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. సోమవారం కాకినాడ సమీపంలో తిమ్మాపురం అతిథి గృహంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి,నూతన సంవత్సర ప్రణాలికపై విలేకర్లతో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనం సంవత్సరం చేపట్టే భవిషత్ ప్రణాళికల పై విజన్ డాక్యుమెంటేను రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాలలలో ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోంన్నప్పగటికి ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పూర్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావల్సిన నిధులు విడుదల చేయనప్పటికి ,అదే విధంగా ప్రతిపక్షం సహకారం అందించకుండా నిధులు విధులకు ఆటంకం కల్పించినప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పై ఎటువంటి సందేహాలు ఉన్న వారికి సమాధానం చెప్పెందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జితల్లాలో నిర్ణీత కాలంలో పురషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం అభివృద్ధికి నిదర్శనమని అన్నారు.

రైతులకు రుణమాఫీ బకాయిలు

రాష్ట్రంలో రైతుల రుణమాఫీ పథకం లో బాగంగా రైతులకు నిర్ధేశించిన రూ 24వేల కోట్లు రుణమాఫీ భాగంగా చివరి విడత రూ 8కోట్లు మరో 15 రోజుల్లో విడుదల చేయడానికి చర్యలు చేపడుతున్నామని ,దీని ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ పథకం దేశంలోనే ప్రప్రదంగా మన రాష్ట్రంలోనే అమలు చేసామని తెలిపారు దీనిని ఆదర్శంగా తీసుకుని ఇదర రాష్ట్రాలు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నారని తెలిపారు. అదే విదంగా డ్వాక్రా మహిళలకు రుణమాఫీ క్రింద బకాయిలుగా చెల్లించవలసిన రూ 1000 కోట్లు కూడా 15 రోజుల్లో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఆర్థిక భారాన్ని తగ్గించే లా చూస్తున్నాం

రాష్ట్రంలో పన్నుల ఆదాయం బాగున్నపటికీ రెవెన్యూ వ్యయం పెరిగిందని,రాష్ట్రంఓ ఆర్థిక భారాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. గతంలో తీసుకున్న రుణాలపై వడ్డీ రేటు తగ్గడం వంటి చర్యల మూలంగా కొంత వెసులబాటు కలిగిందన్నారు. ఆదే విదంగా బడ్జెట్ అవసరాలకు అనుగుణంగా రుణాలు పొందడం జరుగుతుందని ఆర్థిక శాఖ మంత్రి యనమల తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖలో సిఎఫ్ఎంఎస్ విధానం ద్వారా చెల్లింపులు చేపట్టడం ద్వారా కూడ ఆరాష్ట్ర ప్రభుత్వం వ్యయం క్రమబద్దీకరణ జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నపటికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

కన్నమేసిన కాపలాదారుడు

- 11 మంది నిందితుల గుర్తింపు: అర్బన్ జిల్లా ఎస్పీ
- 9 మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- రూ. 46.83 లక్షల నగదు, 76,990 గ్రాముల బంగారం స్వాధీనం



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ షిమోషి తదితరులు, -(ఇన్‌సెట్లో) స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం

రాజమహేంద్రవరం, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: గృహానికి కాపలా ఉండి రక్ష కల్పిస్తాడని నమ్మి ఇంటి తాళం ఇచ్చిన గుహ యజమాని ఇంటికే కన్నమేశాడు.ఓ కాపలాదారుడు, ఆ కాపలాదారుడి పై అనుమానం వచ్చిన పోలీసులు ఎట్టకేలకు అతనితోపాటు ఆ నిందితుడికి సహకరించిన మొత్తం 11 మందిని గుర్తించారు. వారిలో తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.46లక్షల 83వేల810 రూపాయుల నగదుతోపాటు 76,990 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరికి నోటీలసులు జారీ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాజమహేంద్రవరం అర్బన్ పోలీసు జిల్లా ఎస్పీ షిమోషి బాజీపేయ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగర పరిధిలోని గోపాల్‌నగర్‌పుంత ప్రాంతంలో ఎస్ఎస్‌కె ప్లాజా అపార్టుమెంటులో ఈ నెల 16వ తేదిన రాత్రి ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల మధ్య ఫ్లాట్ నెంబర్ 401లో చోరి జరిగినన ఉదంతం పై ప్రకాశ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన పోలీసులకు నమ్మశక్యం కాని నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ఎస్‌కె ప్లాజా అపార్టుమెంట్‌లో గతంలో వాచ్‌మెన్‌గా పనిచేసిన లక్ష్మిపాలెం సత్యనారాయణ(25)కు అపార్టుమెంట్ ఓనర్ తాళాల సెట్‌లో ఓ తాళాన్ని వాచ్‌మెన్‌కు ఇచ్చి అద్దెకు నివాసం ఉండే వారికి ఫ్లాట్‌ను చూపించమని ఇచ్చారు. అయితే వాచ్‌మెన్ సత్యనారాయణ ఫ్లాట్‌నెంబర్ 401కి చెందిన తాళాన్ని తన దగ్గరే ఉంచుకుని తన స్నేహితులైన తాటిపాక పెద్దిరాజు(30), గుమ్మడి శ్రీకాంత్(20)లతో కలసి ఈ నెల 16వ తేదిన ఫ్లాట్ ఓనరు లేని సమయంలో చోరికి పాల్పడ్డాడు. ఈ చోరీలో మొత్తం రూ.56 లక్షల నగదుతోపాటు 76,990గ్రాముల బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు. దొంగలించిన చోరీ సొత్తును వీరి యొక్క బంధువులు,స్నేహితులై లక్ష్మిపాలెంలక్ష్మికి రూ.5లక్షలు,దేపాటి మురళికి రూ.5లక్షలు, ఒక చైను, ప్లాటినం రింగ్, తాటిపాక వెంకటలక్ష్మికి రూ.2లక్షలు, కొంత బంగారం, తాటిపాక సాయి మహేష్‌కు రూ.2 లక్షలు, సాధనాల శ్రీనుకు రూ.2లక్షలు,సాధనాల చంద్రమ్మకు రూ.2లక్షలు,బండారు శ్రీధర్‌బాబుకు రూ.50 వేలు, సురేంద్రబాబుకు రూ.50లక్షలు ఇచ్చారు. వీరిలో ప్రధాన ముద్దాయిలైన ముగ్గురుతోపాటు దొంగలించిన నగదును దాచిపెట్టిన మరో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి మొత్తం రూ.46లక్షల 83వేల810 రూపాయిల నగదుతోపాఉట 76,990 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరికి నోటీసులు జారీ చేశారు. మరో తొమ్మిది లక్షల 16వేల 190 రికవరీ చేయాల్సి ఉందని, ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చుతున్నట్లు ఎస్పీ షిమోషి బాజీపేయ్ చెప్పారు.

దాడిచేయబోయిన దుండగుడిని ప్రతిఘటించిన విద్యార్థి

పిస్టల్ లాక్కోవడంతో దుండగుడు పరార్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: దేశరాజధానిలోని ఒక పెట్రోలు బంకు సమీపంలో ఒక విద్యార్థినుంచి బైకు తాళాలు లాక్కొనేందుకు పిస్టల్‌చూపించిన ఒక దుండగుడిని ఆవిద్యార్థి తీవ్రంగాప్రతిఘటించాడు. పిస్టల్‌చూపించి బైకు తాళాలివ్వాలని గదమాయించిన ఆగంతకుణ్ణి తీవ్రంగా ్రతిఘటించాడు. కారన్ చౌదరి అనే విద్యార్థి ఆదివారం ఉదయం తన ఇంటినుంచి చదువుకునే సంస్థకు వెళుతుండగా మధ్యలో పెట్రోలుకోసం బంకువద్ద ఆగాడు. పెట్రోలు పంప్‌నుంచి కొద్దిగా కదిలిన వెంటనే ఒక వ్యక్తి ముందుకువచ్చి ఆతని మోటారుసైకిల్ తాళాలు కావాలని గన్‌చూపించి హెచ్చరించాడు. చౌదరి తీవ్రమైన స్థాయిలోప్రతిఘటించి చివరకు ఆతడు పరారయ్యేటట్లుచేసాడు. సిసిటివి ఫుటేజిలో చౌదరి ప్రతిఘటన మొత్తం కవర్ అయింది. బైకు తాళాలు అడిగిన ఆతన్ని తీవ్రంగాప్రతిఘటించానని, తాను తిరస్కరించి వెనువెంటనే బైక్ దిగి వస్తుండగా స్పాట్‌నుంచి పరారయ్యాడన్నాడు. రోడ్డుపైనా పెట్రోలు పంప్‌వద్ద మరికొందరు ఉన్నప్పటికీ వారంతా సాయం చేసేందుకు నిరాకరించారని, అక్కడినుంచి వెళ్లిపోయి ఒక గదిలో దాక్కున్నారన్నారు. అయితే ఈ దుండగుడితో తాను ఒక్కడినే పోరాడానని ఆతని చేతిలో ఉన్న పిస్టల్‌ను లాక్కున్నట్లు వెల్లడించాడు. దీనితో వెంటనే ఆతడు పరుగులు తీసాడన్నారు. రోడ్డుకు ఆవలివైపున మరోముగ్గురునలుగురువ్యక్తులున్నట్లు చూసానని చౌదరి వెల్లడించాడు.

అన్నవరం దేవస్థానం ఇఒగా త్రినాధరావు

రాజమహేంద్రవరం, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా ప్రసిద్ద పుణ్యక్షేత్రం అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఇ.ఓగా ఆర్‌జెసిగా కొనసాగుతున్న త్రినాధరావు సోమవారం సాయంత్రం బాధ్యత స్వీకరిస్తూ సంతకము చేశారు. ప్రస్తుతం ఇ.వోగా కొనసాగుతున్న జితేంద్ర పదవి విరమణ రోజే త్రినాధరావు కూడా ఇ.వోగా బాధ్యతలు జితేంద్ర చేతుల మీదుగా స్వీకరించినారు. తదనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల ఆశీర్వచనం,ఆలయ ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. నేటి వరకు ఆలయ ఇ.వో బాధ్యత పై ఉన్న మబ్బు తెర తొలగిపోయిందని, సదరు ఇ.వో బాధ్యతప్రస్తుతం పనిచేస్తున్న ఆలయ ఉద్యోగులలో ఒకరికి దక్కవచ్చునన్న ఆశ అడియాశ అయినదని కొంత మంది ఉద్యోగుల సమాచారం.

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 10 మంది మృతి

రాజ్‌కోట్, డిసెంబరు 31: గుజరాత్‌లోని కచ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన పది మంది చనిపోయారు. ఎస్‌యువిలో మొత్తం 11 మంది ప్రయాణిస్తున్నారు. బాచౌ హైవేపై ఆదివారం ప్రయాణిస్తున్న సమయంలో ఉప్పుతో వెళుతున్న ఒక ట్రెలర్ ట్రక్కు డివైడర్‌ను ఢీకొని మరో లైన్‌లోకి దూసుకుపోయి ఎస్‌యువిని ఢీకొట్టింది. అదే సమయంలో ట్రక్కు ఎస్‌యువిని ఢీకొనడంతో పది మంది ప్రయాణీకులు చనిపోయారు. మృతులు వారి స్వస్థలం భాచౌ నుంచి భుజ్‌కు వెళుతున్నారు. ముఖ్యమంత్రి విజయ్ రూపాని ప్రమాదంపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. బాధిత కుటుంబాలకు శాయశక్తులా సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్‌యువి రెండు ట్రక్కుల మధ్య నడుస్తోందని, ఒకటి ముందుకుపోతుండగా.. మరొకటి వెనుకనే వస్తోందని తేలింది. ముందువెళుతున్న ట్రక్కు అకస్మాత్తుగా బ్రేకులువేయడంతో ఎస్‌యువి ట్రక్కు వెనుకన ఢీకొంది. వెనువెంటనే వెనుకనే ఉన్న ట్రక్కుసైతం కారును ఢీకొట్టిందని బాచౌ పోలీసులు తెలిపారు. మృతులు అందరూ భుజ్ ప్రాంతానికి చెందినవారే. గాయపడిన వారిని భుజ్, భాచౌ ఆసుపత్రులకు తరలించామని కచ్ ఎస్‌పి పరీక్షిత రాథోడ్ వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఎస్‌యువిలో మరికొందరు బాధితులు ఇరుక్కునిపోవడంతో వారిని బైటకు తీసారు. మృతుల వివరాలను ఇంకా గుర్తించాల్సి ఉంది. ఒకే కుటుంబానికి చెందిన వారేనని పోలీసులు తెలిపారు. వారి స్వస్థలం బుజ్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని ఎస్‌పి వెల్లడించారు.

ఆరు నెలలపాటు కల్లోలితప్రాంతంగా నాగాలాండ్

అధికారాలన్నీ భద్రతాబలగాలకు బదలీ



న్యూఢిల్లీ, డిసెంబరు 31: వివాదాస్పద సాయుధ దళాల (ప్రత్యేక అధికారాల) చట్టం (ఎఎఫ్ఎస్‌పిఎ) కింద నాగాలాండ్ రాష్ట్రాన్ని ఆరు నెలలపాటు (జూన్ ఆఖరు) కల్లోలిత ప్రాంతంగా ప్రకటించారు. దీంతో ముందస్తు నోటీసు ఇవ్వకుండానే ఎక్కడైనా దాడులు చేసేందుకు, తనిఖీలు నిర్వహించేందుకు, ఎవరినైనా అరెస్టు చేసేందుకు భద్రతా బలగాలకు సర్వాధికారాలు దఖలు పడ్డాయి. నాగాలాండ్ యావత్తూ అల్లకల్లోలంగానే గాక ప్రమాదకర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నదని కేంద్రప్రభుత్వం ఓ అభిప్రాయానికి వచ్చిందని హోంమంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఆ దృష్ట్యా సాయుధ దళాలను రంగంలోకి దించాల్సిన అవసరం ఏర్పడిందని ఆ ప్రకటనలో తెలిపింది. 1958, సాయుధ దళాల (ప్రత్యేక అధికారాల) చట్టం సెక్షన్ 3 ప్రకారం ప్రస్తుతం సాయుధ దళాలకు ప్రత్యేక అధికారాలు కట్టబెట్టినట్టు తెలిపింది. నాగాలాండ్ రాష్ట్రాన్ని ఈ నెల 30 నుంచి అమలులోకి వచ్చేలా ఆరు నెలలపాటు కల్లోలిత ప్రాంతంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నాగాలాండ్‌లో హత్యలు, దోపిడీలు, డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు యధేచ్ఛగా జరుగుతున్నాయని, వాటికి అడ్డుకట్టవేసి పౌరులకు రక్షణ కల్పించేందుకు నాగాలాండ్ రాష్ట్రాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నదని హోంమంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ఈ వివాదాస్పద సాయుధ దళాల (ప్రత్యేక అధికారాలు) చట్టం (ఎఎఫ్ఎస్‌పిఎ) కింద భద్రతా బలగాలకు అధికారాలన్నీ కట్టబెడతారని, ఈ చట్టాన్ని కొట్టేయాలని ఈశాన్య ప్రాంతంలోని వివిధ సంస్థలతోపాటు జమ్ము కాశ్మీర్ నుంచి డిమాండ్లు వస్తున్నాయి. అయినప్పటికీ నాగాలాండ్‌లో దశాబ్దాల తరబడి ఎఎఫ్ఎస్‌పిఎ అమలులో ఉన్నది. 2015 ఆగస్టు 3న ప్రధానమంత్రి మోడీ సమక్షంలో నాగా చొరబాటు గ్రూపు ఎన్ఎస్‌సిఎన్-ఐఎం ప్రధాన కార్యదర్శి తుయింగలెంగ్ ముయివా, ప్రభుత్వం న్యాయవాది ఆర్‌ఎన్ రవి విధివిధానాల ఒప్పందం పత్రంపై సంతకం చేసినప్పటికీ నాగాలాండ్‌లో ఎఎఫ్ఎస్‌పిఎను ఉపసంహరించలేదు.

ఖషోగ్గి మృతదేహాన్ని ముగ్గురు వ్యక్తులు తీసుకెళ్లారు

టర్కీ టివిల్లో విస్తృత ప్రచారం



అంకారా (టర్కీ), డిసెంబరు 31: టర్కీ రాయబార కార్యాలయంలో సౌదీ జర్నలిస్టు జమాల్ ఖస్సొగ్గి హత్యచేసిన తర్వాత ఆయన శరీరభాగాలను ముగ్గురు మనుషులు తీసుకుని వెళుతున్నట్లు సిసి టివి ఫుటేజీని టర్కీ టివి ప్రసారం చేసింది. ఈ బాక్సుల్లోనే సౌదీ జర్నలిస్టు దేహాన్ని ముక్కలుచేసి తీసుకెళ్లారని ఆరోపించింది. సి టెలివిజన్ ఆదివారం చేసిన ప్రసారాల్లో ముగ్గురు మనుషులు ఐదు సూట్ కేసులను రెండు పెద్ద నల్ల బ్యాగ్‌లను తమ సౌదీ రాయబారి నివాసంలోకి తీసుకెళ్లారని వెల్లడించింది. గత అక్టోబరులో ఖస్సొగ్గిని హత్యచేసిన సౌదీ రాయబార కార్యాలయానికి స్వల్ప దూరంలోనే కమిషనర్ నివాసం ఉంది. టర్కిష్ విశ్వసనీయవర్గాల ప్రకారం ఖస్సొగ్గి మృతదేహాన్ని గురు్తతెలియనివిధంగా మార్చివేసారని, సూట్‌కేసులు, బ్యాగ్‌లలో దూర్చారని ఆరోపించింది. వాషింగ్టన్ పోస్ట్ కంట్రిబ్యూటర్ అయిన ఖస్సొగ్గిని అక్టోబరు రెండవ తేదీ హత్యకు గురయ్యారు. సౌదీ కాన్సులేట్ కార్యాలయంలోకి రాగానే ఆతన్ని పట్టుకుని చంపివేసారని వెల్లడైంది. 59 ఏళ్ల సౌదీ జాతీయుణ్ణి ముందు ఊపిరాడకుండాచేసి ఆపై చంపివేసారని, ఆ తర్వాత ముక్కలుచేసారని 15 మంది సౌదీలను ఇస్తాంబుల్‌కు పంపించి హత్యచేసారని టర్కిష్ అధికారులు ఆరోపించారు. టర్కీ అధికారులు కాన్సులేట్, కమిషనర్ నివాసాన్ని తనిఖీలు చేసారు. అయితే ఇప్పటికీ ఖస్సొగ్గి మృతదేహం జాడ కానరాలేదు. సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఈ హత్యకు ఆదేశించారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అయిటే టర్కీ డిమాండ్లను సౌదీ అరేబియా తిరస్కరించింది. నిందితులను తమకు అప్పగించాలని కోరిన టర్కీ డిమాండ్లను వ్యతిరేకించింది. అయితే విశ్వసనీయ వ్యక్తులుమాత్రం కొన్ని బ్యాగ్‌లు, సూట్‌కేసులను మినిబస్‌లో ఉంచారని, కాన్సులేట్ నుంచి కమిషనర్ నివాసంలోని గ్యారేజీకి వెళ్లిందని, అక్కడి నుంచి మనుషులు వాటిని లోనికి తీసుకెళ్లారని చెప్పడం టివిల్లో కనిపించింది.

భారత్ బంద్ కేసులు ఉపసంహరించకపోతే

మద్దతుపై పునరాలోచిస్తాం: మాయావతి

లక్నో, డిసెంబరు 31: కాంగ్రెస్ ప్రభుత్వాలకు మద్దతిస్తూనే బిఎస్‌పి అధినేత్రి మాయావతి తన డిమాండ్లను సైతం ముందుపెట్టారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో భారత్ బంద్ సమయంలో పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆమె కోరారు. లేదంటే తన పార్టీ మద్దతును పునరాలోచించుకోవాల్సి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అమాయకులైన అందరిపైనా భారత్ బంద్ సందర్భంగా కేసులు నమోదు చేసారని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేసారు. రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆవిధంగా చేయనిపక్షంలో తాము మద్దతుపై పునరాలోచిస్తామని వెల్లడించారు. రాజకీయంగాను, కులవివక్షతో కేసులు నమోదు చేసారని, ఉత్తరప్రదేశ్, ఇతర బిజెపి రాష్ట్రాల్లో ఈ కేసులు పెట్టారని ఆరోపించారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోకూడా ఇదేవిధంగా జరిగాయన్నారు. ఎంపి, రాజస్థాన్ రాష్ట్రాలు ఇపుడు కాంగ్రెస్ పరిధిలోకి వచ్చాయని, కొత్త ప్రభుత్వాలు వెంటనే ఈ కేసులను విత్‌డ్రాచేయాలని, లేనిపక్షంలో తమ బయటినుంచి మద్దతునిచ్చే అంశాన్ని పునరాలోచించుకుంటామని స్పష్టం చేసారు. 230 మంది సభ్యులున్న మధ్యప్రదేశ్‌లో బిఎస్‌పికి ఇద్దరు సభ్యులున్నారు. రాజస్థాన్‌లో ఆమె 6 స్థానాలను గెలుచుకుంది. ఈ 2 రాష్ట్రాల్లోనూ బిఎస్‌పి బయటి నుంచి మద్దతిచ్చేందుకు నిర్ణయించింది. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు బిజెపి తరహాలో పాలన సాగించకూడదని కోరారు. రైతులకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను ఆ ప్రభుత్వాలు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.


ట్రంప్ మాట్లాడిన అవాస్తవాలపై సర్వే

వాషింగ్టన్, డిసెంబరు 31: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా అయిన 2018 నుండి మాట్లాడిన అవాస్తవాలపై అమెరికాలో ఒక సర్వే నిర్వహించారు. అదేవిధంగా ఆయన మూడు విషయాలపై టార్గెట్ చేశారని కూడా అన్నారు. మొదటిది ఇరాన్, రెండోది న్యూయార్క్ టైమ్స్, మూడవది హిల్లరీ క్లింటన్‌గా పేర్కొన్నారు. ట్రంప్‌కు విమాన వాణిజ్యంలో మంచిఫలితాలు సాధించిన రికార్డు దక్కిందన్నారు. 2009 నుండి అమెరికాలో వాణిజ్య విమాన ప్రమాదాలు జరగలేదు. 2018 ప్రారంభం నుండి ట్రంప్ 1,989 అసత్యాలు పలికారని వాషింగ్టన్ పోస్ట్ ఫాక్ట్ చెకర్స్ డాటాబేస్ తెలిపింది. ఆయన పలికిన ప్రతి అసత్యాన్ని వీరు నమోదుచేశారు. ట్రంప్ మాట్లాడిన అవాస్తవాలు దాదాపు 7,600లుగా నమోదయ్యాయి. ఆయన మాట్లాడిన వాస్తవాలు, అవాస్తవాలపై సాక్ష్యాలున్నాయని కూడా తెలిపారు. ఫ్యాక్ట్ చెకర్ సర్వే ప్రకారం 10 అమెరికన్లలో ముగ్గురు మాత్రమే ఆయన అసత్యాలను నమ్మారని తెలిపింది. అన్నీ అసత్యాలు కావని, కొన్ని నిజాలుకూడా ఉన్నాయని ఆరుగురిలో ఒకరు చెప్పినట్లు సర్వేలో అన్నది.

తమిళనాడుకు కేంద్రం 'గజ' తుపాను సాయం రూ.1146 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 31: తమిళనాడును వణికించిన 'గజ' తుపాను సహాయక కార్యక్రమాలకోసం కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు రూ. 1146 కోట్లు విడుదలచేసింది. 46 మంది మృతిచెందగా, రాష్ట్రంలోని పది జిల్లాలను విధ్వంసానికి గురిచేసిన 'గజ' తుపానుకు కేంద్రనిధులకింద భారీప్యాకేజీని ప్రకటించింది. హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన అత్యున్నతస్థాయి కమిటీ ఈ ఆర్థికసాయం విడుదల చేసింది. తమిళనాడుకు జాతీయ ప్రకృతి వైపరీత్యాల సహాయనిధి నుంచి 1146.12 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపిందని హోం మంత్రిత్వశాఖ ప్రకటన జారీచేసింది. అంతకుముందు డిసెంబరు 3వ తేదీ కేంద్ర ప్రభుత్వం 353.70 కోట్లు తాత్కాలిక సాయం ప్రకటించింది. తమిళనాడులో అపారనష్టం చవిచూసిన కుటుంబాలకు ఈ సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ, వ్యవసాయ మంత్రి రాధామోహన్‌సింగ్, వైస్‌ఛైర్మన్ నీతి ఆయోగ్ రాజీవ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత నెలలోనే తమిళనాడు ప్రభుత్వం 14,910 కోట్ల ఆర్థికసాయం అందించాలని కేంద్రాన్ని అభ్యర్థించిన సంగతి తెలిసిందే. కేంద్రానికి అందించిన నివేదికను అనుసరించి తమిళనాడు ప్రభుత్వం ప్రతిపాదనలను పరిశీలించిన అత్యున్నతస్థాయి కమిటీ 1146 కోట్లు విడుదలకు ఆమోదం తెలిపింది. సుమారు లక్షకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు ధ్వంసమయ్యాయని రాష్ట్రం నివేదిక ఇచ్చింది. నాగపట్టణం సమీపంలో గత నవంబరు 16న తీరం దాటింది. మొత్తం 46 మంది చనిపోగా.. పది జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. నాగపట్టణం, తిరువారూరు, పుదుకొట్టయి, తంజావూర్‌లో భారీనష్టం జరిగింది.

రూ.142 కోట్లతో మంచినీటి పథకం మంజూరు: మంత్రి అయ్యన్న



నర్సీపట్నం (విశాఖపట్నం), డిసెంబరు 31, ప్రభాతవార్త: నర్సీపట్నం నియోజకవర్గంలోని మాకవరపాలెం, నాతవరం, నర్సీపట్నం ప్రాంతాలకు 142 కోట్ల 76 లక్షలతో భారీ తాగునీటి ప్రాజెక్ట్ మంజూరయ్యిందని దీనికి సంబంధించి డీపీఆర్ సైతం పూర్తయిందని త్వరలోనే టెండర్ల ప్రక్రియ జరుగుతుందని రాష్ట్ర రహదారులు భవనముల శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా వచ్చే వేసవికే ఈ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతీ కుటుంబానికి 135 లీటర్ల నీటిని సరఫరా చేయాల్సి ఉండగా ప్రస్తుతం 50 లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రతి కుటుంబానికి 135 లీటర్ల నీటిని అందించగలుగుతామన్నారు. అదేవిధంగా ప్రతీ ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయటమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఏలేరు కాలువ నుంచి గోదావరి నుంచి ట్యాప్ చేసి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌గా ఉపయోగించుకుని పట్టణానికి శాశ్వతంగా మంచినీటి సమస్య తీర్చటం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను రెండు భాగాలుగా చేపట్టడం జరుగుతుందన్నారు. మొదటి దశలో 84.89 కోట్లు నిధులు ప్రభుత్వం సమకూర్చుతుందని, రెండో దశలో 57.87 కోట్లు వస్తాయన్నారు. ఇప్పటికే ఈ పనులకు సంబంధించి ప్రభుత్వం పరిపాలన, సాంకేతిక అనుమతి ఇవ్వటం జరిగిందన్నారు. టెండర్‌ల ప్రక్రియకు ప్రపంచబ్యాంకు ఆమోదం తెలిపిందన్నారు. త్వరలోనే టెండర్‌ల ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా నర్సీపట్నంలోని పెద్ద చెరువును అభివృద్ధి చేయటానికి, చెరువును లోతు చేయుట, పూడిక తొలగించటం, చెరువు గట్టుకు రాతికట్టు, గట్టుపై రోడ్డు నిర్మాణం వంటి పనులన్నీ ఈ ప్రాజెక్ట్‌లోసమకూరిన నిధులతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పథకం పూర్తయితే మున్సిపాలిటీలోని 16,168 కుటుంబాలకు ఇంటింటికి కొళాయిలను ఏర్పాటు చేసి ప్రతిరోజు 135 లీటర్ల నీటిని సరఫరా చేస్తామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 23 కోట్ల 44లక్షల వ్యయంతో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇమ్‌ప్రూవ్‌మెంట్ ప్లాన్ (సీఐపీ) ద్వారా మౌళిక సదుపాయాల కల్పిస్తున్నామన్నారు. కాలువలు, రోడ్లు, మురుగునీటి వ్యవస్థ నిర్వహణ, స్మశానవాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధి వంటి పనులు సైతం జరుగుతాయన్నారు. 12 కోట్ల 49లక్షల వ్యయంతో 24 కి.మీ పొడవు గల 129 డ్రైనేజీ పనులు చేపడతామన్నారు. అదేవిధంగా ఐదుకోట్ల వ్యయంతో 6.54 కి.మీ పొడవు గల 51సిమెంట్ రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. 3కోట్ల 70లక్షల వ్యయంతో మురుగునీటి ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం చేపడతామన్నారు. కోటి 25 లక్షల వ్యయంతో కొత్తవీధిలో మోడల్ స్మశాన వాటిక నిర్మాణం జరుగుతుందన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఉత్తర వాహిని వద్ద పార్కు నిర్మాణం చేస్తామన్నారు. వీటికి సైతం టెండర్‌ల ప్రక్రియ జనవరి 3వ తేదీ నుంచి జరుగుతుందన్నారు. ముఖ్యంగా కొత్తవీధి, బీసీకాలనీ, పీనారిపాలెం, కళాసీకాలనీ, ఎస్సీకాలనీ, గవరవీధి, బొడ్డేపల్లిలో గల మూడు వార్డులు, అయ్యన్నకాలనీ, బలిఘట్టం, శారదానగర్ ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు పనులు పూర్తిచేస్తామన్నారు.

స్టేట్‌బ్యాంకు నుంచి సుబ్బారాయుడుపాలెం వరకు ఎల్ఇడి లైట్లు

కోటి 20లక్షల రూపాయలతో మున్సిపాలిటీలో మోడ్రన్ స్తంభాలతో ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేయటానికి నిశ్చయించామన్నారు. స్టేట్‌బ్యాంకు నుంచి మున్సిపాలిటీ పరిధి దాటేవరకు అనగా సుబ్బారాయుడుపాలెం జంక్షన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. వీటి ఏర్పాటుకు అదనంగా 350 స్థంభాలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వీటి ఏర్పాటుతో విద్యుత్ వినియోగం తగ్గుతుందన్నారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వార్త

అందరికీ ఆశయాలుంటాయి. కానీ కొందరు మాత్రమే ఆలోచిస్తారు. చాలా కొందరు మాత్రమే ఆచరిస్తారు.

-బిషప్ బక్కిలీ

రోగం ఒకటైతే 'మందు' మరొకటా?

ఊదుర గొట్టడం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టేవాడు చల్లార్పు తున్నట్లే ఒకపక్క తాగి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తుంటే మరొకపక్క మద్యంమత్తులో వాహనాలు నడుపుతున్న వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. తాగిన మత్తులో వాహనాలు నడుపుతూ సృష్టిస్తున్న బీభత్సానికి అనేక మంది అమాయకులు బలైపోతున్నారు. ఆంగ్ల సంవత్సరాది ఆరంభంలో ఈ బీభత్సం మరింత పెరిగే అవకాశాలు ఉండటంతో పోలీసులుఏకంగా పెద్దఎత్తున పోస్టర్లు పెట్టితాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక మంది ప్రాణాలు పోతున్నాయని డిసెంబరు 31 సాయంత్రం నుంచి జనవరి ఉదయం వరకు పెద్దఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు చేస్తున్నామని, అందులో తాగి పట్టుబడితే చట్టప్రకారం న్యాయస్థానం ఆరు నెలలు జైలుశిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. వాహనదారులు మద్యం సేవించి ఏ పరిస్థితిలోనూ వాహనాలు నడపరాదని ఆ పోస్టర్లలో సూచించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించేందుకు పోలీసులు సమాయత్తం అవుతున్నారు.గతంలో కూడా ఇలాంటి హెచ్చరికలు జారీ చేసినా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఎక్కువగానే నమోదయ్యాయి. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో దాదాపు ఒక్కరోజే రెండువేల ఐదువందల కేసులు నమోదు అయ్యాయి. ఈసారి మరింత కట్టుదిట్టమైన తనిఖీలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతస్థాయి అధికారులు భావిస్తున్నారు. ఆ మేరకు ఆదేశాలు కూడా జారీ చేశారు. మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఆవేదన కలిగిస్తున్నది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో పాలకులకు తెలియంది కాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం కూడా తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ మద్యం వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి. మరొకపక్క మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీ కావు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యంమత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, అంతకుముందు జరిగిన అత్యాచారాలు, హత్యల్లో కూడా నిందితులు ఈ మద్యం మత్తులో తూగుతున్నవారే. మద్యంమత్తులో భార్యలను చంపిన భర్తలు, సొంత తండ్రులను చంపిన కుమారులు, ఇలా ఒక్కరేమిటి రక్తసంబంధీకులను కూడా ఈ మత్తులో మట్టుబెట్టిన సంఘటనలు కోకొల్లలు. ఇక ప్రమాదాల గూర్చి చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తులో ఉన్నవే. మద్యంమత్తులో వాహనం నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలితీసుకుంటూనే ఉన్నారు. లక్షలాది కుటుంబాలకు చిచ్చుపెడుతూనే ఉన్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు ఇలాంటి ప్రమాదాల్లో వేలాది మంది చనిపోతున్నారు. మరెందరో క్షతగాత్రులవుతున్నారు. మొన్నరాత్రి హైదరాబాద్‌లో మద్యంమత్తులో ఒక వాహనం సృష్టించిన బీభత్సానికి అనేక వాహనాలు ధ్వంసం కావడమేకాక ఒక యువకుడు మరణించాడు. ఇలాంటి సంఘటనలలో ఇది మొదటిదికాదు, చివరిదికాదు. గతంలో ఒకే కుటుంబానికి చెందిన చిన్నారితో సహా నలుగురు ఒక మందుబాబు డ్రైవింగ్ నిర్వాకానికి బలైపోయారు. ఇప్పటికీ ఆ కుటుంబం దుఃఖ సాగరం నుంచి కోలుకోలేకపోతున్నది. ఎవరు ఎన్ని సంతాపాలు తెలిపినా, మరెన్ని ఓదార్పు మాటలుచెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. అభివృద్ధిచెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే రోడ్లు అభివృద్ధికి సోపానాలు అంటారు. అలాంటి రోడ్లు సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్న వాహనాలు కూడా కేవలం ఈ మద్యం తాగి నడపడం వల్ల మృత్యుకూపాలుగా మారుతున్నాయి. మద్యం వల్ల ఎన్ని కోట్ల మంది ఆరోగ్యం మసకబారుతుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఎన్ని అనర్థాలకు మూలమైన ఈ మద్యాన్ని పారదోలేందు కు పాలకులు మనసు రాకపోవడం బాధాకరం. పోని నిషేధించిన సారా అమ్మకాలను నిరోధించలేకపోతున్నారు. అనేక ప్రాంతాల్లో గుడంబా ఒక కుటీర పరిశ్రమగా తయారైంది. తెలుగురాష్ట్రాల్లోనూ పెద్దఎత్తున సారా పొయ్యిలు మండుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సారా అమ్మకాలను అడ్డుకున్నా చీప్ లిక్కర్ పేరుతో బెల్టు షాపుల ద్వారా గ్రామాలకే కాదు శివారు పల్లెలకు కూడా చేర్చి అమ్ముకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మద్యం రక్కసి అదుపు తప్పిందని చెప్పొచ్చు.అందుకు ఏడాది కెడాదికి పెరుగుతున్న మద్యం అమ్మకాలు, ఆదాయాన్ని ఉదాహరించవచ్చు. ఒకపక్క చీప్‌లిక్కర్‌తో షాపుల్లోనే తాగించే అలవాటును ప్రోత్సహిస్తూ సమయాన్ని కూడా పెంచుతూ, ఎంత మద్యం అమ్మించగలిగితే అంత ఆదాయం వస్తుందనే ఆశతో అడుగులు వేస్తూ, మరొకపక్క డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదంటూ హెచ్చరికలు జారీ చేయడం వల్ల ప్రయోజనం చేకూరడం లేదు. మద్యంతో చితికిపోతున్న కుటుంబాల ఆవేదన అర్థం చేసుకోవాల్సిన తరుణమిది. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలుతప్పవని, మైనర్లకు మద్యం సరఫరా చేస్తే బార్లపై కేసులుంటా యని, తదితర నిబంధనలు ఎన్ని విధించినా ఆచరణకు వచ్చేసరికి అవి కాగితాలకే పరిమితమవు తున్నాయి. రోగం ఒకటి అయితే మందు మరొకటి ఇస్తున్నట్లుగా ఉంది.

కార్‌నికోబార్‌లో ఇప్పటికీ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కొనసాగుతుండటం అభినందనీయం. ఇది దేశానికే ఆదర్శప్రాయం.



నరేంద్రమోడీ
ప్రధానమంత్రి

అగస్టా హెలికాప్టర్ల సరఫరాలో అక్రమాలకు పాల్పడినందుకు గతంలో యూపీఏ ప్రభుత్వం ఆ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి ఆంక్షలు విధించగా మోడీ ప్రభుత్వం వాటిని ఎత్తివేసింది.



పి.చిదంబరం
కాంగ్రెస్ సీనియర్ నేత

విద్యార్థులకు దండన తప్పదా?

విద్యార్థులు సరిగ్గా చదవలేదని, హోంవర్క్ చేయలేదని, పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని, ఫీజులు సకాలంలో చెల్లించలేదని, టై,బెల్టు, షూ, యూనిఫాం లాంటివి ధరించలేదని చిన్నచిన్న విషయాలకు ఉపాధ్యాయులు ఆవేశపడి విద్యార్థులను ఎండలో నిలబెట్టడం, బెత్తంతో కొట్టడం, బట్టలు ఊడదీసి నిలబెట్టడం, గోడకుర్చీలు వేయించడం, మోకాళ్లపై కూర్చోబెట్టడం లాంటివి చేస్తున్నారు. చిన్న తప్పులకు విద్యార్థులకు శిక్షలు వేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయులు తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థులతో చర్చించాలి.



వాసిలి సురేష్

ఉపాధ్యాయులు క్రమశిక్షణ పేరుతో విద్యార్థులు చేసిన చిన్న తప్పులకు కూడా పెద్ద శిక్షలు వేయడం తరచుగా గమనిస్తున్నాం. విద్యార్థులు సరిగ్గా చదవలేదని, హోంవర్క్ చేయలేదని, పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని, ఫీజులు సకాలంలో చెల్లించలేదని, టై,బెల్టు, షూ, యూనిఫాం లాంటివి ధరించలేదని చిన్నచిన్న విషయాలకు ఉపాధ్యాయులు ఆవేశపడి విద్యార్థులను ఎండలో నిలబెట్టడం, బెత్తంతో కొట్టడం, బట్టలు ఊడదీసి నిలబెట్టడం, గోడకుర్చీలు వేయించడం, మోకాళ్లపై కూర్చోబెట్టడం లాంటివి చేస్తున్నారు. చిన్నచిన్న తప్పులకు ఉపాధ్యాయులు విద్యార్థులకు శిక్షలు వేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇటువంటి సందర్భాలలో ఉపాధ్యాయులు తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థులతో చర్చించాలి. విద్యార్థులు చేసిన తప్పులకు కారణాలను వెతకాలి. దానికి పరిష్కార మార్గాలను విశ్లేషించాలి. విద్యార్థి తన తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించాలి. అప్పటికీ ఆయా విద్యార్థులు తమ తప్పులను సరిదిద్దుకోలేకపోతే ఉపాధ్యాయులు విద్యార్థులను హెచ్చరించాలి. తర్వాత విద్యార్థుల తల్లిదండ్రులను, సంరక్షకులను సంప్రదించి తగు జాగ్రత్తలను తీసుకోమని చెప్పాలి. అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ప్రధానోపాధ్యాయులకో, విద్యాశాఖ అధికారులకో ఫిర్యాదు చేయాలి. కానీ విద్యార్థులను ఉపాధ్యాయుడు ఎటువంటి దండనలకు,శిక్షలకు గురి చేయకూడదు. ఉపాధ్యాయులు తొందరపడి విద్యార్థులను శారీరకంగా హింసించడం దుర్మార్గమైనది. చట్టవిరుద్ధమైంది. విద్యార్థులను క్రమశిక్షణలో,అదుపులో ఉంచడం కోసమే దండించామని ఉపాధ్యాయులు చెబుతుంటారు. అందులో నిజమెంత? క్రమశిక్షణలో ఏకైక ఉద్దేశం ఏమిటంటే మనకు కావలసిన ప్రవర్తనను విద్యార్థులకు నేర్పడం, విద్యార్థులు తమ అనుచిత ప్రవర్తననుగుర్తించుకొనేలా, సరైన మార్గంలో పయనించేలా చేయాలి. ఇది దండనల ద్వారా సాధ్యమవుతుందా అన్న విషయాన్ని బేరీజు వేసుకోవాలి. ఉపాధ్యాయులు ఏమీ చేయకూడదు అనే దానిని విశ్లేషిస్తే పిల్లల్ని కొట్టడం, గుంజీళ్లు తీయించడం, గోడకుర్చీలు వేయించడం, చెంపదెబ్బలు కొట్టడం, పరిగెత్తించడం, ఎండలో నిలబెట్టడం, జుట్టు పట్టి లాగడం, కర్రతో లేదా ఇతర వస్తువులతో కొట్టడం ఇటువంటి పనులన్నీ శారీరక దండన కిందకు వస్తాయి. విద్యార్థులను శారీరక దండలనకు గురి చేయకూడదు. అదే విధంగా పిల్లలను మానసికంగా హింసించడం అంటే పిల్లలను తిట్టడం, కించపరచడం, ఆటలలో పాటలలో పాల్గొనడానికి అవకాశం ఇవ్వకపోవడం, తరగతి గది నుంచి ఇంటికి పంపించి వేయడం, తల్లిదండ్రులను వారితో రప్పించి వారి ముందు తిట్టడం, ఇతరులతో పోల్చడం, అవమానించడం, తరగతిగదిలోకి అనుమతించకపోవడం, చీదరించుకోవడం, పేర్లు పెట్టడం, తల్లిదండ్రులు చేసే పనిని, కులాన్ని అపహాస్యం చేయడం, ఆరోగ్యస్థితిని, లావుగా, బక్కగా ఉన్నావ్ అని వెక్కిరించడం, గేటు ముందు నిలబెట్టడం, వైకల్యాన్ని వెక్కిరించడం ఇలాంటివన్నీ మానసిక దండన కిందకు వస్తాయి. ఇలాంటి వాటిని కూడా చేయకూడదు. కుల,మత, భాష, రంగు, జాతి లింగ, ప్రాంతం మొదమైన వాటిలో తేడాలతో చూడటం వివక్షగా చెప్పవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో జీవితంలో లైంగిక వేధింపులకు గురికాని బాలికలు అరుదుగా ఉన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను దండనలకు గురిచేయడంలో కారణాలు విశ్లేషిస్తే పని ఒత్తిడి, పాఠశాల యాజమాన్యం, లక్ష్యాలను నిర్దేశించడం దాన్ని చేరుకోవడంలో ఒత్తిడికిలోనుకావడం, విద్యార్థులపై తల్లిదండ్రులు ఆకాంక్షలు పెరిగిపోవడం తదనుగుణంగా విద్యార్థి స్థాయిని గమనించకుండా విద్యార్థిని ఒత్తిడికి గురి చేయడం, ముఖ్యంగా ప్రైవేట్ సెక్టార్లో విద్యలో అనుసరిస్తున్న వ్యాపార ధోరణులు, ఉపాధ్యాయులలో తగిన శిక్షణ లేకపోవడం, విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థంచేసుకోకపోవడం, ఉద్యోగభద్రత లేకపోవడంపై, సరైన అధ్యయనం చేయకుండా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయలేక దండించడం, ఉపాధ్యాయులలో ఉన్న అసహనం ఇవన్నీ కారణమవుతున్నాయి.

చట్టాలు ఏం చెబుతున్నాయి?

ఉచిత నిర్బంధ విద్య బాలల హక్కు చట్టం 2009 సెక్షన్ 17 ప్రకారం శారీరకంగా శిక్షించడం, మానసికంగా వేధించడం నిషేధం. ఏ బాలుడు, బాలిక కూడా శారీరక శిక్షలకు, మానసిక వేధింపులకు గురికాకూడదు. దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తే దీనిని అతిక్రమిస్తే ఉద్యోగ నియమాల ప్రకారం క్రమశిక్షణా చర్యలకు గురవుతారు. దండిస్తేనే చదువు వస్తుందని నమ్మడం, తమకు అలాగే చదువు వచ్చింది కాబట్టి తాము బోధించే వారికి కూడా బోధించడం సరైనదని భావించడం అనేది ఒక అపోహ. పిల్లలు భయపెట్టినప్పుడు క్రమశిక్షణతో ఉంటారని భావించడం లాంటి అపోహలను ఉపాధ్యాయులు విడనాడాలి. పిల్లలు బాగా చదవా లని కోరికతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని ఒత్తిడికి గురి చేయడం వల్ల ప్రతికూల స్వభావం ఏర్పడుతుంది. కానీ ఆశించిన ఫలితాలు నెరవేరవు. దండన అనేది మనం ఏమి ఆశించి వేధిస్తున్నాం? దండనకు అభ్యసనానికి మధ్య సంబంధం ఏమిటి? అనే విషయాలు తెలుసుకోవాలి. పిల్లల్లో అభ్యసనం అనేది వారికి కల్పించిన బోధానాభ్యసన ప్రక్రియలు, కల్పించిన అవకాశాలు, నైపుణ్యాలు, ఆసక్తులు, వైఖరులు మొదలైన వాటిని బట్టి ఆధారపడి ఉంటుంది. పిల్లలను నియంత్రించడం ద్వారా దండనల ద్వారా అభ్యసనం సాధ్యంకాదు. భయపూరిత వాతావరణంలో అభ్యసనం జరగదు. పిల్లల్లో ఆశించిన అభ్యసనం, సామర్థ్యాలు రాకపోతే అందుకు కారణాలను, పరిష్కారమార్గాలను అన్వేషించి అమలు చేయాలి. కానీ అందుకు విరుద్ధంగా విద్యార్థుల స్వేచ్ఛను హరించడం, వారిని దండనలకు గురి చేయడం ఎంతమాత్రం తగదు. పిల్లల స్వభావానికి వ్యతిరేకమైన విధానాలను అవలం బించకుండా ఇంట్లోనూ, పాఠశాలల్లోనూ పిల్లల స్వభావాన్ని అర్థం చేసుకొని బాల్యాన్ని ఒక నిర్మాణాత్మక దశగా గుర్తించాలి. భయరహిత వాతావరణాన్ని కల్పించాలి. అటువంటి సందర్భాలలో మాత్రమే ఆశించిన ఫలితాలను సాధించవచ్చు. ఎలాంటి దండనలు వివక్షతలు లేకుండా ఉండటం, విద్యార్థుల భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే అవకాశాలు కల్పించడం, అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం, ఒత్తిడి లేకుండా లక్ష్యాలను సాధించడం వంటివి భయరహిత వాతావరణంలోనే సాధ్యమవుతుంది. అటువంటి భయరహిత వాతావరణానికి, విద్యార్థుల స్వేచ్ఛావ్యక్తీకరణకు ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు పాటుపడాలి. ●

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదాం..

కామిడి సతీష్‌రెడ్డి

క్రీ.పూ 46 సం॥లో రోమన్ చక్రవర్తి అయిన జూలియస్ సీజర్, తన ఆస్థాన జ్యోతిషవిద్వాంసుడైన సోసీజెన్ అనే వ్యక్తి సహాయంతో ఒక క్యాలెండర్‌ను రూపొందించాడు. ఇది సౌరమాన క్యాలెండర్. భూమి సూర్యుని చుట్టూ ఒకసారి ప్రదక్షిణ చేయడానికి 3651/4 రోజులు పడుతుంది. సంవత్సరానికి 365 రోజులు, 12 నెలలు. ఏప్రిల్, జూన్, సెప్టెంబర్, నవంబర్ నెలలకు ముప్పయి రోజులు. ఫిబ్రవరి నెలలో 28 రోజులు. మిగిలిన నెలల్లో 31 రోజులుంటాయి. నాలుగుచేత నిశ్శేషంగా భాగించే సంవత్సరానికి 'లీప్' సంవత్సరమని పేరు పెట్టారు. లీప్ సంవత్సరంలో మాత్రం ఫిబ్రవరి నెలకు 20 రోజులుంటాయని చెప్పి మిగిలిన 1/4రోజును సరిపెట్టారు. 1582లో ఇటలీ దేశీయుడైన పోప్‌గ్రెగరీ, సీజర్ తయారు చేసిన క్యాలెండర్‌ను మరింత సవరించారు. ఖచ్చితంగా చెప్పాలంటే భూమి స్యూరుని చుట్టూ ప్రదక్షిణం చేయడానికి 365 రోజులు పడుతుంది. అందువల్ల సీజర్ రూపొందించిన క్యాలండర్‌ను అనుసరిస్తే వెయ్యి సంవత్సరాలకు ఏడు నుండి 8ఎనిమిది రోజులు తేడా వస్తుంది. 400 చేత నిశ్శేషంగా భాగించే సంవత్సరాలలో ఫిబ్రవరి నెలకు 29 రోజులుంటాయని చెప్పి ఈ లోపాల్ని సవరించాడు. అనగా 1500, 1700, 1800, 1900 సంవత్సరాలలో ఫిబ్రవరి నెలలో 28 రోజులుంటాయి. 2000 సంవత్సరంలో ఫిబ్రవరి నెలకు 29 రోజులుంటాయి. మిగిలినవన్నీ సీజర్ తయారు చేసిన క్యాలెండర్‌వలెనేఉంటాయి. దీనిని గ్రిగేరియన్ క్యాలెండర్ అనేవారు. ఈ క్యాలెండర్ నేడు ప్రపంచవ్యాప్తంగా వాడుకలో ఉంది. అయితే గ్రిగేరియన్ క్యాలెండర్‌ను ఏ నెలతో ఏ తేదీతో ప్రారంభిచాలనే సమస్య వచ్చింది. అంతవరకు వివిధ దేశాలలో ఎవరికి ఇష్టమైన నెలను వారు సంవత్సరారంభంగా పరిగణించేవారు. అస్సీరియన్లు సెప్టెంబర్ నెలను సంవత్సరంలో మొదటి నెలగా పరిగణించేవారట. పర్షియన్లు, ఈజిప్షియన్లు సెప్టెంబర్ 21న నూతన సంవత్సరం ఆరంభంగా భావించేవాళ్లట. గ్రీకులకు డిసెంబరు 2వ తేదీ నూతన సంవత్సరాది. కన్యమేరికి తాను గర్భం దాల్చబోతున్నట్లుగా, గాబ్రియేలు దూత తెలిపిన రోజు డిసెంబరు 25. కనుక బ్రిటిష్ వారు ఈ తేదీని నూతన సంవత్సరాదిగాలెక్కించేవారు. 16వ శతాబ్దం వరకు ఫ్రాన్సులో ఏప్రిల్ 1ని నూతన సంవత్సర ఆరంభదినంగా భావించేవారు. క్రీ.శ 1752లో ఈ విషయంపై బ్రిటిష్ ప్రభుత్వాధికారులు మతపెద్దలతో చర్చలు జరిపి అందరికీ ఆమోదయోగ్యమైన జనవరి 1వ తేదీని నూతన సంవత్సరాదిగా ప్రకటించారు. వాస్తవ కాలమానానికి ప్రస్తుతం క్యాలెండర్ 42 రోజులు తక్కువగా చూపుతుందని అస్సాంకి చెందిన రాజకీయవేత్త గణేష్‌ప్రసాద్ అంటున్నారు. మొదటిసారి1582లో అక్టోబర్ 5వ తేదీ నుండి అదే నెల 15వ తేదీ వరకు పది రోజులు తగ్గించారు. గణాంకశాస్త్రజ్ఞులు పది రోజులకు కలపాల్సిందిపోయి పొరపాటున తగ్గించారని వారి వాదన. 1752లో కూడా సెప్టెంబర్ 2 నుండి 14వ తేదీ వరకు 11 రోజులు తగ్గించారని ఇది కూడా 11 రోజులు కలపాల్సిందిపోయి గణాంక శాస్త్రజ్ఞులు పొరపాటు పడి తగ్గించారని ఆయన అభిప్రాయం. 22-3-1957 నుండి చంద్రమానం ఆధారమైన సంవత్సరాన్ని భారత ప్రభుత్వం అధికారికక్యాలెండర్‌ను స్వీకరించింది. క్రీ.శనికి శక సంవత్సరం 78 సంవత్సరా లు వెనుకబడి ఉంటుంది. క్రీ.శ లక్ష సంవత్సరం వరకు ఏ రోజున ఏ తేదీ వస్తుంది అనే అంశాన్ని తెలియచేసే క్యాలెండర్ ను ఇత్యదన్ విత్తయతిల్ (కేరళవాసి) తయారు చేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల సంవత్సరాదిన జరుపుకుంటారు. 31వ తేదీ రాత్రి 12 గంటలకి కేకులను కట్‌చేసి, స్వీట్లను పంచుకుంటారు. నూతన సంవత్సరం పేరిట భారీగా ఖర్చుపెడతారు. యువత పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి ఆంగ్ల సంవత్సరాన్ని ఘనంగా జరుపు కుంటున్నారు. వాస్తవంగా ఉగాది పర్వదినమే తెలుగు సంవత్సరాది పాత సంవత్సరాది. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతిద్దాం. ●

ప్రజావాక్కు



ఓటు వేయనివారే నిరక్షరాస్యులు

తెలంగాణ శాసనసభఎన్నికల్లో హైదరాబాద్‌నగరంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో అత్యల్ప ఓటింగ్ శాతం నమోదు కావడం అక్షరాస్యుల విజ్ఞతనే ప్రశ్నార్థకం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో 75-80 శాతం పోలింగ్ నమోదు అయితే నగరంలో 50-55 శాతం పోలింగ్ నమోదయింది. ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఎవరూ నచ్చనప్పుడు ఓటును ఎవరికీ వేయకుండా నోటాకు వేసే అవకాశం ఉంది. కొత్త సినిమా విడుదలవుతున్నా, క్రికెట్ మ్యాచ్ చూడటానికి టికెట్ల కోసం గంటల తరబడి బారులుతీరి నిలబడుతున్న యువతీయువకులు తమను అయిదేళ్ల పాలించే నాయకు ఎన్నుకోవడానికి ఆసక్తి ప్రదర్శించకపోవడం బాధాకరం. చదువులేనివారు కాదు ఓటువేయనివారే అసలైన నిరక్షరాస్యులు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

విద్యార్థులపై పెరుగుతున్న ఒత్తిడి

విద్యార్థులపై ఇటీవలికాలంలో విపరీతమైన ఒత్తిడి పెరుగుతోంది. పెరిగిన పోటీతత్వం, తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న అంచనాలు అంతకంతకు పెరిగిపోతుండటం, కళాశాలలో కొత్త విద్యార్థులు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ వ్యవస్థ కొరవడటం, చదువు పూర్తయ్యాక తగిన ఉద్యోగం దొరుకుతుందో లేదోనన్న ఆందోళన ఆటపాటల స్థానంలో సెల్‌ఫోన్లు,అంతర్జాలం వ్యసనం చోటు చేసుకోవడం వంటివి విద్యార్థులలో ఆందోళన, ఒత్తిడి పెరగడానికి ముఖ్య కారణాలు.పిల్లల సామర్థ్యం,అభిరుచులను గుర్తించకుండాతమ ఆకాంక్షలను రుద్దుతూ వారికి ఇష్టంలేనికోర్సులలో చేర్పిం చడం వలన కూడా విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోంది.విదేశాల్లో విద్యార్థుల ఆకాంక్షలకే పెద్దపీట వేస్తారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

పార్టీ మెజారిటీ ప్రధానం

కె.సి.ఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతిపక్ష పార్టీల వారిని ప్రలోభపెట్టి వారిని తనవైపు తిప్పుకునే ప్రయత్నాలను మొదలుపెట్టేసారు. ఆయన చూపిన ఆశలకు లొంగిపోయి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి కొందరు టి.ఆర్.ఎస్ లోకి జంప్ అయిపోయారు. మరికొందరు అందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రజలు బంపర్ మెజారిటీ ఇచ్చి అందలమెక్కించినా తృప్తిపడక శాసనసభలో తన పార్టీసంఖ్యాబలాన్ని పెంచుకోవడానికి గతంలో కూడా ఆయన ఇలానే చేసారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

కలలోనే సామాన్యులకు పదవులు

సామాన్యులకు పార్టీల కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తలకు పదవులు లభించడం అనేది కలలో కూడా సాధ్యంకాదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం మీద 83 శాతం కోటీశ్వరులు, తీవ్రమైన నేరచరిత్ర కలిగినవారు, కోట్లల్లో ఆస్తులు ఉన్నా ఐటిరిటర్నులు దాఖలు చేయనివారు, ఆదాయానికి సంబంధించిన ఆధారాలు సమర్పించని వారు ఉన్నారు. 45 శాతం సిట్టింగ్ అభ్యర్థుల ఆస్తులు నూరు నుండి ఆరువందల శాతం పెరిగాయి. హత్యలు, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపై దాడులు వంటి అభియోగాలు ఎదుర్కొంటున్న వారికి కూడా పార్టీల ముందు వెనుక చూడకుండా టిక్కెట్లు ఇచ్చేసారు. రాజకీయ ప్రక్షాళన చేస్తామని ప్రకటించే పార్టీల ప్రకటలన్నీ ఉత్తమాటలే అని అర్థమవుతోంది.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

వివాదం అనవసరం

జనవరి ఒకటి నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవద్దని, అలా జరుపుకోవడం మన సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధమని,ఉగాదే మనకు తెలుగు సంవత్సరమని కొందరు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ వాదనని బలపరుస్తూ గత ఏడాది డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ నూతన సంవత్సరం వేడుకలని దేవాలయాల్లో జరపరాదని, ఆలయాలని పుష్పాలతో అలంకరించరాదని, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పరాదని ఒక సర్క్యులర్ జారీ చేసింది. ప్రపంచవ్యాప్తంగా కుల, మత,వర్గ జాతులకతీతంగా ప్రజలందరూ నూతన సంవత్సరం సంబరాలని జరుపుకుంటారు. ప్రపంచీకరణ నేపథ్యంలో అంతర్జాతీయంగా వచ్చే అనేక మార్పులలో మంచిని స్వీకరిస్తూ మన సమాజంలో ఉన్న చెడుని తొలగించుకోవడం ద్వారా నవ సమాజానికి నాంది పలకవచ్చు.

-యం.రాంప్రదీప్, హైదరాబాద్

విద్యాశాఖపై శ్వేతపత్రం

గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నడుస్తున్న 163 ఆంగ్ల మాధ్యమ ఆదర్శ పాఠశాలపై, వీటికి అనుబంధంగా నడుస్తున్న బాలికావసతి గృహాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో పొందుపరచలేదు. ఇబిబి(ఎడ్యుకేషన్ బ్యాక్‌వార్డ్ బ్లాకులు)లుగా గుర్తించిన అన్ని ప్రాంతాలలో ఆదర్శ పాఠశాలలు నిర్మించాలన్న ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వనిర్ణయంతో ఈ ప్రతిపాదన రద్దు అయింది.

-బి.సురేష్, శ్రీకాకుళం

ఎన్నికల వ్యవస్థ లోపభూయిష్టం!



కాళంరాజు వేణుగోపాల్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో స్వాతంత్ర్యం నుంచే ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్య విలువలకు గట్టిగా పునాదులు వేసుకుంది. భారతదేశంలో ఎన్నికల నిర్వహణ భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కమిషన్‌ను భారత రాజ్యాంగం ఏర్పాటు చేసింది. ఓటర్ల నమోదు కార్యక్రమం, ఓటర్ల గుర్తింపు కార్డుల విడుదల, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ఫలితాల ప్రకటన మొదలగు కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరగాలంటే దాదాపు ఎన్నికల తతంగం ఒక నెల కాలం పాటు జరుగుతుంది. అవసరమైతే ఇంకొన్నాళ్లు ఎక్కువగా తీసుకోవచ్చు. ఓటర్ల నమోదు కార్యక్రమం, ఓటర్ల జాబితా తయారీ, సవరణలు, పరిశీలనలు, పరిష్కారాలు, వగైరా సాధారణ కార్యక్రమాలు జరుగుతాయి. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అయినటువంటి ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడు కలిగి ఉంటాడు. ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చుట, ఓటుహక్కు పొందుట ప్రతి భారత పౌరుని హక్కు, విధి. ఎన్నికలకు ముందు, ఎన్నికల కమిషన్, ఎన్నికల నామినేషన్ల, పోలింగ్, కౌంటింగ్‌ల తేదీలను ప్రకటిస్తుంది. అలాగే ఎన్నికల కోడ్‌లనూ ప్రకటిస్తుంది. ఒక్కసారి ఎన్నికల కోడ్ వచ్చిందంటే ప్రజాప్రతినిధులు నామమాత్రం అయిపోతారు. దాదాపు చాలా వ్యవస్థలు భారత ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తారు. ప్రతి గ్రామంలో, పట్టణాలలోనూ పాఠశాలలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ భవనాలను, పాఠశాలలను, కళాశాల భవనాలను పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగిస్తారు. పోలింగ్ రోజున మద్యపాన దుకాణాలను మూసివేస్తారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు, పాఠశాలలకు సెలవు ప్రకటిస్తారు. ప్రజలందరూ ఎన్నికలలో పాల్గొను విధంగా ప్రజలకు పిలుపునిస్తారు. పోలింగ్ కోసం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉపయోగిస్తారు. పోలింగ్ అయిన తర్వాత ఈ మెషీన్లు, అత్యంత జాగ్రత్తతో భద్రపరుస్తారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరకుండా, పోలీసు సహాయ సహకారాలు తీసుకుంటారు. పోలింగ్ బూత్‌లలో పోలింగ్ సిబ్బందిగా ప్రభుత్వ ఉద్యోగులను, ఉపాధ్యాయులను నియమించి, వారి సేవలను పొందుతారు. పోలింగ్ రోజు 144 సెక్షన్ ప్రయోగించి, ప్రజలు ఎక్కువ మంది ఒకే చోట గుమిగూడకుండా చూస్తారు. ఎన్నికలైన తర్వాత ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లను, ప్రకటించే ఓట్ల లెక్కింపు రోజున తెరచి, ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపడతారు. దీనిని ఎన్నికల కమిషనే నిర్వహిస్తుంది. ఎవరెవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో ప్రకటిస్తుంది. అలాగే గెలిచినవారినీ ప్రకటిస్తుంది. గెలిచినవారి జాబితాను దేశవ్యాప్తంగా ప్రకటించి, ఆయా జాబితాలను, గవర్నరుకూ, రాష్ట్రపతికి అందచేస్తారు. ఇంతటితో ఎన్నికల కమిషన్ బాధ్యత తీరుతుంది. ఆ తరువాత కార్యక్రమాన్ని, రాష్ట్రపతి కేంద్రస్థాయిలోనూ, గవర్నరు రాష్ట్రస్థాయిలోనూ చేపడతారు. నిజంగా చెప్పడానికి చాలా చిన్న విషయంగా చెప్పుకున్నా కొన్ని లక్షల మంది ఉద్యోగులు పగలనకా, రాత్రనకా చెమటోడ్చి కష్టపడితే ఇంతపెద్ద కార్యక్రమం విజయవంతంగా ముగుస్తుంది. ఇదంతా చూడటానికి పక్కాగా ఉన్నదనిపిస్తున్న ఎన్నికల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్లనైతేనేమీ, ఎన్నికల వ్యవస్థలో ఉన్న డొల్లతనం వల్లనైతేనేమీ అక్రమార్కులకు చక్కటి అవకాశాలను అందిస్తుంది. అయితే ఎంతో కష్టపడి చక్కని ప్రణాళికలు వేసుకున్నా కొన్ని క్షేత్రస్థాయిలో సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. వాటిని పరిష్కరించుకోగలిగితే భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. అందులో మొదటిది మనం ఎంతో కష్టపడి సంపాదించుకున్న ఓటుహక్కును మనం బూత్‌లోకి వెళ్లేలోగానే ఎవరో తస్కరించడం, అలాగే మన ఓటు గల్లంతై ఉండటం, ఇటీవల తెలంగాణలో జరిగిన ఎన్నికలలో పెద్ద ఎత్తున ఓట్లు తొలగించారని ఇటు ప్రతిపక్ష పార్టీ, గెలిచిన తరువాత అటు అధికార పార్టీ ఇద్దరూ తమకు నష్టమని ఫిర్యాదు చేసుకున్నారు. ఒకపక్క పోలింగు జరుగుతుండగానే మా ఓటు గల్లంతైంది అని, నా ఓటు ఎవరో వేశారంటూ అని కొందరు ప్రజలు పెద్దఎత్తున నిరసనలు తెలియచేసిన దృశ్యాలు టీవీలలో ప్రత్యక్ష ప్రసారం అయినాయి. ఇష్టమైన నాయకుడికి ఓటు వేసి మద్దతు తెలియచేయాలన్న ఆశతో ఎక్కడెక్కడి నుండో ప్రయాణం చేసి అలసిన శరీరాలతో ఎంతో ఓపికగా గంటలు గంటలు క్యూలో తనవంతు వచ్చే వరకు నిలబడి తీరా లిస్టులో పేరు కనబడకపోతే అతను పొందే నైరాశ్యానికి కారకులు ఎవరు, తన ప్రమేయం లేకుండా తన ఓటు ఎలా పోతుంది. దానికి కారకులెవరు. తెలుసుకోవాలన్న ప్రయత్నం మనం చేద్దామన్నా, ఎవరిని ప్రశ్నించాలో తెలియక మొత్తం ఎన్నికల వ్యవస్థను అధికారులను ఆడిపోసుకుంటారు. ఇది ప్రధాన లోపం. అప్పటికప్పుడు అతని సమస్యని టేకప్ చేసి, ప్రత్యామ్నాయం చూపించే వ్యవస్థని ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుంది. అలా చేయాలంటే ఓటు నమోదు చేయడానికి అన్ని స్థాయిలలో ఎంత మంది అధికారులు, ఎన్ని ప్రశ్నలు వేసేవారు, ఎన్నెన్నో తనిఖీ పేపర్లు, తనిఖీలు చేసే అధికారులు ఇంత సమగ్రంగా చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికీ ఓటు ఇవ్వడానికి అధికారులు రాత్రింబవళ్లు కష్టపడతారు. మరి తీసేటప్పుడు కనీస సమాచార ఇవ్వకపోవడం ఇంత పెద్ద ప్రజాస్వామ్యదేశంలో శోచనీయం. తనకు తెలియకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా ఎలా తీస్తారు? అనే ప్రశ్న సామాన్యుడికి ఖచ్చితంగా వస్తుంది. అలాగే మనదేశంలో కోట్ల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు ఉన్నా మన అకౌంట్లో దేనిలోనైనా ఒక్క రూపాయి తీసినా, వేసినా మనకు అలర్టు వచ్చే సదుపాయం ఉన్నప్పుడు మన ఓటు తీసేస్తే మనకు సందేశం వచ్చే ఏర్పాటు చేయలేమా? వేలి ముద్రతో లక్షలకు లక్షలు ఒక ఖాతా నుండి ఇంకొక ఖాతాకు తరలించే అవకాశం ఉన్న దేశంలో వేలిముద్ర ద్వారా మన ఓటును వేరే వాళ్లు వేయకుండా ఆపలేమా? ఆ వ్యవస్థను తెచ్చుకోలేమా? తెచ్చుకోగలం. దానికి కావాల్సింది రాజకీయ నాయకులకు పట్టుదల, ప్రజాస్వామ్యం మీద దృఢమైన నమ్మకం, అవే ఉంటే ఈపాటికి ఎప్పుడో జరిగి ఉండేది. రెండోది పరిపాలన పెద్దతో సహా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం రాజకీయాలలో సహజం. అటువంటి వాటిని అధికారులు, నాయకులు చివరిగా ప్రజలు కూడా మామూలే అని పట్టించుకోవడం మానేశారు. రాజకీయ నాయకులు చేసే తప్పుడు ప్రచారం వల్ల ఎంతో నీతిగా, నిజాయితీతో కష్టపడ్డ ఎన్నికల అధికారుల మీద సామాన్య ప్రజలకు తప్పుడు అభిప్రాయం కలిగే అవకాశం ఉంది. అది మన ప్రజాస్వామ్యానికి తీవ్ర ప్రమాదం.అలాగే మూడవది వృద్ధులు, ముసలివారు, కంటిచూపు మందగించిన వారికి ఇవిఎం యంత్రం వాడే బాలెట్ పేపర్ నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది. కొంత ఖర్చు భారమైనా బాలెట్ పేపర్‌లో గుర్తులు రంగుల పేపర్లో ఉంటే ఖచ్చితంగా తేడా అనేది స్పష్టంగా ఉంటుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం. ఒక్కొక్కసారి ఒక్క ఓటు అభ్యర్థుల తలరాతలను మారుస్తుంది. వారి భవిష్యత్తును నిర్దేశిస్తుంది. అందుకే ప్రతి ఓటు కీలకం. మన తిప్పిదాల వల్ల ఒకరి ఓటు ఇంకొకరికి పడడం ప్రజాస్వామ్యంలో అమానుషం. అలాగే నాల్గవది ఈ రోజుల్లో మనం ఇంట్లో కూర్చొనే షాపింగ్ చేస్తున్నాం. చేతిలో సెల్‌ఫోన్‌తోనే ఒక అకౌంట్ నుండి ఇంకొక అకౌంట్‌కు క్షణాల వ్యవధిలో లక్షలకు లక్షలు మార్పిడి చేయగలుగుతున్నాం. అటువంటిది ఇంట్లో కూర్చొనే, చేతిలో సెల్‌ఫోన్‌తోనే మనం ఓటు వేయలేమా?అప్పుడు ఓటు పర్సెంటేజీ కూడా భారీగా పెరుగుతుంది. ఆన్‌లైన్ ఓటింగ్ బహుళ ప్రయోజనం. అంతేకాక బూత్‌ల సంఖ్య తగ్గడం వల్ల నిర్వహణ ఖర్చు కూడా భారీగా తగ్గే అవకాశం ఉంటుంది. కావున ఈ దిశలో చర్యలు చేపడితే సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

17వ పాశురం



అమ్బరమే! తణ్ణీరే! శోరే! అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్! నన్దగోపాలా!
ఎళున్దిరాయ్,
కొమ్బనార్కెల్లామ్ కొళున్తే! కులవిళక్కే!
ఎమ్బెరుమాట్టి! యశోదాయ్!
అఱివుఱాయ్,
అమ్బరమ్ ఊడఱుత్తు ఓంగి యులకళన్ద
ఉమ్బర్‌కోమానే! ఉఱంగాతెళున్దిరాయ్
శెమ్‌పొఱ్కళలడిచ్చెల్వా! బలదేవా!
ఉమ్బియుమ్ నీయుమ్ ఉఱంగేలో
రెమ్బావాయ్!
పదిహేడవ పాట

తిరుప్పావై

అన్నవస్త్రము లిచ్చి ఆదుకొను స్వామి
కష్టకాలమందు కరుణించు స్వామి
మానందనాయకా! మేలుకొనమయ్య
ఆడపడుచుల మమ్ము ఆదుకొనుమయ్య
కల్పవృక్షము వంటి కన్నతల్లివమ్మ
కాంతలకు వెలుగిచ్చు కాంతివమ్మ
మాయమ్మ యశోద మన్నించి లేవమ్మ
చిన్న కృష్ణుని చూడవేగ వచ్చితిమి
మా ప్రాణనాథుని వేడ వచ్చితిమి.
కొలిచి లోకాలన్ని అలసి ఉన్నావో
నీలిమేఘశ్యామ నిదురలేవయ్యా
శేషసాయి నీకు సేద తీర్చెదము
బంగారు కడియాల బలభద్రలెమ్ము.

భావం: అన్నం కావలసిన వారికి అన్నము, దప్పిక అయిన ఎరికి నీరు, వస్త్రములు లేనివారికి వస్త్రములు ఏ ఆశ లేకుండా దానము చేయువాడు నందగోపాలుడు. అటువంటి నందగోపాలుడిని స్వామిని మేల్కొలుపుమని కోరుతున్నారు. సుకుమార శరీరముగల, లేత చిగురులాంటి గోపాలవంశపు మణిదీపము అయిన యశోదను "హా స్వామిని లేవపమ్మా" అని కోరుతున్నారు. స్వచ్ఛమైన ఎర్రని బంగారముతో చేయబడిన కియమును కాలికి తొడుక్కున్న బలరామా, నీవన్నా నీ తమ్ముడిని మేల్కొలుపుము. ఆకాశ మధ్యభాగమును చీల్చుకొని లోకము లన్నింటిని కొలిచిన త్రివిక్రమా అని పొగుడుతూ "నిత్య శూరులకు నాయకుడా నిదురింపరాదా మేలుకో" అని కృష్ణుడిని కోరుతున్నారు.

ఫలం: విశ్వాసం కలుగుతుంది. ❐

జానుశీర్షాసనం



కాళ్లను ముందుకు చాపి, వీపును నిటారుగా ఉంచి, చేతులను పక్కకు వదిలి నేలమీద కూర్చోండి. కుడి మోకాలును మడిచి, కుడి పాదాన్ని ఎడమకాలి తొడ లోపలివైపు ఉంచండి. శ్వాస తీసుకుంటూ రెండు చేతులను పైకి ఎత్తండి. తర్వాత శ్వాస బయటకి వదులుతూ నెమ్మదిగా ముందుకు వంగి కుడికాలి మడమను పట్టుకోండి. మీ నుదుటిని మోకాలుపైన ఉంచి, మోచేతితో నేలను తాకటానికి ప్రయత్నించండి. మామూలుగా శ్వాస తీసుకుంటూ ఆ భంగిమలో కొంతసేపు ఉండండి. ఈ ఆసనాన్ని రెండో కాలుతో కూడా వేయండి. ఈ ఆసనం పనిచేసే ప్రాంతాలు కటి ప్రాంతం, ఉదరం. ప్రయోజనాలేమి టంటే...ఉదరం, కటి ప్రాంతాన్ని మర్దన చేస్తుంది. పొత్తికడుపులోని కొవ్వును తగ్గిస్తుంది. వీపును వంచడానికి సాయపడు తుంది. వెన్నుపూస స్థానభ్రంశం చెందిన వారు, హెర్నియా, తుంటి సంబంధమైన సమస్యలున్నవారు ఈ ఆసనాన్ని వేయకూడదు. ❐

నవోదయ వత్సరం







డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటలు అవగానే పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాల్లో హ్యాపీ న్యూఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకోవటం ప్రతీ సంవత్సరం జరుగుతూనే ఉంది. బాణాసంచా సందళ్లు, వాహనాలపై యువకులు కేరింతలు కొడుతూ తిరగటం, స్వీట్స్, చాక్లెట్స్ బహుమతులు ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకోవటం పరిపాటి. ఎంత కాదన్నా జనవరి 1 కొత్త సంవత్సరం అంగరంగ వైభవంగా అందరూ జరుపుకుంటూనే ఉంటారు. వివిధ దేశాల్లో, వివిధ ప్రాంతాల్లో వారి కాలమానం ప్రకారం నూతన సంవత్సరం రాకలో తేడాలున్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా జనవరి 1వ తేది అందరికీ ప్రత్యేకతను, ఆనందాన్ని ఇచ్చే రోజు.


హిందూ, బబిలోనియా, జొరాష్ట్రియా, హిబ్రూ, రోమన్ వంటి ప్రాచీన నాగరికత గల ప్రజలు కొన్నివేల ఏళ్ల కిందట వారివారి క్యాలెండర్లను సౌరయానం, చంద్రయానం ప్రకారం రూపొందించుకున్నారు. రోమన్‌లు ఏదైన కొత్త పని ప్రారంభించాలంటే మొదటి పూజ, తమ దేవత జోనస్‌కు చేసేవారు. ఆమె పేరు ఆధారంగా జనవరి పేరు వచ్చిందంటారు. జూలియస్ సీజర్ పాత రోమన్ క్యాలెండర్‌ని సమూలంగా మార్చి సౌరమానం ఆధారంగా కొత్త క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. జనవరి 1వ తేది కొత్త సంవత్సరం ప్రారంభం అని, 365 రోజులు సంవత్సరానికి ఉంటాయని, నెలకు 30,31 రోజులు వస్తాయని, 4 సంవత్సరాలకు ఒకసారి ఒక అదనపు రోజు వస్తుందని, దాన్ని లీపు సంవత్సరంగా, ఫిబ్రవరిలో ఒక అదనపు రోజు వస్తుందని, అందరూ అదే పద్ధతి పాటించాలని ఉత్తర్వులు జారీ చేశాడు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్నది ఈ గ్రెగేరియన్ క్యాలెండర్‌నే. పోప్ గ్రెగరి రూపొందించిన ఈ గ్రెగేరియన్ క్యాలెండర్‌ని జూలియస్ సీజర్ మార్పులు చేసి క్రమబద్ధం చేశాడు. అలా మొదలై ఫ్రాన్స్, ఇటలీ, పోర్చుగీస్, స్పెయిన్, జర్మనీ, ఇంగ్లాండ్, జపాన్, చైనా, బల్గేరియా, రష్యాలలో వరుసగా నూతన సంవత్సరం జనవరి 1న జరుపుకోవటం ప్రారంభించారు. 17, 18 శతాబ్దాల్లో బ్రిటిష్ వారు తమ ఆధీనంలో ఉన్న అన్ని దేశాలలో ఈ క్యాలెండర్‌ని అమలులోకి తీసుకురావడం జరిగింది. ఆ కాలంలో భారతదేశం కూడా వారి ఆధీనంలో ఉండటం కారణంగా వారి కొత్త సంవత్సరం మనం కూడా జరుపుకోవడం మొదలైంది. గ్రెగేరియన్ క్యాలెండర్‌లో ఎన్నో లోపాలు ఉన్నాయని నానాజాతి సమితి నివేదికలు ఇచ్చినా, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాత పండితులు తప్పు పట్టినా క్రైస్తవ సమాజం దీనిని పక్కన పెట్టేసింది. ప్రపంచీకరణ నేపథ్యంలో అన్నీ దేశాల వారు ఆంగ్ల సంవత్సరాదిని జనవరి 1 నుంచే ప్రారంభించడం మొదలైంది. ప్రపంచ వ్యాప్తంగా నూతన సంవత్సరం ఒకే నెలలో, ఒకే తేదీన వస్తే బాగుంటుందని భావించి రూపొందించినా మన భారత దేశంలో నూతన సంవత్సరాన్ని చైత్ర మాసంలో జరుపుకోవటం ఆనవాయితిగా వస్తోంది. భారతీయ క్యాలెండర్ ఋషులచే తయారు చేయబడింది. ఆర్యభట్ట, భాస్కరాచార్య వంటి మహా శాస్త్రజ్ఞులచే పరిశోధించబడింది. కొన్ని సంవత్సరాల తరువాత ఏ సంవత్సరంలో, ఏ నెలలో, ఏ రోజున, ఏ గ్రహణం వస్తుందో, వారం, వర్జంతో సహా చెప్పగలిగేలా శోధించబడింది. ప్రకృతికి అనుగుణంగా వసంత ఋతువు, చైత్ర, శుక్ల, పాడ్యమి ఉగాదిగా, కొన్ని ప్రాంతాల్లో వసంత ఋతువు మేష రాశిలో సూర్యుడు ప్రకాశించే రోజు ఉగాదిగా జరుపుకుంటున్నారు.

ఈ విధంగా మన దేశంలో ప్రాంతాల వారిగా 8 విధాలుగా నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా జరుపుకుంటున్నాం. మన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటకలోని వారు చైత్ర మాసంలో వచ్చే శుక్ల పాడ్యమిని నూతన తెలుగు సంవత్సరం ఉగాదిగా, తమిళనాడు వారు ఏప్రిల్ మధ్యలో పుత్తండును, కేరళ వారు మే నెలలో వచ్చే మొదటి రోజును విషుగా, గుజరాత్ వారు దీపావళి మరుసటి రోజు బెస్తువారాస్‌గా, పంజాబ్ వారు వైశా ఖీ అనే పండుగను, మహారాష్ట్ర వారు గుడిపడువాగా, అస్సాం వారు రొంగాలి బిహుగా, బెంగాల్ వారు పహేల్ బైసాబ్‌ను ఇలా వివిధ ప్రాంతాల్లో, వివిధ నెలల్లో వారి సంప్రదాయాల ప్రకారం నూతన సంవత్సరాన్ని జరుపుకుంటారు. ఇన్ని భిన్న సంప్రదాయాలు ఉన్నప్పటికీ నూతన సంవత్సరం వేడుకలు కాలగమనం ఆధారంగా సమయాలలో కొద్దిపాటి మార్పులతో వైభవంగా జరుగుతూనే ఉన్నాయి. ఇవి ఫసిఫిక్ ఐలాండ్ టోంగాతో ప్రారంభమయి న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, జపాన్, సౌత్ కొరియా, చైనా, ఫిలెప్పైన్స్, ఇండోనేషియా, మయన్మార్, బంగ్లాదేశ్, నేపాల్, ఇండియా, శ్రీలంక, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, అజబైజాన్, ఇరాన్, మాస్కో, రష్యా, గ్రీస్, జర్మనీ, యునైటెడ్ కింగ్‌డం, బ్రెజిల్, అర్జెంటీన, పరాగ్వే, కెనడ, అలాస్కా, ఇలా వరుసగా వెళ్లి చివరగా నూతన సంవత్సరం ప్రారంభం యునైటెడ్ స్టేట్స్‌లోని చిన్న ద్వీపాలలో ముగుస్తుంది. బాణాసంచాలతో, రంగురంగుల విద్యుద్దీపాల వెలుగులు, కేరింతలు, ఆనంద నృత్యాల నడుమ అందరూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. ఒకప్పుడు గ్రీటింగ్ కార్డులు ఇచ్చిపుచ్చుకోడం విరివిగా ఉన్నా ప్రస్తుతం సెల్ ఫోన్‌లలో మెసేజ్‌లు పంపుకోవడం ఎక్కువైపోయింది. ఈ నూతన సంవత్సరం విషయంలో భిన్నాభిప్రాయాలున్నా ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ దేశాల్లో జనవరి 1ని నూతన సంవత్సరంగా జరుపుకోవటం, మన అందరం ఈ ఆనందాన్ని పంచుకుంటూ జరుపుకోవటం తప్పు కాదనిపిస్తుంది. ఎవరి సంస్కృతి సంప్రదాయాలు వారివైనా క్రొత్తదనాన్ని, ఆశలను, ఆకాంక్షలను తనతో పాటు తీసుకువచ్చే నూతన సంవత్సరం జనవరి 1 సంబరాలు జరుగుతూనే ఉన్నాయి. బిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన భారత దేశంలో అన్ని సంస్కృతి సంప్రదాయాలు విలువనిస్తున్నాం. ఈ నూతన సంవత్సరం మనందరి జీవితాల్లో సౌఖ్యాన్ని, సంతోషాన్ని, విజయాన్ని తీసుకురావాలని ఆకాంక్షిద్దాం. **- మల్లాది రామలక్ష్మి**





ముత్యాల ముగ్గులు






జాస్తి భాగ్యలక్ష్మి
జయపురం,
బంటుమిల్లి,
కృష్ణాజిల్లా,
ఆంధ్రప్రదేశ్

24 చుక్కలు
24 వరుసలు





చాపాకు ఇందుసాయి
చాంపియన్ స్కూల్
సూళ్లూరుపేట
నెల్లూరుజిల్లా

13 చుక్కలు
13 వరుసలు
సరిచుక్క





యర్ర లక్ష్మి
పురంధరపురం
బుచ్చిరెడ్డిపాళెలం
నెల్లూరుజిల్లా

14 చుక్కలు
2 వరుసలు
2 వరకు
సరిచుక్కల





ఎం.ధనలక్ష్మి,
కె. హెచ్. బి. కాలని
నెల్లూరు

16 చుక్కలు
4 వరుసలు
4 వచ్చేవరకు
సరిచుక్క

వివిధ దేశాల్లో న్యూఇయర్

కొత్త సంవత్సరంలో చాలా దేశాల్లో వివిధ ఆచారాలు పాటిస్తారు. వాటిలో కొన్ని...

◆ జపనీయులు న్యూఇయర్ రోజున పైన్ చెట్ల కొమ్మలతో, వెదురుకర్రలతో ఇంటిని అలంకరిస్తారు.

◆ వేల్స్‌లో నూతన సంవత్సరాన్ని సూచిస్తూ చర్చి తొలిగంట మోగగానే ఇంటి వెనుక తలుపును తెరుస్తారు. 12వ గంట మోగిన వెంటనే ముందు తలుపులు తెరుస్తారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి, కొత్త సంవత్సరాన్ని ఇలా ఆహ్వానిస్తారు.



◆ ఇంగ్లాండ్‌లో కొత్త సంవత్సరం రోజు బహుమ తులతో అతిథి ఇంటికి రావడాన్ని శుభసూచకంగా భావిస్తారు.

◆ చైనీయులు నూతన సంవత్సరం రోజు ఎర్రని దుస్తులు ధరిస్తారు. పిల్లలకు పెద్దవారు కొత్తనోట్లు ఎర్రని కవర్‌లో పెట్టి బహుమతిగా అందిస్తారు.

◆ పారిస్‌లో కొత్త సంవత్సరం సంబరాలు మిన్నంటుతాయి. ఉత్సవాలు, ఊరేగింపులు 31 నుంచి మొదలై 1వ తేదీ కల్లా ఈఫిల్ టవర్‌ను చేరుకుంటాయి. ఆకాశం వెలిగినట్టు కాలే బాణా సంచాల మధ్య న్యూ ఇయర్ ఈవ్ అత్యంత ఘనంగా జరుగుతుంది. ఇంకా అనేక ప్రాంతాల్లో రకరకాల ఆచారాలు కొనసాగుతుంటాయి.



మరిన్ని సినిమా వార్తలకు
www.vaartha.com
క్లిక్ చేయండి





'అందరి సినిమాలు బాగా ఆడాలి'

విక్టరీ వెంకటేష్, మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ హీరోలుగా తమన్నా , మెహరీన్ హీరోయిన్లుగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు నిర్మాణంలో రూపొందుతున్నచిత్రం ఎఫ్2.. అనిల్ రావిపూడి దర్శకుడు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12న సినిమా రిలీజ్‌కాబోతోంది. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన పాటలను వైజాగ్ ఆర్‌కె బీచ్‌లో లోజరిగిన విశాఖ ఉత్సవంలో విడుదల చేశారు. ఆడియో సిడిలను ఎపి మంత్రి గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు.. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు. సినీపరిశ్రమ వైజాగ్‌కు తరలి రావాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.. విశాఖ ఉత్సవంలో చివరిరోజున ఎఫ్2 పాటలను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ మాట్లాడుతూ వైజాగ్ తనకు చాలా క్లోజ్ అని తను యాక్టింగ్ ఇక్కడ సత్యానంద్‌గారి దగ్గరే నేర్చు కున్నానని అన్నారు. దేవిశ్రీ ప్రసాద్‌తో తొలిసారి పనిచేశానని, తనతో త్వరలోనే సినిమా చేయాలను కుంటు న్నానని అన్నారు. మంచి పాటలు అందించారన్నారు.. విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ, తన తొలి చిత్రం కలియుగ పాండవులు నుంచి చాలా సినిమాలు వైజాగ్‌లో చేశామన్నారు.. వైజాగ్‌ఉత్సవాల్లో సినిమాపాటలను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. జనవరి 12న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు.. అందరి సినిమాలు బాగా ఆడాలని, తెలుగు ఇండస్ట్రీ బాగుండాలనిఅన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ఇపుడుమళ్లీ 2019లో మూడు సినిమాలు విడుదలవుతున్నాయని, ఈ మూడుసినిమాలు పెద్దహిట్‌అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.. మా బ్యానర్‌లో మరో సూపర్‌హిట్ రాబోతోందని అన్నారు.. దానికి తగ్గట్టు ఇద్దరుహీరోలు, మంచి హీరోయిన్లు, ఇతర టెక్నీషియన్లు బాగా కుదిరారని అన్నారు.. ఈచిత్రం పక్కాఫ్యామిలీ సినిమా అని ఫ్యామిలీఅంతా రెండున్నర గంటలసేపు నవ్వుతూ ఉంటారన్నారు. కార్యక్రమంలో పాటల రచయిత కాసర్ల శ్యామ్, పాటల రచయిత శ్రీమణి, బాలాజీ, డైరెక్టర్ అనిల్ రావిపూడి, దేవిశ్రీ ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.



సూపర్‌స్టార్..'మహర్షి'


సూపర్‌స్టార్ మహేష్‌హీరోగా సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతి మూవీస్, పివిపి సినిమా పతాకాలపై రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'మహర్షి'.,. మహేష్‌కు ఇది 25వ చిత్రం కావటం విశేషం.. ఈచిత్రానిన చాలా పెద్దస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన సెకండ్ లుక్‌నునూతన సంవత్సర కానుకగా డిసెంబర్ 31న సాయంత్రం 6.03 గంటలకు విడుదల చేశారు.. ఈచిత్రం షూటింగ్ భారీ ఎత్తున జరుగుతోంది.. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో షెడ్యూల్ పూర్తయింది.. జనవరి రెండో వారం నుంచి మార్చి వరకు జరిగే షెడ్యూల్‌తో టోటల్‌గా షూటింగ్ పూర్తవుతుంది.. సమ్మర్ స్పెషల్‌గా ఏప్రిల్‌లో ప్రపంచ వ్యాప్తంగా చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలుచేస్తున్నారు.. సూపర్‌స్టార్ సరసన పూజాహెగ్డే కథానాయికగా నటిస్తోంది.. కామెడీ కింగ్ , హీరో అల్లరి నరేష్ ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. భారీ తారాగణం నటిస్తున్న ఈ మహర్షి చిత్రం హైటెక్నికల్ వాల్యూస్‌తో రూపొందు తోంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సూపర్‌మూవీకి మోహనన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

పెళ్లి సమయం ఇంకా రాలేదు..

కీర్తి సురేష్‌ను ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి ప్రశ్నించిన సమయంలో ఇపుడుతనకు పెళ్లి ఆలోచన లేదనిచెప్పింది.. ప్రేమ పెళ్లా లేదంటే పెద్దలు కుదర్చిన పెళ్లా అనే విషయంలో తను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పేర్కొంది.. పెళ్లి చేసుకునే సమయం తనకు ఇంకా రాలేదని చెప్పింది.. అయితే ఎలాంటి వారిని పెళ్లిచేసుకోవాలని అనుకుంటున్నారని ప్రశ్నించగా... సమాధానం ఠక్కునచెపిపంది.. తమిళ స్టార్ హీరోలు విజయ్, విక్రమ్‌ల మాదరిగా ఉండే కుర్రాడిని పెళ్లి చేసుకో వాలను కుంటున్నట్టుగా చెప్పింది.. ఈ ఇద్దరి స్టైల్ స్టైల్ బాడీ లాంగ్వేజ్ తనకు బాగా నచ్చుతాయని చెప్పుకొచ్చింది.

త్రివిక్రమ్, బన్నీ కాంబినేషన్‌లో...

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ మాటల మాంత్రికుడు సుప్రసిద్ద సినీ దర్శకుడు త్రివిక్రమ్ ల కాంబినేషన్‌లో మరో చిత్రం రూపుదిద్దుకుంటోందని సన్నద్ధమవుతోంది.. హీరోగా అల్లు అర్జున్‌కు ఇది 19వ చిత్రం, కాగా వీరిద్దరి కాంబినేషన్‌లోమూడవ చిత్రం. జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి చిత్రాల విజయాల నేప థ్యంలోముచ్చటగామూడోసారి తెరకెక్కనున్న ఈచిత్రంపై ఇటు పరిశ్రమలోనూ, అటుప్రేక్షకుల్లోనూ అంచనాలు ఉన్నత స్థాయిలో ఉన్నాయి.. వీటిని నిజం చేసే దిశగా సుప్రసిద్ధ చలనచిత్ర నిర్మాణ సంస్థలు హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ అధినేతలు అల్లు అరవింద్, ఎస్. రాధాకృష్ణ (చినబాబు) సంయుక్తంగా ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం పూర్వ నిర్మాణ కార్యక్రమాలు పూర్తయ్యాయి.. చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలోనే మరో ప్రకటనలో అధికారికంగా తెలియజేయ నున్నారు.. ఈనెల లోనే ఈచిత్రం ప్రారంభమవు తుందని, అందరికీ 2019 నూతన సంవత్సర శుభాకాంక్షలను చిత్ర నిర్మాతలు అల్లు అరవింద్, ఎస్.రాధాకృష్ణ(చినబాబు) తెలిపారు.



'బ్లఫ్‌మాస్టర్' సక్సెస్ మీట్

శ్రీదేవి మూవీస్ సంస్థ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సమర్పణలో, అభిషేక్ ఫిలిమ్స్ అధినేత రమేష్‌పిళ్లై నిర్మాతగా తమిళంలోఘన విజయంసాదించిన చతురంగ వైట్టైనీ ఆధారంగా చేసుకునిగోపీ గణేష్ పట్టాభి దర్శకత్వంలో తెలుగులోరూపొందిన చిత్రం బ్లఫ్‌మాస్టర్ , జ్యోతిలక్ష్మి, ఘాజీ చిత్రాల ఫేం సత్యదేవ్ హీరోగా నటించారు. నందితాశ్వేత ఈచిత్రంలో కథానాయిక.. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను సోమవారం ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించారు. మారుతి మాట్లాడుతూ, గోపీగణేష్ తనకు ఎప్పటినుంచో తెలుసునని ,సినిమాను బాగా తీశాడని అన్నారు. సత్యదేవ్ నుచూస్తూ జెన్యూన్ ఆర్టిస్టును చూసి నంత ఫీలింగ్ కలుగు తోంద న్నారు., తనపాత్రకు పూర్తి న్యాయం చేశాడని అన్నారు. తెలుగు ప్రేక్ష కులుమెచ్చేలా తీశారన్నారు.ప్రతి పాత్రకు డిలైటింగ్‌గా పనిచేశా రన్నారు.. ఇలాంటి చిన్న సినిమాలను ఆదరిస్తే వీళ్ల దగ్గర నుంచి మరిన్ని మంచి సినిమాలు వస్తాయనానరు. వీళ్ల కష్టానికి మనం ఇచ్చే ఎనర్జీ థియేటర్‌కు వెళ్లి సినిమా చూడటమే అన్నారు. శివలెంక మాట్లాడుతూ, తమిళ సినిమాను చూడగానే తెలుగులో రీమేక్ చేయాలనుకున్నా నని తెలిపారు. రైట్స్‌కోసం త్రీవంగా ప్రయత్నించాక రమేష్ పిళ్లే దగ్గర ఉన్నాయని తెలిసిందని, అందరం కలిసి చేద్దామని అన్నారన్నారు.




సస్పెన్స్ థ్రిల్లర్ 'మిరాకిల్'

హరిగిల్స్‌హీరోగా సుమన్ రాణా హీరోయిన్‌గా వామనచలన చిత్రస్టూడియోస్, చిగాస్ బ్రాడ్ కాస్టింగ్ కంపెనీ బ్యానర్లపై రుద్రపట్ల వేణుగోపాల్ దర్శకత్వంలో హరి , విష్ణు నిర్మిస్తున్న చిత్రం మిరాకిల్.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున న్న ఈచిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈచిత్రం పోస్టర్ లాంచ్‌ను మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించారు. హీరో హరి గిల్స్, హీరోయిన్ సుమన్ రాణా, దర్శకుడు రుద్రపట్ల వేణుగోపాల్ , ప్రముక నటులు విజయ్ కుమార్, జీవా,సందీప్ భరద్వాజ్, సంగీత దర్శకుడు జయకుమార్, కెమెరామెన్ వేణు మురళీధర్, కోప్రొడ్యూసర్ సివిఆర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు..హీరో హరిగిల్స్ మాట్లాడుతూ, వేణుగోపాల్ చెప్పిన స్టోరీ చాలా బాగా నచ్చిందని, హీరోగా నా తొలిచిత్రం.,..నాలుగు భాషల్లో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారన్నారు. కచ్చితంగా మిరాకిల్ అవుతుందన్నారు.



జెర్సీ ధరించిన నాచురల్ స్టార్

నాచురల్‌స్టార్ నాని ప్రస్తుతం గౌతమ తిన్ననూరి దర్శకత్వంలో జెర్సీ అనే స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నసంగతి తెలిసిందే.. న్యూఇయర్ సందర్భంగా ఫిలిం మేకర్స్ జెర్సీ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ప్రేక్షకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో నాని వైట్ అండ్ వైట్ స్పోర్ట్స్ డ్రెస్‌లో తన టీమ్ మెంబర్స్‌తో కలిసి కూర్చున్నారు.. బ్యాక్‌గ్రౌండ్‌లో ఇద్దరు టీం మేట్స్ నిలబడి ఉన్నారు.. రెగ్యు లర్‌గా కంటే కాస్త ఎక్కువగా పెరిగిన గడ్డ, దువ్వకుండా కొంచెం రఫ్‌గా వదిలేసినహెయిర్ స్టైల్‌లో నిజంగాక్రికెటర్‌గా మారిపోయాడు.. ఒక బ్యాటన్‌ను తన కాలికి అన్చి నిలబెట్టాడు. నాని చూపులు ఇంటెన్స్‌గా ఉన్నాయి.. ఈ మూవీలో నాని సరసన కన్నడ బ్యూటీ శ్రద్ధశ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అనిరుధ్ రవిచందర్ ఈసిని మాకు సంగీతం అందిస్తునానరు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు..




నేటితరం ప్రేమకథ

ఓం శ్రీ చక్ర క్రియేషన్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం1గా రూపొందు తున్న చిత్రం 4 లెటర్స్.. ఈశ్వర్, బువ చక్రవర్తి, అంకిత మహారాణా హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న చిత్రం 4లెటర్స్.. ఈచిత్రాన్ని ఆర్.రఘురాజ్ దర్శకత్వంలో దొమ్మరాజు హేమల, దొమ్మరాజు ఉదయ్ కుమార్ నిర్మిస్తు న్నారు.. ప్రస్తుతం చిత్రీకరణ పూర్తిచేసుకునన ఈచిత్రం నిర్మాణానంతర కార్య క్రమాలను జరుపుకుం టోంది.. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. మాబ్యానర్‌లో నిర్మిస్తున్న తొలిచిత్రం అన్నారు. ఈచిత్రం ద్వారా ఈశ్వర్‌ను హీరోగా పరిచయం చేయటం ఆనందంగా ఉందన్నారు. చాలా చక్కగా నటించాడని అన్నారు. సత్యానంద్‌గారి వద్ద శిక్షణ తీసుకున్నఈశ్వర్.. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్ చేశాడన్నారు. రేపు థియేటర్‌లో సినిమాచూస్తే కొత్త హీరోలా కాకుండా అనుభవం ఉన్నహీరో సినిమాచేసినట్టుగా నటించాడని అనుకుంటామన్నారు.. బ్యూటిఫుల్, క్యూట్ లవ్‌స్టోరీలను తెరకెక్కించి అందరి మన్ననలు పొందిన దర్శకుడు రఘురాజ్‌గారు మా చిత్రానిన తెరకెక్కిస్తున్నారని అన్నారు. కన్నడ, తెలుగు చిత్రాలకు దర్శకత్వం వహిస్తూ బిజీగా మారిన ఆయనచాలా గ్యాప్ తర్వాత తెలుగులో చేస్తున్న చిత్రమన్నారు.. చిత్రీకరణ అంతా పూర్తిచేశామని, సీనియర్ ప్రొడక్షన కంట్రోలర్ సి.భాస్కరరాజు గారి సహకారం, ఈచిత్రం నిర్మాణంలో మరువలేనిదని అన్నారు. ఆయనకు కృతజ్ఞతలు అని తెలిపారు. త్వరలోనే పాటలు, సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.. దర్శకుడు రఘురాజ్ మాట్లాడుతూ, కలుసుకోవాలని తర్వాత కన్నడ, తమిళ సినిమాల్లో బిజీగామారిపోయానని, చాలా గ్యాప్ తర్వాత తెలుగులో తాను డైరెక్టుచేసిన చిత్రమన్నారు. నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా సినిమాను తెరకెక్కించామన్నారు. ఒక రకంగా చెప్పాలంటే 4 లెటర్స్ నేటితరం ప్రేమకథాచిత్రమన్నారు.




భగవాన్



9 స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో కెవై శేఖర్‌బాబు, టి.నిరంజన్‌గౌడ్, సమర్పణలో నూతన దర్శకుడు చందు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'భగవాన్'.. రాజీవ్,శృతి జంటగా నటిస్తున్నారు. ఆశిష్ విద్యార్థి ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.. మాస్ యాక్షన్‌తో కూడిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈనెల 4న విడుదల సందర్భంగా నిర్మాత సాయి వెంకట్ మీడియాతో మాట్లాడారు. నిర్మాతలు సినిమా తీయటం కాదు విడుదల చేయటం కూడ గొప్ప విషయం అన్నారు.. నిర్మాతల్లో ఒకరైన రాజు సందీప్ మాట్లాడుతూ, ఇది మాస్ సినిమా అయినా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు.. హీరో రాజీవ్ మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించే అవకాశం కల్పించిన దర్శక, నిర్మాతలకు కృతజ్ఞుతలు అన్నారు. కార్యక్రమంలో నైజాం డిస్ట్రిబ్యూటర్ సత్యనారాయణ, సంగకుమార్, సయ్యద్ మహ్మద్ ఆలీ దంపతులు పాల్గొన్నారు.

బెంగాలీ దిగ్గజం కన్నుమూత




ప్రముఖ బెంగాలీ దర్శకుడు మృణాల్‌సేన్ (95) కన్ను మూశారు.. ఆదివారంఉదయం తన నివాసంలో ఆయనతుది శ్వాస విడిచారు.. వయో భారం కారణంగా తలెత్తిన ఆరోగ్య సమస్యలతో ఆయన మృతిచెందారని కుటుం బీకులు తెలిపారు. 1923 మే 14న బంగ్లాదేశ్‌లోని ఫరీదా పూర్‌లో ఆయన జన్మించారు..1955లో దర్శ కుడిగా సినీ రంగ ప్రవేశం చేశారు.. 'భువన్ షోమ్', 'మృగయా' వంటి సృజనాత్మక చిత్రాలను తెర కెక్కించిన మృణాల్ పలుజాతీయ అవార్డులు వరించారు. 1983 లో 'పద్మభూషణ్', 2005లో ప్రతిష్టాత్మక దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డులు ఆయన్ని వరించాయి.. ప్రపంచసినిమా స్థాయికి బెంగాలీ సినిమాను తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కింది. ఆయన మృతితో బెంగాలీ చిత్రపరిశ్రమలో విషాదం అలముకుంది.







యాత్ర




వార్త, విజయవాడ, మంగళవారం 1 జనవరి 2019

ఆనందం కోసం పదండి భూటాన్!

ప్రపంచంలో ప్రజలు ఆనందంగా ఉన్న దేశాలను లెక్కపెడితే వాటిలో భూటాన్ ఎనిమిదో స్థానంలో ఉంటుంది. ఆసియా దేశాల్లో ప్రజలు ఆనందంగా జీవిస్తోంది ఈ దేశంలోనేని బిజినెస్ వీక్ కొన్నేళ్ల కిందట నిర్వహించిన అధ్యయనం ద్వారా తేల్చింది. మూడువైపులా భారత్, ఓ వైపు చైనా మధ్యలో ఉన్నదే భూటాన్. ఇక్కడి ప్రజల్లో ఎక్కవ శాతం ఆచరించేది బౌద్ధమతాన్ని, హిందూ మతం రెండో స్థానంలో ఉంది. 38,394 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో సుమారు ఎనిమిది లక్షల జనాభా గల ఈ చిన్ని దేశం పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తోంది.

భూటాన్ వెళ్లి రావాలనుకుంటే..

ముంబై నుంచి బాగ్ డోగ్రా విమానాశ్రయానికి చేరుకుని నేరుగా భూటాన్ సరిహద్దు జైగాన్‌కు టాక్సీలో వెళ్లవచ్చు. ఇమిగ్రేషన్ తనిఖీలు పూర్తి చేసుకున్న అనంతరం రాజధాని థింపూకు చేరుకుంటే పర్యటన ప్రారంభించవచ్చు. భూటాన్ కరెన్సీ భారతీయ కరెన్సీతో సమానం. భూటాన్ రాజధాని థింపూ చిన్న పట్టణాన్ని తలపిస్తుంది. ప్రపంచంలో ట్రాఫిక్ లైట్లు అంటూ లేని ఏకైక రాజధాని ఇదే. మెమోరియల్ చోర్టెన్ అనే స్థూపాన్ని రాజు జిగ్మే డోర్జి వాంగ్ చుక్ 1974లో నిర్మించారు. దీన్ని పర్యాటకులు తప్పక దర్శించాలి. నేషనల్ లైబ్రరీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ జోరిగ్ చూసమ్, జానపద వారసత్వాన్ని తెలిపే మ్యూజియం, నేషనల్ టెక్స్‌టైల్ మ్యూజియం, వీకెండ్ మార్కెట్, క్రాఫ్ట్‌బజార్, బుద్ధ పాయింట్ తదితర సందర్శక ప్రాంతాలు థింపూలో ఉన్నాయి.



టైగర్ నెస్ట్ పారోవ్యాలీ పక్కనే కొండ అంచుభాగంలో మూడువేల మీటర్ల ఎత్తులో ఉన్న ఈ మందిరం పర్యాటకుల స్వర్గధామం. ఎనిమిదో శతాబ్ద కాలంలో దీన్ని నిర్మించారు. రెండో బుద్ధుడిగా పేర్కొనే గురు పద్మసంభవుడు ఇక్కడే ధ్యానం చేసినట్లు చెబుతారు. ఇక్కడి నుండే బౌద్ధమతం భూటాన్‌లోకి అడుగుపెట్టినట్లు భావిస్తారు. బౌద్ధులకు ఇది పవిత్ర ప్రదేశం. బారత రెబెల్స్‌తో పోరాటం సందర్భంగా ప్రాణాలు కోల్పోయినా భూటాన్ సైనికుల సా మ్మరకార్థం నిర్మించిందే డోకులాపాస్. 108 స్తూపాలతో ఉంటుంది.

గ్యాంగ్ టే సముద్ర మట్టానికి 2900 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పర్వత ప్రాంతానికి అడవులు, నదులను దాటుకుని చేరుకోవాలి. ప్రకృతి సహజ సిద్ధ అందాలతో పర్యాటకలను అలరిస్తోంది.

తాషింగో డిజాంగ్ రాయల్ భూటాన్ ప్రభుత్వ కేంద్రం అందమైన వనాల మధ్య ఉన్న దీన్ని మొదట 1952లో నిర్మించగా.. 1964లో పునర్‌నిర్మాణం జరిగింది.

పునఖ డిజాంగ్

రాజధాని థింపూ నుంచి మూడు గంటలలో ఇక్కడికి చేరుకోవచ్చు. పునఖ డిజాంగ్‌ని ఆనంద మందిరంగా పేర్కొంటారు. థింపూ రాజధాని అవక ముందు వరకు ఇదే రాజధానిగా కొనసాగింది.

జూరి డిజాంగ్ హైక్

నాలుగు వైపులా కొండలు.. మధ్యలో లోయ. పచ్చటి చెట్లతో అలరారుతూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఊటీ వంటి పట్టణంగా దీన్ని పేర్కొనవచ్చు. బుద్ధుడు ధ్యానం కోసం వచ్చిన ఒక గుహ కూడా ఇక్కడ ఉన్నట్లు చెబుతారు. తప్పక చూడాల్సిన ప్రదేశం ఇది. జిగ్మే డోర్జే వాంగ్ చుక్ నేషనల్ పార్క్‌లోని రుఖ అనే చిన్న గ్రామం ఉంటుంది. తాడుతో ఏర్పాటు చేసిన వంతెన ద్వారా దీన్ని చేరుకోవాల్సి ఉంటుంది. 20 ఇళ్లు మాత్రమే ఇక్కడ ఉన్నాయి.

భూటాన్‌లోని ఏకైక అంతర్జాతీయ విమానాశ్రయం ఇక్కడే ఉన్నది.

ప్రపంచంలో అత్యంత క్లిష్టమైన వాణిజ్య విమానాశ్రయం ఇదేనంటారు. 5,500 ఎత్తులో హిమాలయ పర్వత శిఖరాలను దాటుకుని ఇక్కడి విమానాశ్రయంలో ఉన్న ఏకైక రన్ వే విమానాన్ని ల్యాండ్ చేయడం అంత సులభమైన విషయం కాదు. ఇదో లోయ ప్రాంతం. ఇక్కడికి కేవలం పది కిలోమీటర్ల దూరంలోనే టైగర్స్ నెస్ట్ ఉంది. ప్రతి ఏడు 30 వేల మంది ఈ విమానాశ్రయానికి వస్తుంటారు. ఇది కాక ఆ దేశంలో మరో మూడు స్థానిక విమానాశ్రయాలు ఉన్నాయి.



రంగు రంగుల సరస్సులు

లద్దాఖ్ ప్రపంచంలోకెల్లా ఎత్తైన నివాసిత ప్రాంతం. అంతేకాదు రంగులు మారే సరస్సు, పాలపుంత ఆకాశమూ, అయస్కాంత కొండ, రెండు మూపురాల ఒంటెలూ ఇలా ఎన్నో సహజ వింతలకీ అందాలకీ సాహస యాత్రలకి నిలయం. అంతేకాదు భారతీయ ఆధ్యాత్మికతకి ప్రతీకగా నిలిచే హిమాలయ పర్వతాలకీ, ప్రాచీన నాగరికతకి కారణమన సింధునదికి అలవాలం. జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ఉన్న లద్దాఖ్‌లోని లేహ్ సముద్రమట్టానికి 11,500 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఇక్కడ గాలిలో ఆక్సిజన్ తక్కువ. నైట్రోజన్ ఎక్కువ. దానివల్ల శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది కలుగుతుంది. ఇందుకోసం ఎక్కువ సార్లు నీళ్లూ, ఫ్రూట్ జూస్ తాగాలి. నోరు పొడారిపోకుండా ఉండేలా లవంగం, పిప్పరమెంట్లు చప్పరించడం చేస్తే శ్వాస సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. లేహ్‌లో సూర్యోదయం అయిదుగంటలకే. చీకటిపడేది రాత్రి ఎనిమిది తరువాత. అక్కడ జనసాంద్రత చాలా తక్కువ. వీరి జీవనోపాధి కేవలం పర్యాటకం మాత్రమే. ఇక్కడ అత్యధికులు టిబెటన్ బౌద్ధులే. సింధునది మానస సరోవరంలో పుట్టి,




దాదాపు 2400 కిలోమీటర్ల పొడవుతో టిబెట్, లద్దాఖ్, పాకిస్తాన్‌లలో ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తుంది. సింధునది జంస్కర్ నది కలిసే సంగమ ప్రదేశంలో సింధు నది నీలం రంగులో, జంస్కర్ నది మట్టిరంగులో కనిపిస్తుంది. అక్కడి నుండి సింధునది పాకిస్తాన్ వైపు ప్రవహిస్తుంది. ఈ సంగమం ప్రపంచంలోనే అతి ఎత్తైనది. జంస్కర్‌లోయలో మొరిరి అనే సరోవరం దగ్గరున్న కర్జోక్ ప్రాంతం పచ్చదనంతో కళకళలాడుతుంటుంది. ప్రపంచంలోకెల్లా ఎత్తైన వ్యవసాయ క్షేత్రం ఇదే. అయస్కాంత పర్వతం లేహ్ నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది సముద్ర మట్టానికి 14వేల అడుగుల ఎత్తులు ఉంటుంది. లేహ్ నుండి 130 కిలోమీటర్ల దూరంలో ప్రపంచంలోనే ఎత్తైన పాంగోంగ్ ఉప్పునీటి సరస్సు ఉంటుంది. సముద్రమట్టానికి 14 వేల అడుగుల ఎత్తులో ఉన్న ఈ సరస్సులో 60 శాతం చైనా స్వాధీనంలో, 40 శాతం భారత్ ఆధీనంలో ఉంది. ఆకాశంలో సూర్యగమనాన్ని బట్టి రోజంతా రంగులు మారుతూ సందర్శకుల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తుందీ సరస్సు. ఉదయం వేళలో ముదురు నీలిరంగులో ఉండే నీళ్లు మధ్యాహ్నానికి ఆకుపచ్చరంగులో, సాయంత్రానికి పసుపూ, ఎరుపూ కలగలిసినట్లుగా ఉంటాయి.


హిమాయాల్లోని మరో అద్భుత ప్రదేశమైన ఖార్దుంగ్‌లా. ఇది ప్రపంచంలోనే ఎత్తైన రోడ్డుమార్గం. సముద్రమట్టానికి 18,500 అడుగుల ఎత్తులో ఉన్న రోడ్డు మానససరోవరానికన్నా మూడువేల అడుగుల ఎత్తులో ఉంది. లేహ్ నుంచి ఈ ప్రాంతానికి వెళుతుంటే మేఘాలు తాకుతున్నట్లుగా ఉంటుంద.ఇ ఈ ప్రాంతంలోని కొండల్నీ, ఆకాశాన్ని చూస్తుంటే అంతరిక్షంలోనో మరో గ్రహం మీదో ఉన్న అనుభూతి కలుగుతుంది. దీని తరువాత సుబ్రా వ్యాలీ వస్తుంది. ఈ ప్రాంతమంతా పచ్చని చెట్లతో కళకళలాడుతూ ఉంటుంది. బాక్ట్రియన్ ఒంటెలుగా పిలిచే రెండు మూపురాల ఒంటెలు ఉన్నాయక్కడ. లేహ్ ప్యాలెస్ చారిత్రక స్థలలు ఉన్నాయి.



కనువిందుకు కచ్ అందాలు

దేశంలోనే అతి పెద్ద జిల్లా గుజరాత్‌లోని కచ్. కుట్లు, అల్లికల్లో కళ్లు చెదిరే నైపుణ్యం అక్కడి మహిళల సొంతం. సృజనాత్మకతలో మగవాళ్లూ అంతే. కలపతో కళాత్మక వస్తువులను అలవోకగా చేస్తారు. ఇక్కడి ఎడారి సరస్సు వర్షరుతువులో సముద్ర జలాలతో కనువిందు చేస్తుంది. ఈ సరస్సు విస్తీర్ణం ఏడున్నరవేల కిలోమీటర్లకు పైగా ఉంటుంది. శరత్కాల వెన్నెలలో ఉప్పూరి, మంచు ఎడారిలా కనువిందు చేస్తుంది. ఆ అద్భుతానే వైట్‌రణ్ అంటారు. కచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతూ రణ్ ఉత్సవ్‌కు శ్రీకారం చుటి ్టంది అక్కడి ప్రభుత్వం. టెంట్ విలేజ్ నుంచి ఉప్పుటెడారి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రకరకాలైన ప్రయాణ సాధనాల ద్వారా పర్యాటకులు వైట్ రణ్‌కు చేరుకుంటారు. ఒంటెలపై వెళ్లేవారు వెళుతుంటారు. ఒంటెల బండిపై ఊరేగింపుగా కూడా వెళుతుంటారు. ఇంకొందరు టెంట్ విలేజ్ నుంచి మోటార్‌బైక్‌లపై చిత్రవిచిత్రమైన అలంకరణతో వెళుతుంటారు. ఓపెన్ టాప్ బస్సులో సాగే రణ్ సఫారీ మరచిపోలేని అనుభూతినిస్తుంది. ఓపెన్ టాప్ బస్సులో సాగే రణ్ సఫారీ మరిచిపోలేని అనుభూతినిస్తుంది.





శుక్లపక్షంలో చంద్రుడు పెరిగే కొద్దీ రణ్ ఉత్సవ్‌లో సందడి పెరుగుతుంది. పున్నమి రేయిలో లవణీసీమంతా లావణ్యభరితంగా మారిపోతుంది. ప్రకృతి ప్రసాదించిన మధురక్షణాలను కెమెరాల్లో బంధిస్తుంటారు యాత్రికులు. వైట్ రణ్‌ను ఆనుకొని సాహస క్రీడల వేదికలు ఉంటాయి. రాక్ క్లైంబింగ్, ర్యాపెలింగ్ వాల్, పెండలమ్ స్వింగ్, పారా సైలింగ్, బైకింగ్ వంటి క్రీడలు యువతకు కావాల్సినంత వినోదాన్ని పంచుతాయి. టెంట్ విలేజ్, ఉప్పుటెడారి మాత్రమే కాదు కచ్ సౌందర్యాన్ని కళ్లముందుంచే పర్యాటక కేంద్రాలెన్నో ఇక్కడికి సమీపంలో ఉన్నాయి. టెంట్ విలేజ్‌కు 140 కిలోమీటర్ల దూరంలోని మాండ్వి పట్టణంలో అరబిక్ కడలా అందాలు కట్టిపడేస్తాయి. ఇక్కడ చిన్న చిన్న నాటు పడవల నుంచి భారీ నౌకల వరకు తయారుచేస్తుంటారు. మాండ్వీకి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉండే విజయ విలాస్ ప్యాలెస్ చూడాల్సిన ప్రదేశం. ధోర్డోకు 30 కిలోమీటర్ల దూరంలో ఉండే గ్రామం లుదియా. హస్తకళలకు ఈ గ్రామం పెట్టింది పేరు. పాలరాతి గోపురాలతో సుందరంగా కనిపించే స్వామినారాయణ ఆలయం భుజ్ పట్టణంలో ఉంటుంది. టెంట్ విలేజ్‌కు ఈ ఆలయం 82 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.

పర్యాటక ప్రదేశంగా మయూరి పార్క్

మహబూబ్‌నగర్ జిల్లాకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలమూరు మయూరి పార్క్ చూడదగినది. ఈ ఉద్యానవనంలో చాలా సౌకర్యాలు ఉన్నాయి. అన్నింటికంటే జిప్‌లైన్ హైలైట్, అడ్వెంచర్‌జోన్ మరో అదనపు ఆకర్షణ. చిన్నా పెద్దా తేడా లేకుండా ఇక్కడికొచ్చే వారంతా స్కైసైక్లింగ్, పర్వతారోహణ చేసేందుకు ఉత్సాహం చూపుతారు.



నర్సరీగా ప్రారంభమైన మయూరి పార్క్ క్రమంగా అభివృద్ధి చెంది200 ఎకరాల రిజర్వ్ ఫారెస్టు పర్యాటక ప్రదేశంగా రూపు దిద్దుకుంది. విసిరేసి నట్లుండే కొంతలను కలుపుతూ జిప్‌లైన్లు ఏర్పాటు చేశారు. 25 ఫీట్ల ఎత్తులో గాలిలో తేలుతూ వెళ్లడం, 40 ఫీట్ల ఎత్తులో తీగలపై సైకిల్ తొక్కడం మరిచిపోలేని అనుభూతి. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నిపుణులు ఈ జిప్‌లైన్‌ను నిర్వహిస్తున్నారు. మయూరి పార్క్‌లో పిల్లలు ఆడుకునేందుకు చేసిన ఏర్పాట్లు ఆకట్టుకునేలా ఉంటాయి. రకరకాల పూలమొక్కలున్న పూలవనం అందరినీ కనువిందు చేస్తుంది. ఒక్కసారి లోపలికి వెళితే బయటకు రావడానికి మనసు ఒప్పదంటే అతిశయోక్తి కాదు. అంత బాగా మయూరి పార్క్ తీర్చిదిద్దారు.





2019లో రెండంకెల లాభాలకోసం

ఈ స్టాక్స్ బెటర్..!



న్యూఢిల్లీ, డిసెంబరు 31: 2018 సంవత్సరంలో పలు అస్థిరతలు చోటు చేసుకున్నా, బ్రోకరేజ్ సంస్థలు, ఎనలిస్టులు మాత్రం ఒక ఉత్తేజకర సంవత్సరంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే, దీర్ఘకాలిక పెట్టుబడుల కోసం తక్కువ విలువతో స్టాక్స్‌ను ఎంచుకోవడానికి ఈ సంవత్సరం ఉపయోగపడిందని వారు పేర్కొంటున్నారు. బిఎస్ఇ సెన్సెక్స్ ఈ సంవత్సరం మొత్తం మీద 6 శాతం పెరిగింది. అలాగే నిఫ్టీ కూడా మొత్తం మీద 3 శాతం గరిష్టానికి చేరింది. అయినకూడా మార్కెట్లు ముందడుగు వేయలేకపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100సూచీలు 16శాతం క్షీణించాయి. ఇక నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 30శాతం నష్టపోయింది కూడా ఈ సమయంలోనే. 2018 మధ్యలో మార్కెట్లలో తిరోగమన వీచికలు సంభవించినప్పటికీ, సంవత్సరం చివర్లో ఇవి సానుకూలంగా మారిపోయాయి. క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, రూపాయి డాలరుతో కాస్త పుంజు కోవడం వంటి కారణంగా సానుకూలంగా కనిపిస్తున్నాయి. కానీ 2019లో సార్వత్రిక ఎన్నికలు రానుండటంతో మార్కె ట్లు ఒడుదుడుకులకు లోనయ్యాయి. సుస్థిర ప్రభుత్వం ఏర్పడితేనే, మార్కెట్లు మళ్లీ వేగంగా పెరుగుతాయని ఎనలిస్టులు భావిస్తున్నారు. అయితే చాలా మంది ఎనలిస్టు లు, బ్రోకరేజ్ సంస్థలు, ఫండ్ మేనేజర్లు వచ్చే ఏడాది 2019లో పలు షేర్లు భారీ లాభాలను సాధించవచ్చని అంచనా వేస్తున్నారు. రానున్న సంవత్సరంలో మార్కెట్లు భారీగా పెరగడానికి పలు అంశాలు దోహదపడుతున్నాయని వారి అభిప్రాయం. దేశంలో పెరిగిన టాక్స్ ఆదాయం, సాపేక్షంగా స్థిరంగా కరెన్సీ మారకం, దేశీయ ఆదాయంలో పాక్షిక రికవరీలు వంటివి మార్కెట్లకు ఆరోగ్యకరమైన సంకేతాలను ఇస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల తర్వాత సెన్సెక్స్, 40,000 నుంచి 45,000పాయింట్లకు చేరుకో వచ్చని ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ ఎంజిల్ బ్రోకింగ్ భావిస్తుంది. కానీ ఎన్నికలకు ముందు మాత్రం ఇన్వెస్టర్లు వేచి చూసే ధోరణినే పాటించాలని ఎంజిల్ సంస్థ వివరించింది. ఏంజిల్, కార్వీ, మోతీలాల్ ఓస్వాల్ వంటి బ్రోకరేజ్ సంస్థల అంచనాల మేరకు ఈ కింది షేర్లు 2019లో 10నుంచి 85శాతం ప్రాఫిట్స్‌ను అందించనున్నాయని అంచనా వేస్తున్నారు. అవి: ఐసిఐసిఐ బ్యాంకు: కొనుగోలు రేటింగ్స్ ప్రస్తుత ధర రూ.361, టార్గెట్ ధర రూ.440, లాభాలు 21శాతం. అశోక్ లేలాండ్: కొనుగోలు రేటింగ్ 201, టార్గెట్ ధర రూ.150 లాభాలు 47శాతం. సన్‌టెక్ రియల్టీ: కొనుగోలు రేటింగ్స్, ప్రస్తుత ధర రూ.347, టార్గెట్ ధర497, లాభాలు 43. మేనన్ బేరింగ్స్: కొనుగోలు రేటింగ్స్: ప్రస్తుత ధర రూ.77.45, టార్గెట్ ధర రూ.120, లాభాలు 55శాతం. రిలాక్స్ ఫుట్‌వేర్: కొనుగోలు రేటింగ్స్: ప్రస్తుత ధర రూ.730,టార్గెట్ ధర రూ.911, లాభాలు 24శాతం. కెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్స్: బైరేటింగ్ ్స: ప్రస్తుత ధర రూ.260, టార్గెట్ ధర 212, లాభాలు 22శాతం. ఆర్తి ఇండస్ట్రీస్: బైరేటింగ్స్: ప్రస్తుత ధర రూ.1423, టార్గెట్ ధర రూ.1750, లాభాలు 22శాతం. బ్రిటానియా ఇండస్ట్రీస్: బైరేటింగ్స్: ప్రస్తుత ధర రూ.3098, టార్గెట్ ధర రూ.3780, లాభాలు 22శాతం. ఏసియన్ పెయింట్స్: బైరేటింగ్స్: ప్రస్తుత ధర రూ.1365, టార్గెట్ ధర రూ.1750, లాభాలు 28శాతం. రిలయన్స్ ఇండస్ట్రీస్: బైరేటింగ్స్: కొనుగోలు ధర 1125, టార్గెట్ ధర రూ.1500, లాభాలు 33శాతంగా ఉన్నాయి.

దిగివస్తున్న పెట్రోల్ ధర

న్యూఢిల్లీ, డిసెంబరు 31: అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతూనే ఉన్నాయి. దీంతో దేశీయ పెట్రోల్ కంపెనీలు కూడా రేట్లు తగ్గిస్తున్నాయి. ఈ రోజు కూడా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయి. ఈ సంవత్సరంలోనే అత్యంత తక్కువ ధరకు పెట్రో ఉత్పత్తులు దిగివచ్చాయి. ప్రస్తుతం ఢిల్లీలో లీటరు పెట్రోలు ధర రూ.68.84కాగా, డీజిల్ రేటు రూ.62.86కు తగ్గింది. ఇక ముంబైలో పెట్రోలు రూ.74.47, డీజిల్ రూ.65.76గా ఉంది. మూడు నెలల కిందట ముంబైలో పెట్రోలు ధర రూ.90ని దాటింది. అది అప్పుడు దేశంలోనే అత్యంత ఎక్కువగా రికార్డులకెక్కింది. ఆ తర్వాత ఐదు రాష్ట్రాల ఎన్నికలు రావడంతో పెట్రో ధరలపై కేంద్రం కళ్లెం వేసింది. ఎన్నికల తర్వాత ఒపెక్ దేశాల మధ్య ఒప్పందాల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు విపరీతంగా దిగివచ్చాయి. అందువల్ల చమురు సంస్థలు ధరలను తగ్గిస్తున్నాయి. ఓవరాల్‌గా డిసెంబరులో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.4తగ్గాయి. ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను సడలించాక, క్రూడాయిల్ ధరలు భారీగా క్షీణించాయి. హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ ధర 23పైసలు తగ్గి రూ.73.22కు దొరుకుతోంది. అలాగే డీజిల్ 25పైసలు తగ్గి రూ.68.57లుగా ఉంది. విజయవాడలో లీటరు పెట్రోల్ ధర రూ.72.77ఉండగా, డీజిల్ రూ.67.78గా చెబుతున్నారు.



మొత్తానికి కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఎన్‌డియే ప్రభుత్వం ఏర్పడినప్పుడు పెట్రోల్ ధరలు బాగా క్షీణించాయి. ఆ తర్వాత ధరలు భారీగా పెరిగాయి. మళ్లీ ఇప్పుడు ఎన్నికలు వస్తున్న సమయంలో తగ్గుతున్నాయి.

ఏసియన్ గ్రానైటో అమ్మకాల ఒత్తిడి



ముంబై, డిసెంబరు 31: ప్రమోటర్, ఎండి ముఖేష్‌బాయ్ పటేల్ అరెస్ట్ వార్తల కారణంగా విట్రిఫైడ్ టైల్స్ తయారీసంస్థ ఏసియన్ గ్రానైటో ఇండియా షేరు అమ్మకాల ఒత్తిడితో సతమతమవుతోంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం బిఎస్ఇలో 8శాతం క్షీణించి రూ.172దిగువన ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.184వద్ద గరిష్టాన్ని, రూ.162వద్ద కనిష్టానికి చేరింది. రూ.3.5కోట్ల కేసుకు సంబంధించి రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ముఖేష్‌బాయ్ పటేల్‌ను అరెస్ట్ చేసింది. ప్రస్తుతం పటేల్ బెయిల్‌పై విడుదలయినట్లు తెలుస్తోంది. కాగా, గత 20 రోజులతో పోలిస్తే, ఇప్పటివరకూ ఈ షేరు 60రెట్లు అధిక ట్రేడింగ్ పరిమాణం నమోదుకావడం విశేషం.

కుద్రేముఖ్ ఐరన్ దూకుడు

న్యూఢిల్లీ, డిసెంబరు 31: పిఎస్‌యు సంస్థ కుద్రేముఖ్ ఐరన్ ఓర్ సంస్థ లిమిటెడ్‌లో డిజిన్వెస్ట్‌మెంట్ చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొనడంతో ఈ షేరు జోరందుకుంది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 10.2శాతం పెరిగి రూ.163వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో రూ.167వద్ద గరిష్టానికి చేరగా, రూ.152వద్ద కనిష్టాన్ని చవిచూసింది. కంపెనీలో ప్రభుత్వ వాటా విక్రయించేందుకు అనుకూలంగా ఫాలోఆన్ పబ్లిక్ ఆఫర్‌ను చేపట్టేందుకు కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు వెలువడ్డ వార్తలు కెఐఒసిఎల్ షేరుకు డిమాండ్‌ను పెంచాయి. దీతో గత 20 రోజుల సగటుతో పోలిస్తే ఈ షేరు ఇప్పటివరకూ ట్రేడింగ్ పరిమాణం 20 రెట్లు పెరిగింది. గత రెండు వారాలుగా కెఐఒసిఎల్ షేరు 1100షేర్లు చేతులు మారుతున్నాయి.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
ఎసిసి	1508.10	1.92
అంబుజాసిమెంట్స్	225.10	1.88
టెక్‌మహీంద్రా	723.15	1.28
బయోకాన్	629.05	1.33
ఎన్ఎండిసి	96.85	1.41
భెల్	73.10	1.46
టాటాస్టీల్	521.05	1.60
హిండాల్కో	226.65	1.21
గెయిల్‌ఇండియా	360.30	1.12
ఇన్ఫోసిస్	658.95	0.30
ఎస్‌బిఐ	295.90	0.37

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

వక్రాంగీ	33.30	-3.34
పిజిజ్యుయెల్లరీ	86.20	-1.82
ఆయిల్‌ఇండియా	174.80	-1.69
భారతిఎయిర్‌టెల్	312.50	-1.28
నాట్కోఫార్మా	680.05	-0.48
మారుతిసుజుకి	7465.50	-0.53
ఎన్‌టిపిసి	149.05	-0.53
డాబర్‌ఇండియా	430.65	-0.60
కోల్‌ఇండియా	240.75	-0.64
యాక్సిస్‌బ్యాంకు	619.90	-0.82
టిసిఎస్	1893.05	-0.16

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	426	Hyderabad
నెక్ రేట్లు (1 - 1 - 2019) (రిటైల్ ధర రూ.4.80	NECC RATES (Retail Price Rs.4.80)	
విజయవాడ	437	Vijayawada
గోదావరి	437	Godavari
విశాఖపట్నం	441	Visakha
వరంగల్	428	Warangal
చిత్తూరు	448	Chittoor
చెన్నై	455	Chennai
ముంబయి	481	Mumbai
న్యూఢిల్లీ	450	New Delhi
కోల్‌కతా	474	Kolkata
బెంగళూరు	440	Bangalore
నమక్కల్	435	Namakkal

ఎక్కడికక్కడే ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, డిసెంబరు 31: దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమై, చివరికి ఎక్కడి సూచీలు అక్కడే అన్నట్లుగా ముగిసాయి. సెన్సెక్స్ స్వల్పంగా 8పాయింట్లు క్షీణించి 36,068వద్ద స్థిరపడింది. అదేవిధంగా నిఫ్టీ మూడు పాయింట్లు క్షీణించి 10,862వద్ద నిలిచింది. అయితే వరుసగా మూడో రోజు కూడా దేశీయ మార్కెట్లు ఉత్సాహంగానే ప్రారంభమయ్యాయి. కొన్ని ప్రపంచ మార్కెట్లకు సెలవు కారణంగా ట్రేడింగ్ యాక్టివిటీ పరిమితమైనట్లు నిపుణులు పేర్కొంటున్నారు. దీతో రోజంతా మార్కెట్లు స్వల్ప అవకతవకలకు గురయ్యారు. కాగా మార్కెట్లను మించుతూ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు జోరుమీద ట్రేడయ్యాయి. సెన్సెక్స్ దిగ్గజాలలో టాటా స్టీల్, వేదాంతా, సన్‌ఫార్మా, టాటా మోటార్స్, ఇండస్ఇండ్, కోటక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ 1.6శాతం నుంచి 0.5శాతం మధ్య లాభ పడ్డాయి. అయితే హీరోమోటోకార్ప్, యాక్సిస్ బ్యాంకు, మారుతిసుజుకి, ఎన్‌టిపిసి, కోల్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్, ఎయిర్‌టెల్, ఆర్ఐఎల్ 1.3శాతం నుంచి 0.4శాతం మధ్య క్షీణించాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్స్ 0.6శాతం చొప్పున పెరిగాయి. ట్రేడైన మొత్తం షేర్లలో 1517 పుంజుకోగా, 1083 పతనదిశలో సాగాయి.



మిడ్‌క్యాప్స్‌లో కెఐఒసిఎల్ 10శాతం పెరగ్గా, ఎయు బ్యాంకు, దివాన్ హౌసింగ్, ఎండ్యూరెన్స్, నాల్కో, సెయిల్, ఇమామీ, ఆల్కెమ్, టిఐ ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, కంకార్, ఐఐఎఫ్ఎల్, కాల్గేట్ పామోలివ్, బ్లూడార్ట్, గోద్రెజ్ ఇండస్ట్రీస్, జిందాల్‌స్టీల్ తదితరాలు 6నుంచి 2 శాతం మధ్య పెరిగాయి. స్మాల్‌క్యాప్స్‌లో బటర్‌ఫ్లై, కెల్టన్ టెక్, హెచ్‌సిసి, డ్రెడ్జింగ్ కార్ప్ 20శాతం చొప్పున ర్యాలీతీశాయి. మెనన్, ఎంటిఎన్ఎల్, ఐటిడిసి, జిపిఐఎల్, జిఎం బ్రూవరీస్, 5పైసా, సిజి పవర్, ఆల్కిల్, సిఎంఐ, విండ్‌సర్, రుషిల్, వీటిఎల్, ఎస్‌టిసి, బిఎఫ్ ఇన్వెస్ట్, గాబ్రియల్‌తదితరాలు 15నుంచి7శాతం మధ్యపెరిగాయి.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	92
డ్రెస్సుడ్	(Dressed)	114
విత్ స్కిన్	(with skin)	165
స్కిన్‌లెస్	(Skinless)	188

రిలయన్స్ జియో హ్యాపీ న్యూ ఇయర్ ఆఫర్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: మీరు రిలయన్స్ జియో చందాదారులైతే, జియో నుంచి 100శాతం క్యాష్‌బ్యాక్ ఆఫర్ లభిస్తోంది. జియోడాట్‌కామ్ వెబ్‌సైట్‌లో రూ.399ప్రీపెయిడ్ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్నవారికి ఇది వర్తిసు ంది. ఇది పరిమితికాల ఆఫర్ మాత్రమే. 2019 జనవరి 31 వరకే ఈ ఆఫర్ పొందవచ్చు. చందాదారులు కనీసం రూ.399రీఛార్జ్ చేయించాల్సి ఉంటుంది. రూ.399రీఛార్జ్ చేసుకున్నవారికి 126జిబి డేటా 84రోజుల వరకు లభిస్తుంది. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్‌తోపాటు రోజుకు 100ఎస్ఎంఎస్‌లు వాడుకోవచ్చు. 100శాతం క్యాష్‌బ్యాక్ మైజియోలోని మైకూపన్స్‌లో క్రెడిట్ అవుతాయి. ప్రస్తుత కస్టమర్లతోపాటు కొత్త వినియోగదారులు కూడా ఈ ఆఫర్ పొందవచ్చు. క్యాష్‌బ్యాక్ రూపంలో పొందిన కూపన్లను 2019 మార్చి 15వరకు



రీడీమ్ చేసుకోవచ్చు. గతేడాది కూడా రిలయన్స్ జియో 100శాతం క్యాష్‌బ్యాక్ ఆఫర్‌తో 2018 సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. రూ.399 రీఛార్జ్ చేసుకున్నవారికి రూ.50ఓచర్లను మైజియో యాప్‌లో అందించింది.

బులియన్ ధరలు

	31 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32000	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	30120	30440
వెండి .999 (కేజి)	39570	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31990	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	30110	30420
వెండి .999 (కేజి)	39568	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	31980	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39572	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32010	32340
22 క్యారెట్లు (10గ్రా)	30130	30460
వెండి (కేజి)	39567	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	39570	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	31560	32330
22 క్యారెట్లు	30100	30450
వెండి బార్ (కేజి)	39570	41528

డ్రెడ్జింగ్ కార్ప్, ఆవాస్ పైపైకి

ముంబై, డిసెంబరు 31: దేశీయ స్టాక్ మార్కెట్లు ప్రారంభంలోనే ఉత్సాహంగా ట్రేడవుతున్నాయి. దీంతో పిఎస్‌యు దిగ్గజం డ్రెడ్జింగ్ కార్పొరేషన్



షేరుపై ఇన్వెస్టర్లు దృష్టిసారించారు. దీంతో ప్రస్తుతం ఈ షేరు 16శాతం పెరిగి రూ.430వద్ద ట్రేడవుతోంది. మొదట ఒకదశలో రూ.441వద్ద గరిష్టాన్ని, రూ.374కనిష్టానికి చేరింది. అయితే వరుసగా నాలుగో రోజు కూడా లాభాల్లోనే నడుస్తోంది. గత 20 రోజుల సగటుతో పోలిస్తే డ్రెడ్జింగ్ కార్పొరేషన్ కౌంటర్లో ఇప్పటివరకూ 41రెట్లు ఎక్కువగా ట్రేడింగ్ జరిగింది. బిఎస్ఇలో 5.2లక్షల షేర్లు చేతులు మారాయి. గత రెండు వారాలుగా సగటున 44,000షేర్లు మాత్రమే ట్రేడవుతున్నాయి. అదేవిధంగా నేషనల్ హౌసింగ్ బ్యాంకు ఎన్‌హెచ్‌బి నుంచి తాజాగా రూ.400కోట్ల మేర రీఫైనాన్స్‌కు ఆమోదం లభించినట్లు తెలియడంతో రిటైల్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఆవాస్ ఫైనాన్షియర్స్ లాభాల్లో ట్రేడవుతోంది. ప్రస్తుతం ఈ షేరు 1.6శాతం పెరిగిరూ.829వద్ద ట్రేడవుతోంది. మొదట ఒకదశలో రూ.835వద్ద గరిష్టాన్ని, రూ.820వద్ద కనిష్టానికి చేరింది.

బ్యాంకు ఆఫ్ ఇండియా కౌంటర్‌లో కొనుగోళ్లు

ముంబై, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం తాజాగా పెట్టుబడులను సమకూర్చనున్న వార్తలతో పిఎస్‌యు సంస్థ బ్యాంకు ఆఫ్ ఇండియా షేరు వెలుగులోకి వచ్చింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ప్రస్తుతం ఎన్ఎస్ఇలో ఈ షేరు 1.25 శాతం పెరిగి రూ.103వద్ద ట్రేడవుతోంది. ఇది 7 నెలల గరిష్టం కావడం విశేషం. ఈ షేరు గత మూడు వారాల్లో 35శాతం పెరిగింది. ఇదే కాలంలో మార్కెట్ల ప్రామాణిక ఇండెక్స్ సెన్సెక్స్ 3.5శాతం పెరిగింది. తాజా పెట్టుబడులు అందుకుంటున్న నేపథ్యంలో పలు ప్రభుత్వ రంగ బ్యాంకు షేరు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. మొత్తం రూ.83,000కోట్లను బ్యాంకులకు అందించేందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా శనివారం కేంద్ర ప్రభుత్వం రూ.10,086కోట్లను బ్యాంకు ఆఫ్ ఇండియాకు అందించేందుకు నిర్ణయించినట్లు వెలువడ్డ వార్తలు ఈ షేరుకు ఉత్సాహాన్నిచ్చాయి. ఇప్పటివరకూ ఈ షేరు ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో 39 లక్షల షేర్లు చేతులు మారాయి.



ఎన్నికలకు ముందు సెలెక్ట్ స్టాక్స్ జోష్!

ముంబై, డిసెంబరు 31: ఈ ఏడాది ఇన్వెస్టర్లకు కొద్ది లాభాలనే తెచ్చిపెట్టి, ఎక్కువగా నష్టాలనే మిగిల్చింది. మరి రానున్న సంవత్సరం ఎండాకాలంలో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం మార్కెట్లలో సుస్థిరత ఏర్పడబోతుం దన్నది విశ్లేషకుల భావన. మరి వచ్చే సంవత్సరం 2019 ప్రారంభంలో ఎలాంటి షేర్లు ఎంపికచేసుకోవాలి, ఎలాంటి వాటి మీద ఇన్వెస్ట్‌మెంట్ చేయాలి అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. దేశీయ స్టాక్ మార్కెట్లు అంతర్జాతీయ పరిమాణాలతో ప్రభావితం అవుతున్నాయి. అమెరికన్ షట్‌డౌన్ కూడా మార్కెట్లను నీరసించేలా చేసింది. క్రూడాయిల్ ధరలు ఈ సంవత్సరం నాటికి తగ్గినా, రానున్న కాలంలో ఎలా ఉండబోతాయో అన్నది ఇప్పుడు ఇన్వెస్టర్ల ప్రశ్న. ప్రభుత్వం యొక్క జనాకర్షక చర్యలు పెరుగుతున్నాయి, ఇప్పటికీ ఆరంభ దశలో ఉన్నాయి. అయితే ఈ చర్యల వల్ల ప్రజలు మెరుగ్గా ఉండటం అటుంచితే, దేశ ఆర్థికవ్యవస్థ కుంటుపడుతుంది. కార్పొరేట్ ఆదాయాలు క్షీణిస్తాయి. ఇ-కామర్స్ అతిపెద్ద సంస్థలైన అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి కంపెనీల కోసం పారిశ్రామిక విధానం మారిస్తే, అది సాంప్రదాయిక వ్యాపారాలను సాగనివ్వవు. చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు, వ్యాపారాలకు ప్రభుత్వం చేయూతనిస్తే, వచ్చే సంవత్సరంలో మార్కెట్లు ఉత్సాహంగా సాగుతాయని అంటున్నారు. హెల్త్‌కేర్, వ్యవసాయం, రుణ రంగంలో ఈ వాగ్దానాలు అమలు మార్కెట్లను, బ్యాంకులను ప్రభావితం చేస్తాయి. కాబట్టి ఎన్నికలకు ముందు సరైన స్టాక్స్ ఎంపిక చేసుకోమని ఎనలిస్టులు సూచిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వం అంతకుముందు ప్రకటించిన ప్రాజెక్టులను కంప్లీట్ చేయడానికే ప్రయత్నిస్తోంది. దాంతో ఇన్‌ఫ్రా, రోడ్లు, నిర్మాణ రంగం, సిమెంట్ కంపెనీస్ వంటి షేర్లు ఆకర్షణీయంగా మారుతాయి. ఈ సంస్థల్లోని షేర్లు ఎన్నికలకు ముందు, తర్వాత కూడా లాభాలను తీసుకురావొచ్చని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రాకముందే, పలు ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణాలు వంటి వాటిని పూర్తిచేయడానికే ప్రభుత్వాలు యత్నిస్తాయి కాబట్టి, సిమెంట్, మెటల్ రంగాలు పుంజుకోవచ్చు. ఇప్పటికే దేశంలో ఈ ప్రాజెక్టుల విలువ రూ.1లక్ష కోట్లుగా ఉంది. ఈ నిధులను రాబోయే 2-3వారాల్లో కాంట్రాక్టు కంపెనీలకు విడుదల చేయనున్నారు.



కేపిటల్‌గూడ్స్, మౌలికవనరుల కంపెనీలకే ఆర్డర్లు!



న్యూఢిల్లీ, డిసెంబరు 31: భారీ యంత్రపరికరాలు, మౌలికవనరుల కంపెనీలకు 2018 సంవత్సరం మంచి శుభసూచకంగా నిలిచింది. 30శాతం కొత్త ఆర్డర్లు అందుకున్నాయి. ప్రభుత్వరంగ ఆర్డర్లే కంపెనీలకు ఎక్కువ వచ్చాయి. ప్రైవేటురంగ ఆర్డర్లు కొంత తక్కువగానే ఉన్నాయి. స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా అయిన కేపిటల్‌గూడ్స్, నిర్మాణరంగం, మౌలికవనరులరంగ కంపెనీలకు ఎక్కువ ఆర్డర్లు లభించినట్లు సమాచారం. సుమారు 2.67 లక్షల కోట్ల మేర 2018 కేలండర్ సంవత్సరంలో ఉత్తర్వులు వచ్చాయి. గత ఏడాది 2.05 లక్షల కోట్ల రూపాయల కంటే ఈ ఏడాది ఎక్కువ వచ్చినట్లు సమాచారం. కొన్ని ఆర్డర్లను స్టాక్‌ఎక్చేంజిలకు సైతం కొన్ని కంపెనీలు తెలియజేయలేదు. కొన్నింటిలో గోప్యత పాటించాల్సి రావడంతో మొత్తం ఆర్డర్లను స్టాక్‌ఎక్చేంజీలకు అందించలేకపోయారు. మొత్తం 93శాతం ఆర్డర్లు ఈ ఏడాది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనుంచే అందాయి. ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయ రహదారుల ప్రాధికారసంస్థ వంటివి ఉన్నాయి. ఎన్‌హెచ్ ఆర్డర్లలో ఎక్కువగా 25శాతం కొత్త ఆర్డర్లే ఉన్నాయి. అవికూడా నాలుగేళ్ల గరిష్టసంఖ్యలో అందాయి. అంతేకాకుండా రెండేళ్లక్రితం వరకూ ఉన్న బిఒటి విధానం నుంచి ఇపిసి పద్ధతిలోకి రావడంతో ఆర్డర్లుకూడా పెరిగాయి ఇకరాష్ట్రాలనుంచి వచ్చే ఆర్డర్లుసైతం రెట్టింపు అయినట్లు తేలింది. 2017నుంచి 2018వరకూ 21శాతం కొత్త ఆర్డర్లు వచ్చినట్లు కంపెనీలు చెపుతున్నాయి. సౌభాగ్య వంటి పథకాలద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర ప్రభుత్వరంగసంస్థలనుంచి ఎక్కువ ఉత్తర్వులు వచ్చాయని అంచనా. గ్రామీణ విద్యుదీకరణ పథకం మొత్తం ముమ్మరంగా జరుగుతున్నందున రాష్ట్రాలు సత్వరమే కొత్త ఆర్డర్లు జారీచేసాయి. రానున్న ఎన్నికల సంవత్సరం కావడంతో మౌలికవనరుల వ్యయాన్ని ప్రభుత్వాలు పెంచుకుంటున్నాయి. ప్రస్తుత ఆర్థికసంవత్సరం ప్రారంభంనుంచే కొత్త ఆర్డర్లు వచ్చిపడుతున్నట్లు అంచనా. 2016లో కొత్త ఆర్డర్లు 1.89 లక్షలకోట్లు అయితే 2017లో 2.05 లక్షల కోట్లుగా ఉంది 2018లో ఇప్పటివరకూ 2.67 లక్షల కోట్లువరకూ కొత్త ఆర్డర్లు లభించినట్లు సంస్థలు చెపుతున్నాయి. ఉదాహరణకు విద్యుత్‌రంగంలో ఆర్డర్లు ఎక్కువ వచ్చాయి. ఎక్కువశాతం ఆధునీకరణ, సామర్థ్యం విస్తరణ వంటి వాటిపై ఎక్కువ ఆర్డర్లు జారీ అయినట్లు సమాచారం. ఇదే తీరు రానున్నకాలంలో మరింత పెరుగుతుందని నిపుణులు చెపుతున్నారు. కేర్‌రేటింగ్స్ అంచనాలనుచూస్తే దేశంలో పెట్టుబడుల వాతావరణం మెరుగుపడింది. అక్టోబరు నవంబరునెలల్లో కొంతమేర నగదులభ్యత సవాళ్లు ఎదురయ్యాయి. వచ్చే ఆరునెలల్లో కూడా ఈ ఆర్డర్లు భారీ ఎత్తున ఉండకపోయినా కొంత మెరుగుపడతాయని చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపరంగా ఆర్డర్లు తగ్గుతాయి. కొన్ని రంగాల్లో వినియోగసామర్థ్యం పెరిగితే తప్ప ఆర్డర్లు వచ్చే సూచనలులేవు. ఇక రాష్ట్రాలనుంచి వచ్చే కొత్త ఆర్డర్లకు ఇటీవలి కాలంలో రైతు రుణమాఫీ కొంత గండికొట్టిందని ఇండియా రేటింగ్స్ చెపుతోంది. అనేకరాష్ట్రాలు ఇప్పటికే రుణమాఫీని ప్రకటించాయి. కేంద్రం కూడా అదేతీరులోమరికొన్ని పథకాలను తీసుకురానున్న నేపథ్యంలో భారీ ఎత్తున కొత్త ఆర్డర్లు ఉండకపోవచ్చని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ఆభరణాలకు విధిగా హాల్‌మార్కింగ్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: ప్రభుత్వం ఆభరణాలకు విధిగా హాల్‌మార్కింగ్ చేయాలన్న నిబంధనను అమలుకు తెస్తోంది. ఈ గుర్తును 14, 18,22 కేరట్ల ఆభరణాలకు అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది జూన్‌లోనే కేంద్ర ప్రభుత్వం బంగారు, వెండి ఆభరణాలకు హాల్‌మార్కింగ్ చేయాలన్న నిబంధనలను రూపొందించింది. అయితే న్యాయమంత్రిత్వ శాఖ సిఫారసులకోసం వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇంతకాలం వేచి ఉండాల్సి వచ్చింది. జ్యుయెలర్లు ఇపుడు హాల్‌మార్క్, నాన్ హాల్‌మార్క్ ఆభరణాలనుసైతం విక్రయిస్తున్నారు. అలాగే కొన్ని సంస్థలైతే తమ ఉత్పత్తులు బిఐఎస్ ధృవీకరణతో ఉంటాయని వెల్లడిస్తున్నాయి. అయితే బిఐఎస్ ఇలాంటి విధానాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవలే హెచ్చరికలు జారీచేసింది. బిఐఎస్ చట్టం 2016, బిఐఎస్ నిబంధనలు 2018 ప్రకారం కేంద్రప్రభుత్వం బిఐఎస్‌కు రిటైలర్, ఆభరణాల వ్యాపారులు విధిగా హాల్‌మార్కింగ్ చేయాలన్న నిబంధనను స్పష్టం చేస్తోందని వెల్లడించారు. కేవలం లైసెన్సు ఉన్న ఆభరణాల వ్యాపారులు మాత్రమే హాల్‌మార్క్ ఆభరణాలను నిల్వ చేయవచ్చని, లేదా



ప్రచారం చేసుకోవచ్చని వెల్లడించింది. బిఐఎస్‌కు అవసరమైతే తనిఖీలు, స్వాధీనం చేసుకునే అధికారాలు కూడా ఉన్నాయి. హాల్‌మార్కింగ్‌ద్వారానే కస్టమర్లను ప్రజలను మోసం చేయకుండా అరికట్టవచ్చని బిఐఎస్ ప్రచారం చేస్తోంది. అయితే హాల్‌మార్కింగ్ జాప్యం జరిగితే బిఐఎస్ చేస్తున్న హెచ్చరికలు కొంత కదలిక తెస్తున్నాయి. బిల్లు లేదా హాల్‌మార్క్ ఆభరణాల ఇన్వాయిస్‌లు ప్రతి ఒక్క ఆభరణం వివరించి వాటి నికర బరువు, స్వచ్ఛత, హాల్‌మార్కింగ్ ఛార్జీలను కూడా వెల్లడిస్తాయి. హాల్‌మార్క్ కేంద్రాలుసైతం ఎలాంటి అదనపు భాధ్యతలు వచ్చినా విధిగా నెరవేర్చాల్సి ఉంటుంది. భారత్‌లో 750వరకూ హాల్‌మార్కింగ్ కేంద్రాలున్నాయి. మరో వందకుపైగా ఏర్పాటు చేస్తున్నారు. 2017-18లో మొత్తం 4.15 లోల ఆభరణాలు సుమారు 500 టన్నుల విలువైన వాటికి హాల్‌మార్క్ వేసినట్లు బిఐఎస్ చెపుతోంది. అలాగే భారత్‌లో సాలీనా 1200 టన్నులకుపైగా ఆభరణాలు ఉత్పత్తి చేస్తున్నారు. వీటిలో కొన్నింటికి రీసైక్లింగ్ కూడా జరుగుతుంది.

అంచనాలను అందుకోలేకపోయిన మారుతిసుజుకి

ముంబై, డిసెంబరు 31: మారుతిసుజుకి అమ్మకాలలో గత పండగ సీజన్‌లో ఆరుశాతం అమ్మకాలు సాధించగలిగినా, ఆశించిన మేరకు అభివృద్ధిని అందుకోలేదు. కనీసం 10శాతం అమ్మకాలు ఉంటాయని ముందుగా అంచనా వేశారు. కానీ ఆ అంచనాలు తలకిందులు చేస్తూ, కేవలం ఆరుశాతంతో మాత్రమే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీనికి చాలా కారణాలున్నాయి. ముఖ్యంగా కేరళలో వరదలు, ఓనమ్ సీజన్‌లో డిమాండ్ తగ్గడం, వడ్డీరేట్లు బాగా పెరగడం, పెట్రోల్ ధరలు, ఇన్స్యూరెన్స్ మొత్తాలు పెరగడం ఈ మందకొడి తనానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఒక ఇన్స్యూరెన్స్ ప్రీమియంనే తీసుకుంటే అదనంగా ప్రతీ వాహనానికి 9వేల రూపాయలు ఖర్చుపెట్టవలసి వస్తుంది. ఇదే సమయంలో స్టాక్ మార్కెట్లో ఆటో రంగం షేర్లు స్తబ్దుగా ఉండిపోయింది. ఇవన్నీ కలిపి మారుతిసుజుకి అమ్మకాలను తగ్గించివేశాయి. నిజానికి మారుతి సుజుకి దేశంలో ప్రతి రెండు కార్లలో ఒకటి అమ్ముడుపోయే బ్రాండ్ ఇదే. అయితే రాబోయే



సంవత్సరం మాత్రం ఆశాజనకంగా ఉంటుందని సెంటిమెంటు మెరుగుదల పడుతుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పుడిప్పుడే పెట్రోల్ ధరలు దిగివస్తున్నాయి. ద్రవ్యోల్బణం రేట్లు అదుపులో ఉన్నాయి. అందువల్ల తాను ఆశించిన డబుల్ డిజిట్ ప్రగతి సాధ్యపడుతుందని మారుతి సుజుకి భావిస్తోంది. ఏప్రిల్-అక్టోబర్ కాలంలో కంపెనీ సరాసరి అమ్మకాలు తొమ్మిదిశాతంగా నమోదు కావడం పట్ల కంపెనీ హర్షం వ్యక్తంచేసింది. ఒక విశేషం ఏమిటంటే? గ్రామీణ ప్రాంతాల్లో మారుతి సుజుకి కార్ల అమ్మకం పట్టణ ప్రాంతాలకంటే ఎక్కువ కావడం. మెట్రోల్లో కిక్కిరిసి ట్రాఫిక్ వల్ల కార్లు కొనటానికి జనం వెనకాడినా, గ్రామీణ ప్రాంతాలలో ఆ సమస్య లేకపోవడం ట్రాఫిక్ సమస్య అనేది అంతగా ఉండకపోవడం గ్రామీణ ప్రాంతాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెరగడం కారణంగా పేర్కొనవచ్చు.

ఈక్విటీమార్కెట్లకు మరింతగా ఇపిఎఫ్ఒ పెట్టుబడులు

న్యూఢిల్లీ, డిసెంబరు 31: ఇపిఎఫ్ఒసంస్థ కొత్త సంవత్సరంలో మరింతగా ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పేట్టేందుకు నిర్ణయించింది. ఇతర సామాజిక భద్రత పథకాలు, డిజిటల్ విధానాలు సైతం ఈ ఫండ్స్ నిర్వహణకు వినియోగిస్తున్నది. ఇపిఎఫ్ఒ ప్రస్తుతం 15శాతం డిపాజిట్లను ఇటిఎఫ్‌లలో పెట్టుబడులు పెట్టింది. ఇప్పటి



వరకూ రూ.55వేల కోట్ల వరకూ పెట్టుబడులు పెట్టిందని అంచనా. ఇటిఎఫ్ పెట్టుబడులు సభ్యుల ఖాతాలపై ఎలాంటి ప్రభావం చూపించవు. అలాగే వారి రిటైర్‌మెంట్ పొదుపు పెంచుకనేందుకు కూడా వీలుండదు. వారి పొదుపు మొత్తాలను స్టాక్స్‌లో పెట్టుబడులకు సైతం అవకాశం ఉండదు. ఇపిఎఫ్ఒ ఇపుడు కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది ఇటిఎఫ్ విభాగాలతోపాటు ఇతర ఈక్విటీ ఫండ్స్‌లో కూడా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. ఇటిఎఫ్ భాగాలను నగదును ఇపిఎఫ్ ఖాతాల్లో ప్రత్యేకించి చూపించాల్సివస్తే ఇపిఎఫ్ఒ చందాదారులకు వారు స్టాక్స్‌లో పెట్టుబడులు పెంచుకోవడం, తగ్గించుకోవడం వంటివి చేయవచ్చు. అంతకుముందు ఇదే ఏడాదిలో ఇపిఎఫ్ఒ నిర్ణాయక సంస్థ సెంట్రల్ బోర్డ్ ఆఫ్‌ట్రస్టీస్ ఈ విధానాలకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. కార్మిక మంత్రి సంతోష్ గాంగ్వార్ మాట్లాడుతూ కొత్త డిజిటల్ విధానాలను అమలుచేయడం ద్వారా కార్మికుల సర్వీసు స్థాయి, యాజమాన్యాల కేటాయింపులుసైతం సులువవుతాయని అన్నారు. 12శాతం ఉద్యోగుల కంట్రిబ్యూషన్ తొ0 లక్షల మంది కొత్త ఉద్యోగులు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన్‌మంత్రి రోజ్‌గార్ ప్రోత్సాహన్ యోజన కింద భారత ప్రభుత్వం ఉద్యోగుల పూర్తి ఇపిఎఫ్, ఇపిఎస్ మొత్తంగా చెల్లిస్తున్నది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ మొత్తం మూడేళ్లపాటు చెల్లిస్తుంది. ప్రస్తుత లబ్ధిదారులకు సైతం ఈ విధానాన్ని వర్తింపచేస్తోంది. 2018లో పెన్షనర్ల పోర్టల్ ఇపిఎఫ్ఒ పెన్షనర్లు ఆన్‌లైన్‌లోనే పెన్షన్ సమాచారం తెలుసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ఇపిఎఫ్ఒ ప్రస్తుతం 190 రకాలపరిశ్రమలను కవర్‌చేస్తోంది. 20 కోట్ల మంది పిఎఫ్ ఖాతాలు 1.13 మిలియన్ల సంస్థలకు సంబంధించిన వాటిని పర్యవేక్షిస్తోంది. ఇపిఎఫ్ఒ పరంగా 6.32 మిలియన్ల పింఛనుదారుల్లో 5.53 మిలియన్ల మంది జీవన్‌ప్రమాణ్ కింద లబ్ధిపొందితే మరో 4.94 మిలియన్ల మందికి అదనంగా అనుమతులు లభించాయి.

2019లో హెల్త్‌కేర్ రంగం ఆరోగ్యకరం

న్యూఢిల్లీ, డిసెంబరు 31: 2019వ సంవత్సరంలో ఆరోగ్య పరిరక్షణ సంస్థలు బాగా అభివృద్ధి చెందే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ రంగంలోని చిన్న చిన్న కంపెనీలు పోటీవల్ల మరింత వెనకబడే అవకాశం ఉంది. అదేకాకుండా ఈ రంగంలోని పెద్ద కంపెనీలపై బహుళ జాతీ సంస్థలు దృష్టిపెడుతున్న దృష్ట్యా కొన్ని కంపెనీల విలీనం అయి, పెద్దకంపెనీలుగా పరినితి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయి. హెల్త్‌కేర్ విభాగం మొదటి నుంచీ బాగా పోటీ వాతావరణం కలిగినటువంటి విభాగం. ఈ రంగంలో అటు ప్రైవేట్ సంస్థలు, ఇటు ప్రభుత్వ రంగ సంస్థలు కూడా చురుకుగా పాల్గొంటున్నాయి. లాభాదాయకత కూడా చెప్పుకోదగిన పరిణామంలో ఉంటున్నందువల్ల ప్రగతి సాధనకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఫోర్టిస్ సంస్థ చిన్న చిన్న కంపెనీలను కొనుగోలు చేయడం ప్రారంభించింది. అదేవిధంగా మిగతా కంపెనీలలో చెప్పుకోదగిన షేర్ల శాతం కూడా స్వాధీన ంచేసుకుంది. మలేషియాకు చెందిన ఐహెచ్‌హెచ్ హెల్త్‌కేర్ ఫోర్టిస్ 40బిలియన్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. మరొక సంస్థ కూడా పోటీ పడి 26శాతం వాటాను దకి ్కంచుకోవాలని చూస్తోంది. ఇదే రంగంలోని మరొక కంపెనీ కెకెఆర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలోని రేడియంట్



లైఫ్‌కేర్ కంపెనీ మ్యాక్స్ హెల్త్‌కేర్‌లో 72.42 బిలియన్ల మొత్తాన్ని పెట్టుబడులు పెట్టి తనలో విలీనం చేసుకునేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన విలీనం కార్యక్రమాలు ఇవే అయిన ముందుందు ఈ రంగంలో మరికొన్ని కంపెనీలు ఇదే బాటను పెట్టే అవకాశముంది. మనిపాల్ హాస్పిటల్ ఛైర్మన్ సుదర్శన్ బలాల్ ఈ రంగంలోని విలీన కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇవి బాగా జోరందుకుంటాయని, దీని వల్ల చిన్న కంపెనీలు కూడా పెద్దకంపెనీలుగా మారే అవకాశముందని అన్నారు. పెద్ద కంపెనీల లాభాల విషయంలో స్వల్ప తేడాలు ఉన్నా, చిన్న చిన్న కంపెనీలు మాత్రం లాభాల విషయంలో బాగా వెనకబడతాయి. దీని వల్ల ముమ్మందు చిన్న కంపెనీలు అన్నీ పెద్ద కంపెనీలుగా రూపుదిద్దుకుంటాయి. ఫోర్టిస్ కంపెనీనే ఉదాహరణగా తీసుకుంటే పెట్టుబడులు లేక సతమతమవుతున్న ఈ కంపెనీలో ఇన్వెస్ట్ చేసేందుకు ఐదు సంస్థలు సంసిద్ధత వ్యక్తంచేశాయి. ఆ సంస్థలు మనిపాల్‌గ్రూప్, ఐహెచ్‌హెచ్ హెల్త్‌కేర్, చైనాకు చెందిన పోసన్ ఇంటర్‌నేషనల్, రేడియంట్ లైఫ్ ఉన్నాయి. ఇవేకాకుండా డాబర్ కంపెనీ కూడా ఈ కంపెనీపై దృష్టిపెట్టింది. అందువల్ల రాబోయే సంవత్సరం హెల్త్‌కేర్‌లలో అభివృద్ధి సాధించే రంగంగా నిలిచే అవకాశముంది.

కర్ణాటకలో ఇనుప ఖనిజం గనుల వేలం

బెంగళూరు, డిసెంబరు 31: మైనింగ్ రంగంలో కర్ణాటక ప్రభుత్వం తాజా నిర్ణయాలు తీసుకుంది. డోనీమలి, ఐరన్ ఓర్ గనులను వేలానికి పెట్టే యోచనలో ఉంది. అందుకు టెండర్లు కూడా పిలవనుంది. ఈ ప్రక్రియ అంతా మూడు వారాల్లో ముగిస్తుందని ఎన్ఎండిసి వర్గాలు వెల్లడించాయి. గతంలో కర్ణాటక ప్రభుత్వం ఈ ఐరన్ ఓర్ తవ్వకాలపై ఆంక్షలు పెట్టింది. కోర్టుల్లో చిక్కుకున్నఈ అంశం ఒక కొలిక్కి రావడం తాజాగా మళ్లీ వేలం నిర్వహించాల్సిందిగా ఆదేశాలు జారీచేయడం వల్ల కర్ణాటక ప్రభుత్వం మైనింగ్ ముందు వెళ్లేందుకు చర్యలు ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వం దురాశకు లోనై ఎక్కువ ధరలను వసూలు చేస్తుందని మైనింగ్



వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ సారి వేలంలో ఆ పరిస్థితి ఎదురుకాకపోవచ్చని భావిస్తున్నారు.

ఎస్‌బిఐ రుణం కోసం జెట్‌ఎయిర్ వేస్

ముంబయి, డిసెంబరు 31: ఆర్థిక సంక్షోభంలో కూరుకున్న జెట్‌ఎయిర్‌వేస్ నిరంతరాయంగా సేవలందించేందుకు గాను సంస్థ భారతీయ స్టేట్‌బ్యాంకు నుంచి రూ.1500 కోట్లు రుణాన్ని సాధించేందుకు బ్యాంకు అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. జెట్‌ఎయిర్ వేస్‌కు మధ్య తూర్పు దేశాల కేరియర్ ఎతిహాద్‌తో వాటా ఉంది సంస్థలో 24శాతం వాటాలను ఎతిహాద్ ఎయిర్‌వేస్ కలిగి ఉంది. ముందు రోజువారి కార్యకలాపాలు కొనసాగించి నెట్‌వర్క్‌ను పటిష్టంచేసుకునేందుకు మూలధన అవసరాలపై జెట్ దృష్టిపెట్టింది. ఇందుకోసం కొన్ని సంస్థలకు చేయాల్సిన చెల్లింపులు కూడా ఉన్నాయి. వీటికోసమే రూ.1500 కోట్లు స్వల్పకాలిక రుణాన్ని పొందేందుకు ఎస్‌బిఐతో సంప్రదింపులు జరుపుతోంది. ఇటీవలే ఎర్నెస్ట్ అండ్ యంగ్ సంస్థపై ఫోరెన్సిక్ ఆడిట్ సైతం నిర్వహించింది. ఎయిర్‌లైన్స్‌కు అతిపెద్ద బ్యాంకరుగా నిలిచిన ఎస్‌బిఐసూచన మేరకే ఈ ఆడిట్ నిర్వహించారు. ప్రస్తుతం మూలధన అవసరాలకకు నిధులు అవసరం అవుతున్నది. జెట్ ఎయిర్‌వేస్ ఎతిహాద్ ఎయిర్‌వేస్‌ను ఈ రుణంకోసం గ్యారంటీగా చూపించనున్నట్లు సమాచారం. నరేష్ గోయల్ అధీనంలోని జెట్ ఎయిర్‌వేస్ మూడు త్రైమాసికాల నుంచి సుమారు వెయ్యికోట్ల నష్టాన్ని చవిచూస్తోంది. ఈనెలలో కూడా 8052 కోట్ల రుణం చెల్లించాల్సి ఉంటుంది. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇప్పటికే రేటింగ్‌ను తగ్గించింది. దీనితో జెట్ ఎయిర్‌వేస్‌కు రుణపరపతిప్రణాళికలపై కొంత సమస్యలు ఎదురవుతున్నాయి. వ్యక్తిగత ఖాతాల రుణపరపతి ఇతర అంశాలకు సంబంధించి ఎలాంటి వివరణ ఇవ్వబోమని ఎస్‌బిఐ వెల్లడించింది. జెట్ ఎయిర్‌వేస్ సైతం ఈ రుణసమీకరణపై ఎలాటి వ్యాఖ్యలు చేయలేదు. ఎతిహాద్ ఎయిర్‌వేస్ ప్రతినిధికూడా ఊహాజనిత వార్తలపై స్పందించలేమని వెల్లడించింది. జెట్ ఎయిర్‌వేస్ అంతకుముందు 350 మిలియన్ డాలర్లు ఎతిహాద్ గ్యారంటీతో విదేశీ బ్యాంకర్లనుంచి రుణాలకు కసరత్తులుచేసింది. అయితే ఇప్పటికీ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. మరికొంత వ్యవధిపడుతుందని సంస్థ ప్రతినిధులు చెపుతు



న్నారు. ప్రమోటర్ నరేష్ గోయల్ ఆధ్వర్యంలోని ఈ సంస్థకు కొత్తగా నిధుల అత్యవసరం పడింది. 25 ఏళ్లక్రితం స్థాపించిన జెట్‌ఎయిర్ వేస్‌కు ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమించాలని గోయల్ కసరత్తులు ముమ్మరం చేసారు. ఈ నెలలోనే జరిగిన అత్యవసర బోర్డు సమావేశంలో గోయల్ తన ఉన్నతస్థాయి అధికారులకు నిధుల సేకరణపై ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. టాటాగ్రూప్‌తో జరిపిన ప్రాథమిక చర్చల్లో జెట్ ఎయిర్ వేస్‌లో కొంత మొత్తాన్ని విక్రయిం చాలని చూసింది. అయితే ఈ డీల్‌పై అసంతృప్తి వ్యక్తం అయింది. తిరిగి తన పాతమిత్రుడు ఎతిహాద్ ఎయిర్‌వేస్‌కే మళ్లీ వాటా విక్రయిం చేందుకు నిర్ణయించింది. 2013లో ఎతిహాద్ ఎయిర్‌వేస్ జెట్ ఎయిర్ వేస్‌లో 24శాతం వాటాలను కొనుగోలుచేసింది. 2060 కోట్ల పెట్టుబడితో ఈ వాటాలు కొనుగోలు చేసింది. అంతేకాకుండా 150 మిలియన్ డాలర్ల తక్కువ వడ్డీరుణాన్ని అందించింది. 50.1 శాతం వాటాను జెట్‌ప్రివిలేజ్ లాయల్టీ పథకం కింద కొనుగోలుచేసింది. దీర్ఘకాలిక రేటింగ్‌ను బి నుంచి సి కేటగిరికి ఇక్రా తగ్గించింది. నగదు లభ్యత ప్రత్యామ్నాయాలపై జాప్యం జరుగుతుండటంతో సంస్థ మనుగడ స్పష్టత లేదని పేర్కొంది. అంతేకాకుండా ఉద్యోగుల జీతాల చెల్లింపులో కూడా జాప్యం జరుగుతున్నదని, లీజులు, అద్దె చెల్లింపులు, ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీలకు చెల్లింపులు సైతం కష్టం అవుతు న్నట్లుగా ఇక్రా విశ్లేషించింది. అయినప్పటికీ నరేష్‌గోయల్ తనదైన శైలిలో ఎయిర్‌లైన్స్‌కు జవసత్వాలు పెంచాలని నిర్ణయించారు. సీనియర్ ఉద్యోగులకు కంపెనీ రెండునెలల జీతం బకాయిలను చెల్లించాల్సి ఉంటుంది. పైలట్లు, ఇంజనీర్లుసైతం ఈ కేటగిరీలో ఉన్నారు.



వార్త, విజయవాడ, మంగళవారం 1 జనవరి 2019

బంగ్లాదేశ్ ఎన్నికల్లో అవామీలీగ్ విజయఢంకా

ఢాకా(బంగ్లాదేశ్),డిసెంబరు 31: బంగ్లాదేశ్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాని షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ సునామీ విజయం సాధించింది. మొత్తం 300 మంది సభ్యులున్న పార్లమెంటుకు 267 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకుంది. ప్రతిపక్షాలు యథావిధిగా ఈ ఎన్నికల్లో భారీ ఎత్తున అక్రమాలుజరిగాయని కోర్టుకువెళతామని ఆరోపించాయి. ప్రధాన మంత్రి షేక్ హసీనా కూటమి మొత్తం స్థానాల్లోమూడొంతులకుపైగా రాబట్టుకోగలిగింది. ఎన్నికల ఘర్షణల్లో 18 మంది మృతిచెందగా 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. దేశ చరిత్రలో ఇవే అత్యంత హింసాత్మక ఎన్నికలుగా మిగిలాయి. ఎన్నికల కమిషన్ అందించిన వివరాలప్రకారం ప్రతిపక్షంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ కూటమి నేషనల్ యునిటీ ఫ్రంట్ కేవలం ఏడెనిమిది స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. 2014 పార్లమెంటు ఎన్నికలబహిష్కరించిన సుమారు 12 ఏళ్లనుంచి అధికారానికి దూరంగా ఉన్న ఈ కూటమి ఈసారి కూడా ఘోరంగా విఫలం అయింది. ప్రతిపక్షంలోని ఓకియా ఫ్రంట్ ఎన్నికల సంఘం వెంటనే ఈ అక్రమ ఎన్నికలను రద్దుచేయాలని, తిరిగి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని, నిష్పాక్షికంగా నిర్వహించాలని డిమాండ్‌చేసింది. ఫ్రంట్ ఛీఫ్ సీనియర్ న్యాయవాది కమల్ హోస్సేన్ ఈ ఎన్నికలు ఒక ప్రహసనంగా జరిగాయని, ఎన్నికల్లో అనేకచోట్ల అక్రమాలు జరిగాయని బిడిన్యూస్ డాట్‌కామ్ సైతం ఉటంకించింది. బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ జైలులో ఉన్న ఖలీదాజియా స్థానంలో పార్టీని ముందుకు నడిపించారు. ఆయన మాట్లాడుతూ ఇవాళ క్రూరమైన ఎన్నికలని అన్నారు. పక్షపాత ప్రభుత్వంలో ఎన్నికలు నిర్వహించడం కంటే స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల సంఘం నిష్పాక్షిక ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. షేక్ హసీనా పోటీచేసిన వాయువ్య గోపాల్‌గంజ్‌లో 2,29,539 ఓట్లు రాబట్టినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ప్రత్యర్థి బిఎన్‌పి అభ్యర్థి కేవలం 123 ఓట్లుమాత్రమే సాధించారు.నేషనల్ యునిటీఫ్రంట్ కొన్ని పార్టీలకు కూటమిగా నిలిచింది. బిఎన్‌పితోపాటే గోనో ఫోరమ్, జాతీయ సమాజ్‌తాంత్రిక్‌దళ్‌ఎన్, నాగోరిక్ ఓకియా ఫ్రంట్, కృషక్ శ్రామిక్ జనతా లీగ్ పార్టీల కూటమిగా వచ్చింది. హోసేన్ ఈఎన్నికలను తాము అంగీకరించడంలేదన్నారు. అనేక మోసాలు జరిగాయని, అన్ని కేంద్రాల్లోను అధికారపక్షం ఆక్రమించుకుని మరీఓట్లువేసిందని ఆరోపించారు. షేక్ హసీనా నాలుగోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆమె ప్రత్యర్థి ఖలీదా జియా మా త్రం ఎన్నికల్లో పోటీకి అనర్హత పొందడంతోపాటు ఢాకాజైలులో ఉంటున్న ఆమె భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. దేశవ్యాప్తంగా తమకు 100కిపైగా ఫిర్యాదులు అందాయని, హింసాత్మకంగా మారినట్లు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. కనీసం 21 మందిచనిపోగా సుమారు 200 మందికిపైగా తీవ్ర గాయాలపాలయినట్లు వెల్లడించారు. చనిపోయిన వారిలో ఎక్కువ మంది అధికార పార్టీ కార్యకర్తలేనని, ఇతరులు బిఎన్‌పి మిత్రపక్షాలకు చెందినవారని పోలీసులు వెల్లడించారు. సుమారు ఆరు లక్షలమంది రక్షణ సిబ్బందిని నియమించారు. వీరిలో వేలాది మంది సైనికులు, పార్లమెంటరీ బోర్డర్ గార్డులు దేశవ్యాప్తంగా సమస్యాత్మక కేంద్రాలవద్ద అదనపు బందోబస్తును నియమించారు. మొత్తం 10.41 కోట్ల మంది అర్హులైన వ్యక్తులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికలసంఘం ప్రకటించింది. 71 ఏళ్ల షేక్ హసీనా బంగ్లా పార్లమెంటుకు నాలుగోసారి ఎన్నికయ్యారు. పార్టీ ప్రభుత్వంపై ఆమె పట్టును మరోసారి నిరూపించుకున్నారు. ఎన్నికల కమిషన్ ప్రతినిధి ఎస్ఎం అసదుజ్జమాన్ మాట్లాడుతూ అవకతవకలు జరిగినట్లు కొన్ని ఫిర్యాదులు అందిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలనాయకులు మాట్లాడుతూ 15వేలమందికిపైగా కార్యకర్తలను నిర్బంధంలో ఉంచారని, పార్టీ మద్దతు



పొందేందుకు అన్నిరకాల అక్రమ మార్గాలను అవలంభించారని ఆరోపించింది. మొత్తం 17 మంది ప్రతిపక్ష అభ్యర్థులను పోలీసులు అరెస్టులుచేసారు. మరో 17 మందిని అనర్హులుగాప్రకటించారు. మానవహక్కులసంస్థలు, ఇతర అంతర్జాతీయ గ్రూప్‌ల సభ్యులు మాట్లాడుతూ ఒకరకమైన భయానక వాతావరణాన్ని సృష్టించినట్లు వెల్లడించారు. అమెరికా ఈ ఎన్నికలపై కలవరం వ్యక్తంచేసింది. బంగ్లాదేశ్ మొట్టమొదటి అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ కుమార్తె అయిన హసీనా 2014లో ఎన్నికయ్యారు. బిఎన్‌పి ఈ ఎన్నికలను బాయ్‌కాట్‌చేసింది. మొత్తంగాచూస్తే షేక్ హసీనా ప్రభుత్వం, పార్టీపై తన మద్దతును మరోసారి ఈ ఎన్నికల్లో విజయం ద్వారా నిరూపించుకోగలిగారు.

కోర్టుకు లొంగిపోయిన సజ్జన్‌కుమార్

న్యూఢిల్లీ, డిసెంబరు 31: మాజీ కాంగ్రెస్ నేత అయిన సజ్జన్‌కుమార్ 1984 సంవత్సరంలో సిక్కుల ఊచ కోతలో పాత్ర ఉందంటూ కోర్టు ఆయనకు జీవితకాల శిక్ష విధించింది. ఢిల్లీకి చెందిన కర్‌కర్‌దూమా కోర్టులో మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ అదితికార్గ్ ముందు ఆయన సోమవారం లొంగి పోయారు. ఆయనతో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మాజీ ఎమ్మెల్యే కిషోర్ కోఖర్, మహేందర్ యాదవ్‌లు కూడా లొంగి పోయారు. సిక్కుల ఊచకోతకు సంబం ధించి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సిక్కులను చంపిం చినందుకు ఆయనకు కోర్టు జీవితకాలం శిక్షను విధిం చింది.



డిసెంబరు 31 తేదీన కోర్టుకు లొంగి పోవా లని సజ్జన్ కుమార్‌ను కోర్టు ఆదేశిం చింది. ఆస్తి పాస్తులకు సంబంధించి తేల్చాల్సిన విషయాలు చాలా ఉన్నాయంటూ తనకు 30రోజుల గడువు ఇవ్వాలని సజ్జన్ కుమార్ కోర్టులో అప్పీలు వేయగా దానిని కోర్టు కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సజ్జన్‌కుమార్ సుప్రీంకోర్టులో అప్పీలు వేశారు. జీవితకాల శిక్షకు సంబంధించి వేసిన అప్పీ ల్‌పై వెంటనే విచారణ జరిపించాలని ఆయన కోరారు.

హైకోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందని ఆయన తన అప్పీల్‌లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో అప్పీల్ వేసిన సజ్జన్ కుమార్ నిర్దోషిగా తేలేందుకు సరైన సాక్ష్యాధారాలను చూపించలేక పోయారు. 2013 సంవత్సరం ఏప్రిల్ నెలలో సిక్కుల ఊచకోతకు సంబంధించి సజ్జన్‌కుమార్ నిర్దోషి అని ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. కానీ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, బాధిత కుటుంబానికి చెందిన బంధువులు కలిసి ఢిల్లీ హైకోర్టులో సజ్జన్‌కుమార్‌కు వ్యతిరేకంగా అప్పీల్ వేశారు.

ఈ పైలట్లు పదోతరగతి కూడా పాసవ్వలేదు

లాహోర్, డిసెంబరు 31: ఏ ఉద్యోగానికైనా కనీస విద్యార్హత డిగ్రీ వరకు ఉంది. కొన్ని కింది ఉద్యోగాలకైతే పదోతరగతి అయిన పాస్ కావాలి. కానీ ఏకంగా పైలెట్లుగా ఉండాలంటే అందుకు ఉన్నతమైన విద్యార్హత తప్పని సరి. అలాంటి కనీసం పదో తరగతి కూడా ఉత్తీర్ణత కాని వ్యక్తులు ఏకంగా పైలెట్లు గా చలామణి అయిపోతునా న్నరని తెలిసి పాకిస్థాన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తి అవాక్కయ్యారు. 'పది' పాసవ్వకపోతే బస్సు కూడా నడపనియ్యరు, అలాంటిది ఏకంగా విమానాలు నడుపుతూ ప్రయా ణికుల ప్రాణాలతో చెల గాటం ఆడుతున్నారా? అంటూ జస్టిస్ ఇజాజుల్ అహ్‌సాస్ నోరెళ్ళబెట్టారు. పాకిస్థాన్ అంతర్జాతీయ విమానయాన సంస్థ (పీఐఏ)లో పని చేస్తున్న వందల మంది నకిలీ ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు వెలగబెడుతున్నారని, చాలామందికి కనీస అర్హత లేదని సుప్రీం కోర్టులో దాఖలైన వ్యాజ్యాన్ని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారిస్తోంది. దీంతో ఉద్యోగుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, తమకు నివేదిక సమర్పించాలని పౌర విమానయాన సంస్థ (సీఏఏ)ను ధర్మాసనం ఆదేశిం చింది. ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపట్టిన 'సీఏఏ'కు దిమ్మ తిరిగింది. ఏడుగురు పైలెట్లవి బోగస్ ధ్రువీకరణ పత్రాలు సమర్పించారని, వీరిలో ఐదుగురు మెట్రిక్యులేషన్ కూడా పూర్తి చేయలేదని తేలింది. "4321" మంది 'పీఐఏ' ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాం. 402 మందివి పరిశీలించాల్సి ఉంది. ధ్రువీకరణ పత్రాలు సమర్పించని 50 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశాం. ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు విద్యా సంస్థలు, విశ్వ విద్యాలయాలు సహకరించడం లేదు" అని ధర్మాసనానికి 'సీఏఏ' నివేధిక సమర్పించింది.

ప్రధాని హోదాకు తగినట్లుగా మాట్లాడాలి: కుమారస్వామి


బెంగళూరు, డిసెంబరు 31: కర్ణాటకలో రైతు రుణమాఫీకి సంబంధించి ఇటీవల ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలపై కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి మండిపడ్డారు. ప్రధాని వ్యాఖ్యలు దారుణమని, దేశానికి దౌర్భాగ్యం



వంటివని అన్నారు. రైతులకు కర్ణాటక ప్రభుత్వం ఏదేదో చేస్తామని చెప్పి, చివరకు లాలిపాప్ ఇచ్చిందని.. లక్షలాది మంది రైతులు ఉంటే, కేవలం 800 మందికి మాత్రమే రుణమాఫీ చేశారని ప్రధాని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కుమారస్వామి ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ ప్రజలను తప్పు దారి పట్టించే విధంగా ప్రధాని వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రైతు రుణమాఫీ సమాచారం ఆన్‌లైన్ లో ఉందని తెలిపారు. అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 60 వేల మంది రైతులకు రూ.350 కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. మరో వారం రోజుల్లో లక్షమందికి రుణమాఫీ చేయనున్నామని చెప్పారు. వాస్తవాలను తెలుసుకునే అవకాశం ఉన్నపటికీ.. ప్రధాని హోదాలో ఉన్న మోడీ బాధ్యతను మరచి వ్యాఖ్యానిస్తున్నారంటూ మండిపడ్డారు.

జకీర్ నాయక్‌ను భారత్‌కు రప్పించడంపై దృష్టి!

న్యూఢిల్లీ: అగస్టా వెస్ట్‌లాండ్ హెలికాప్టర్ల కుంబకోణంలో దళారీగా ఉన్న క్రిస్టియన్ మిషల్‌ను మన దేశానికి రప్పించిన తరువాత కనిపిస్తున్న ఫలితంతో విప్లవవాద ఇస్లాం మత ప్రబోధకుడు జకీర్ నాయక్‌పై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పలాయనం చిత్తగించిన ఆర్థిక నేరగాళ్ళను అప్పగించాలనే ఒత్తిడి పెంచేందుకు సమాయత్తమవుతోంది. కాంగ్రెస్ అగ్ర నాయ



కురాలు సోనియాగాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ల గురించి మిషెల్ కొన్ని వివరాలు బయటపెట్టినట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌ను వేలెత్తి చూపేలా ఇది రాజకీయ రాద్ధాంతానికి దారి తీయడంతో ఇలాంటి వారిని ఇంకా ఎవరెవరిని రప్పించ వచ్చనే అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జాకిర్ నాయక్ కోసం మలేషియా సహా వివిధ దేశాల అధికార వర్గాలతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోంది. ఆర్థిక నేరాలకు పాల్పడి గానీ, ఇతర కార్యకలాపాలతో ప్రమేయం గానీ పరారీలో ఉన్నవారి వివరాలు ఆరా తీస్తోం ది. నాయక్‌ను అప్పగించేది లేదని మలేషియా ప్రధాని ఈ ఏడాది జులైలో

కోర్టు తీర్పును సవాల్ చేయనున్న నవాజ్ షరీఫ్




లాహోర్, డిసెంబరు 31: అల్-అజీజియా స్టీల్ మిల్స్ కేసులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న పాకిస్థాన్ మాజీ ముఖ్యమంత్రి నవాజ్ షరీఫ్‌కు పిఎమ్ఎల్-ఎన్ సుప్రీం ఏడు సంవత్సరాల జైలు శిక్షను విధించింది. ఇస్లామాబాద్ హైకోర్టులో ఈ వారం తీర్పును సవాల్ చేయనున్నట్లు నవాజ్‌షరీఫ్ న్యాయవాది ప్రకటించారు. అవెన్‌ఫీల్డ్ ప్రాపర్టీస్ కేసు, ఫ్లాగ్‌షిప్ ఇన్వెస్ట్‌మెంట్ కేసు, అల్-అజీజీయా స్టీల్‌మిల్స్‌కు సంబంధించి మొత్తం మూడు కేసులను నవాజ్ షరీఫ్ కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా 2017, సెప్టెంబరు 8న నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో నమోదు చేసింది. గత సంవత్సరం జూలైలో నవాష్‌షరీఫ్‌పై పనామా పత్రాల కుంభకోణానికి సంబంధించి కేసు నమోదు అయింది. ఇస్లామాబాద్‌కు చెందిన యాంటి-కరప్షన్ కోర్టు అల్-అజీజియా కేసుకు సంబంధించి 68 సంవత్సరాల నవాజ్ షరీఫ్‌కు ఏడు సంవత్సరాల జైలు శిక్షను విధించింది. కానీ ఫ్లాగ్‌షిప్ ఇన్వెస్ట్‌మెంట్ కేసులో నిర్దోషిగా తేల్చింది. జైలుశిక్షతోపాటు 2.5 మిలియన్ డాలర్లు, 1.5 మిలియన్ యూరోలు జరిమానా విధించింది. నవాజ్ షరీఫ్‌కు వ్యతిరేకంగా వచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు అప్పీల్ చేయనున్నట్లు నవాజ్ షరీఫ్ న్యాయవాది క్వాజాహరి ప్రకటించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్నో అవకతవకలున్నాయని, ఈ అప్పీలు ద్వారా కొంత వరకు మనశ్శాంతి పొందే అవకాశం ఉందని న్యాయవాది పేర్కొన్నారు. అకౌంటబిలిటీ కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ సవాల్ చేయనున్న నవాజ్ షరీఫ్‌ను ఆయన న్యాయవాదుల బృందం లాహోర్‌లోని కోట్ లాక్‌పాత్‌జైలులో కలిసి ఈ అంశంపై చర్చించారు. అంతేకాకుండా నవాజ్ షరీఫ్ కూతురు మర్యమ్ నవాజ్‌ను రాయివిండిలోని నవాజ్‌షరీఫ్ జాతి ఉమ్రా నివాస గృహంలో కలిసి ఈ కేసుకు సంబంధించి చర్చలు జరిపారు. మూడుసార్లు ప్రధాన మంత్రి అయిన నవాజ్ షరీఫ్‌కు పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు విధించింది. అతనితోపాటు ఆయన కుమార్తె మర్యమ్ నవాజ్‌కు ఏడు సంవత్సరాలు, అవెన్‌ఫీల్డ్ కేసులో ఇరుక్కున్న నవాజ్ షరీఫ్ అల్లుడికి ఒక సంవత్సరం జైలు శిక్షను విధించింది. జైలులో 63 రోజులు గడిపిన నవాజ్ షరీఫ్‌ను ఇస్లామాబాద్ హైకోర్టు వదిలివేసింది. అవినీతికి సంబంధించి మూడు కేసులు, పనామా పత్రాలకు సంబంధించి నవాజ్ షరీఫ్ కుటుంబ సభ్యులకు వ్యతిరేకంగా కేసులు నమోదు అయ్యాయి.

సెల్ఫీ దిగుతూ జలపాతంలో పడి విద్యార్థి మృతి

కటక్, డిసెంబరు 31: ఒడిశాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన భీమకుండ్ జలపాతం వద్ద ఒక విద్యార్థి సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించి నీళ్లలో పడి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాడు. కటక్‌కు చెందిన రోహన్ మిశ్రా సెల్ఫీ తీసుకోబోయి ప్రమాదవశాత్తు జలపాతం ప్రవాహంలో పడి కొట్టుకుపోయాడు. ఒడ్డున ఉన్న వారంతా రోహన్‌ను రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. పోలీసులు ఈ ప్రమాదాన్ని యాక్సిడెంట్ కేసుగా నమోదు చేశారు. గత ఆరేళ్లలో ప్రపంచవ్యాప్తంగా సెల్ఫీ తీస్తూ 250 మంది చనిపోయారని ఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సెన్స్ అధ్యయనంలో తెలిపింది. ప్రయాణం చేస్తూ, వేగంగా వస్తున్న రైలుకు ఎదురుగా నిలబడుడి సెల్ఫీ దిగుతూ, ఎత్తులో నిలబడి సెల్ఫీ దిగేందుకు ప్రయత్నిస్తూ 259 మంది వరకు చనిపోయారని ఈ పరిశోధనలో తేలింది.

కొత్త చీఫ్ సమాచార కమిషనర్ సుధీర్ భార్గవ

న్యూఢిల్లీ, డిసెంబరు 31: సమాచార కమిషనర్ ఛీఫ్ (సిఐసి)గా సుధీర్ భార్గవను ప్రభుత్వం నియమించింది. ఈయన కేంద్ర సమాచార కమిషన్‌లో బ్యూరోక్రట్స్‌గా పనిచేశారు. సుధీర్ భార్గవతోపాటు మరో నలుగురు సమాచార కమిషనర్లుగా ప్రభుత్వం నియమించింది. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి యశ్వర్ధన్‌కుమార్ సిన్హా, ఐఆర్ఎస్ మాజీ అధి కారిని వనజ ఎన్. సర్నా, ఐఎఎస్ మాజీ అధికారి నీరజ్ కుమార్ గుప్తా, మాజీ లా సెక్రటరీ సురేష్ చంద్రలను సమాచార కమిషనర్లుగా నియమించేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ ఆమోదం తెలిపారు. సిన్హా 1981-బ్యాచ్ భారత విదేశాంగ సర్వీసు అధికారి. లండన్‌లో ఆయన భారత హైకమిషనర్‌గా ఉండేవారు. సిన్హా పాట్నాలోని సెంట్ మిచేలిస్ హైస్కూల్‌లో, ఢిల్లీలోని సెంట్ స్టీఫెన్స్ కాలేజీలో చదువ ుకున్నారు. సిన్హా విదేశాంగ శాఖలో చాలా ముఖ్యమైన పదవులను అధిష్టించారు. ముఖ్యంగా పాకిస్థాన్- ఆఫ్ఘనిస్థాన్- ఇరాన్ డివిజన్‌లకు సంబంధించి బాధ్యతలు నిర్వహించారు. నాలుగు సంవత్సరాలు అడిషనల్ సెక్రటరీగా ఉన్నారు. సిఐసిలో ఉన్న సభ్యులలో మహిళ ఒక్కరే. 1980-బ్యాచ్ భారతీయ రెవెన్యూ సర్వీసు (కస్టమ్స్ అండ్ ఎక్సైజ్) ఆఫీసర్‌గా సర్నా పనిచేశారు. అంతేకాకుండా సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్(సిబిఇసి)కి ఛీఫ్‌గా పనిచేశారు. నీరజ



కుమార్‌గుప్తా 1982-బ్యాచ్ ఐఎస్ ఆఫీసర్. ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో సెక్రటరీగా పనిచేశారు. సురేష్ చంద్ర ఇండియన్ లీగల్ సర్వీస్ ఆఫీసర్. 2018లోనే ఆయన యూనియన్ లా సెక్రటరీ పదవి నుంచి రిటైర్డ్ అయ్యారు. 2018లో రిటైర్డ్ అయిన వీరందరిని ప్రభుత్వం సమాచార కమిషనర్లుగా నియమించింది.


గర్భిణికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన కేసు: రక్తమిచ్చిన యువకుడి ఆత్మహత్య!

తమిళనాడు, డిసెంబరు 31: తమిళనాడులో తీవ్ర కలకలం రేపిన గర్భిణికి హెచ్ఐవీ రక్తం ఎక్కించిన ఘటనలో ఎలుకల మందు తిని ఆత్మహత్య యత్నం చేసిన రక్త దాత (19) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూశాడు. తనకు తెలియకుండానే తప్పు చేశానన్న మనస్తాపంతో ఆ యువ కుడు ఆత్మహత్యకు యత్నించిన సంగతి తెలిసిందే. అపస్మారక స్థితిలో ఉన్న అతడిని కొన్ని రోజుల క్రితం రామనాథపురంలోని ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం మదురై రాజాజీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలిం చారు. 'గ్యాస్ట్రో ఇంటెస్టినల్ బ్లీడింగ్' కారణంగా అతను చనిపోయాడని వైద్యులు తెలిపారు. తమ వద్దకు తీసుకువచ్చే సరికే అతని ఆరోగ్యం క్షీణించిందని, ఈ ఉదయం అంతర్గత రక్తస్రావం పెరిగి కన్నుమూశాడని డీన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఎస్ షణ్ముగసుందరం తెలిపారు. కాగా, నవంబర్‌లో అతను రక్తాన్ని దానం ఇవ్వగా, శరీరంలో హెచ్ఐవీ వైరస్ ఉందన్న సంగతి అతనికి



తెలియదు. ఆపై రక్త పరీక్షల్లో విషయం బయట పడగా, అప్పటికే అతనిచ్చిన రక్తాన్ని పరీక్షించ కుండానే ఓ గర్భిణికి ఎక్కించేశారు వైద్యులు. ఆ ఘటన తమిళనాట తీవ్ర కలకలం రేపింది.

భారత్‌లో పెరుగుతున్న చలి గాలులు




న్యూఢిల్లీ, డిసెంబరు 31: వాతావరణంలో తేమ శాతం బాగా పెరిగిపోవడంతో చలిగాలుల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. దేశవ్యాప్తంగా సీజన్ సగటు కంటే తక్కువ ఉష్ణోగ్రతలే నమోదవుతున్నాయి. పొగమంచు కారణంగా బరేలీ, కూనూరులో 25 మీటర్లు, ఢిల్లీలోని పాలం, లుధియానా, పటియాలా, ఆలీగడ , కొడైకనాల్‌లో 200 మీటర్ల దూరానికి మించి ఏమి కనిపించడం లేదు. ఉత్తరాధిరాష్ట్రాల్లోని రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లో నీరు గడ్డకట్టుకుపోతోంది. కశ్మీరులోయ,లద్దాఖ్ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు కాస్త పెరిగాయి. మైనస్ 7.2 డిగ్రీల నుంచి ఐదు డిగ్రీలు పెరిగి 2.4 డిగ్రీలు నమోతవుతున్నాయి. ఢిల్లీ, హరియాణా, చండీగడ్‌లలో చలిగాలులు తీవ్రంగా ఉన్నాయి. మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, మరాత్వడాలలోనూ చలిగాలులు వీస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో ఆదివారం పొగమంచు దట్టంగా అలుముకుంది. అరుణాచల్‌ప్రదేశ్, అసో ం, మేఘాలయ, తమిళనాడు, కేరళ, అండమాన్-నికోబార్ దీవుల్లో వరా ్షలు పడ్డాయి. మహారాష్ట్ర, మరాత్వాడా, కోస్తాంధ్ర, తెలంగాణ, రాయలసీమ, కర్ణాటక, లక్షద్వీప్‌లో పొడి వాతావరణం కొనసాగుతోంది. ఒడిశాలోని 18 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పది డిగ్రీల దిగువకు పడిపోయాయి. రాజధాని భువనేశ్వర్‌లో ఈ సీజన్‌లోనే అత్యల్పంగా 8.2 డిగ్రీలు; పర్యాటక ప్రాంతాలైన దరింగిబాడి, కందమాల్‌లో మూడు డిగ్రీలు నమోదయ్యాయి. తీవ్రమైన చలిగాలుల తీవ్రతకు తాళలేక ఉత్తరాఖండ్‌లోని రాయివాలా జిల్లాలో ముగ్గురు ఆరుబయట చనిపోయారని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ శిబిరాల్లో చలిమంటలు(నెగళ్ళు) ఏర్పాటు చేయాలని ఉత్తరాఖండ్ నిర్ణయించింది. ఎముకలు కొరికే చలి దేశ రాజధాని డిల్లీలో నిరాశ్రయురాలైన ఓ మహిళ ప్రాణాలను బలి తీసుకుంది. స్థానిక మండీహౌస్ మెట్రో స్టేషన్ సమీపంలో పాదచారుల బాటపై ఆమె మృతదేహాన్ని పోలీసు గస్తీబృందం గుర్తించింది. మృతురాలి వివరాలు తెలియలేదు.

సరిహద్దుల్లో చొరబాటు కుట్ర భగ్నం!

శ్రీనగర్, డిసెంబరు 31: జమ్మూకశ్మీర్‌లో సరిహద్దుల నుంచి భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు పాకిస్థాన్ దళాలు ప్రయత్నించగా భారత సైనికులు తిప్పి కొట్టారు. నాగౌమ్ సెక్టార్‌లో ఎల్‌ఓసి వద్ద భారత సైనికుల పోస్ట్‌లపై దాడులు చేసేందుకు పాకిస్థాన్ బార్డర్ యాక్షన్ బృందం(పాక్ బీఏటీ) ప్రయత్నించింది. దీంతో వెంటనే స్పందించిన మన బలగాలు ఎదురు దాడికి దిగి పాక్‌కు చెందిన ఇద్దరు చొరబాటు దారులను మట్టుబెట్టారు. మృతుల నుంచి పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, పాక్‌లో తయారైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మీ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీ దాడికి కుట్ర పన్ని చొరబాటుకు యత్నించారని అధికారులు బావిస్తున్నారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో సైనికులు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చొరబాటుదారులు సాధారణ పాకిస్థాన్ సైనికులు ధరించే దుస్తులు ధరించి ఉన్నారని.. ఎల్‌ఓసి వెంబడి ఉన్న దట్టమైన అడవుల గుండా భారత్‌లోకి ప్రవేశించాలని ప్రయత్నించారని తెలిపారు. వారి కదలికలను గమనించి మన సైనికులు వెంటనే కాల్పులు ప్రారంభించారని.. రాత్రంతా కాల్పులు కొనసాగాయని వెల్లడించారు. చొరబాటుకు యత్నించిన మరికొందరు తప్పించుకుని ఉంటారని అనుమానిస్తున్నారు. భారత సరిహద్దు రక్షణ దళం కూడా కొందరు



చొరబాటు దారులను చూసిందని తెలిపారు. చొరబాట దారుల మృత దేహాలను తీసుకెళ్లాని పాకిస్థాన్ సైన్యానికి సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాల్పులు జరుగుతున్న సమయంలో పాక్ ఆర్మీ ఈ చొరబాటుదారులకు పూర్తి మద్దతు ఇచ్చిందని చెప్పారు. సకాలంలో స్పందించి చొరబాటుదారుల కుట్రను భగ్నం చేసినందుకు ఆర్మీ అధికారులు సైనికులను ప్రశంసించారు.





Career
విద్య-ఉపాధి-వికాసం



నీలో నీవు చూసుకుంటే, అద్భుతాలు సృష్టించవచ్చు

ప్రతీవ్యక్తికి ఏదోఒక దాంట్లో ఆసక్తి ఉంటుంది. దానిని గమనించి మన కెరీర్‌ను కూడా అదేవిధంగా ప్లాన్ చేసుకుంటే తిరుగుండదని నిపుణులంటున్నారు. చాలామంది పక్కవారు ఇది చెప్పారనో లేదా తల్లిదండ్రులు చెప్పారనో కోర్సులను ఎంచుకొని అటువైపు ప్రయాణం సాగిస్తుంటారు. కాని అది సరైన పద్ధతి కాదు. చాలామంది తమకు నప్పే కెరీర్‌ను ఎంచుకోవగంలో పొరపాట్లు చేస్తారు. కెరీర్ ఎంపికలో విద్యార్థులు పూర్తి అవగాహనతో అడుగులు వేయలేకపోతున్నారు. మరి సరైన కెరీర్‌ను ఎంచుకోవడానికి ఏం చేయాలో దీనిలో తల్లిదండ్రుల పా త్ర తదితర అంశాలను తెలుసుకుందాం.

కెరీర్ ఎంపికలో సరైన నిర్ణయం తీసుకున్నప్పుడే కెరీర్ మారథాన్‌లా సాగుతుంది లేదంటే స్ప్రింట్ తరహాలో త్వరగా ముగిసిపోతుంది. కాబట్టి కెరీర్ ఎంపికలో అన్ని కోణాల్లో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఇప్పటికీ చాలా మంది మూసధోరణిలోనే వెళ్తున్నారు. ఇది ఎంతమాత్రం సరైనదికాదు. కెరీర్ ప్రయాణం నిచ్చెనలా సాగాలి. అంతేకానీ, ఎదుగూబొదుగూ లేని తిన్నని రేఖలాకాదు.

చెప్పుడు మాటలు వినకండి.. ఇతరులను అనుసరించకండి... ఎవరి సలహానో స్వీకరించకండి... కానీ మీలో మిమ్మల్ని చూసుకుంటూ మీలోని అపారమైన అద్భుత శక్తిని అంచనా వేసుకోవడానికి ప్రయత్నించండి. అందుకోసం వ్యక్తులను, వ్యవస్థను చదవడం అలవాటు చేసుకోవాలి. నిరతరం మీ కలల సాకారానికి ప్రయత్నాలు చేసుకుంటూ ఉండాలి. మీలో వచ్చే పరిణామాన్ని, అంచనా వేసుకుంటుండాలి. మీ శక్తికి నిరంతరం పదను పెడుతుండాలి. అంతేకాని సమయాన్ని వృథా చేసుకుంటూ బాధపడుతూ కూర్చోకూడదు. ప్రతివారిలోనూ ఒక కళ ఉంటుంది. దాన్ని వెలికి తీయడానికి ప్రయత్నించండి. దాంతో మీలో నిరాశ, నిస్పృహలను కూడా దూరం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.. మీకు నచ్చిన అంశాన్ని ఎంపిక చేసుకుని అందులో కృషి చేస్తే మీకు సమయం కూడా క్షణాల్లా గడిచిపోతుంటుంది. అందుకు మిమ్మల్ని మీరు తక్కువగా అంచనావేసుకుంటే ప్రమాదంలో చిక్కుకుపోతారు జాగ్రత్త!

కెరీర్ ఎంపికజరిగుతోందిలా

కోర్సులో చేరడం దగ్గర నుంచి కెరీర్ ఎంపికవరకూ విద్యార్థులను తల్లిదండ్రులు, స్నేహితులు, చుట్టూ ఉన్న సమాజం, జాబ్‌మార్కెట్ ఇలా అనేక విషయాలు ప్రభావితం చేస్తాయి.

తల్లిదండ్రులు: తమ స్వీయ అనుభవం, అవగాహన ఆధారంగా పిల్లల చదువు, కెరీర్‌ను నిర్ణయిస్తున్నారు. తమ కలలను పిల్లల ద్వారా సాకారం చేసుకోవాలని చూస్తుంటారు.

జాబ్ మార్కెట్: కెరీర్ ఎంపికలో తల్లిదండ్రుల తర్వాత జాబ్ మార్కెట్ ప్రభావం అధికంగా కనిపిస్తోంది. ఏ కోర్సులో చేరితే చదువు పూర్తికాగానే అధిక వేతనంతో ఉద్యోగం లభిస్తోందో దాన్నే ఎంచెకోవడానికి ఆసా క్తం ఎక్కువగా ఉంది. కెరీర్ ఎంపికలో విద్యార్థులను ఎక్కువగా ప్రభావితం చేసేదిదే.

నెట్‌వర్క్ : కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్, పరిచయమున్న వ్యక్తులు ఈ కేటగిరీలోకే వస్తారు. వీరిలో క్లోజ్ ఫ్రెండ్స్ ప్రభావం కెరీర్ ఎంపికపై అధికంగా ఉంటుంది. స్నేహితులు చేరిన కోర్సును ఎంచుకోవడం ద్వారా ఫ్రెండ్స్‌తో కలిసి ఉండొచ్చనే ఆశతో చాలా మంది తమ సొంత ఆసక్తులను దూరం పెడుతున్నారు. చిన్నప్పటి నుంచి డ్రాయింగ్ ఇష్టపడే వ్యక్తి డిజైన్‌డొమైన్‌లో, పరికరాల పట్ల ఆసక్తి చూపే వ్యక్తి ఇంజినీరింగ్ వైపే ఉంటుంది. కారణం అలవాట్లు, ఇష్టాలను కెరీర్‌కు జతచేయడమే. చాలామంది విన్నదాని ఆధారంగా, ఎలాంటి అధ్యయనం చేయకుండా లోతుగా అలోచించకుండా కెరీర్‌పై నిర్ణయానికి వస్తుంటారు.

ఎంచుకోండిలా

వేలల్లో ఆప్షన్లు వాటిలో మీకు నప్పే మీరు మెచ్చే కెరీర్‌ను ఎంచుకోవటం క్లిష్టమైన పనే!ఇష్టాలు, సామర్థ్యాలతోపాటు కొన్ని శాస్త్రీయ పద్ధతులను అనుసరించి కెరీర్ పరంగా సరైన నిర్ణయం తీసుకోవచ్చు. దీనికిగాను పరిశీలించాల్సిన అంశాలు..



సహజసామర్థ్యం: ప్రతి ఒక్కరూ కొన్ని పనులను ఇతరులతో పోల్చితే సులభంగా, వేగంగా చేయగలుగుతారు. ఈ సహజ సామర్థ్యాన్ని పనిచేసే చోట ప్రదరి ్శంచగలిగితే మంచి వేతనాలతో పాటు పదోన్నతులు దక్కుతాయి. అందుకే సహజ సామర్థ్య ప్రదర్శనకు వీలున్న కెరీర్‌ను ఎంచుకునేందుకు ప్రయత్నించాలి.

ఆత్మపరిశీలన: ఆసక్తులు, సాఫ్ట్‌స్కిల్స్, అభిరుచులు, విలువలు, వ్యక్తిత్వం తదితరాల ఆధారంగా తమకు సరిపోయే కొన్ని రంగాలు, కెరీర్‌ల జాబితా సిద్ధం చేసుకోవాలి. అదేవిధంగా ఆయా కెరీర్‌ల పట్ల పరిశోధన చేయడం ద్వారా ఓ జాబితాను రూపొందించుకోవచ్చు. ఆ జాబితాలోని కెరీర్‌ల పై పరిశోధన చేయడం, ఆయారంగాల్లో పనిచేస్తున్న వారి అభిప్రాయాలు తీసుకోవడం ద్వారా జాబితాను కుదించొచ్చు. దీనికోసం లింక్డిన్ బాగా ఉపయోగపడుతుంది. లిస్టులోని కెరీర్‌లు, రంగాలను ఒక్కొక్కటిగా పరిశీలించుకుంటూ ప్రతికూల, సానుకూల అంశాలను రాసు కోవాలి. స్వీయ బలాలు, బలహీనతల ఆధారంగా విశ్లేషణ చేయాలి. అవస రమైతే కెరీర్ టెస్టుల ఆధారంగా స్వీయ విలక్షణతలను గుర్తించగలిగితే సరిపోయే కెరీర్‌ను ఎంచుకోవడం తేలికవుతుంది. అదేవిధంగా కెరీర కౌన్సి లర్లను సంప్రదించడం ద్వారా సరైన కెరీర్‌ను ఎంచుకునే అవకాశముంది.

ప్రణాళిక: ప్రతి విద్యార్థి కెరీర్ పరంగా పక్కా ప్రణాళిక, లక్ష్యాలను కలిగి ఉండాలి. అప్పుడే కెరీర్ సోపానంలో ముందువరుసలో ఉంటారు. ఉదాహరణకు మీ తక్షణ, ప్రథమ లక్ష్యం బిజినెస్ అనలిస్ట్ కావడమైతే తర్వాతి లక్ష్యాలు వరుసగా ఐటి సపోర్ట్ మేనేజర్, డైరెక్టర్ ఆఫ్ సపోర్ట్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ సపోర్ట్ కావాలి. ఇలా ఎప్పటికప్పుడు స్థిరమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటిని సాధించేందుకు ప్రయత్నించినప్పుడే కెరీర్ నిచ్చెనలో పైకి చేరతారు.

జిపివి ఫార్ములా...

కెరీర్ పరంగా గిఫ్ట్స్, ఫ్యాషన్స్,వాల్యూస్(జిపివి) ఫారు ్మలాను అనుసరించాలి. ఏయే రంగంలో ఏ విధమైన గ్రోత్ ఉంటుంది. స్వీయ ఇష్టాలు ఏరంగం వైపు వెళ్లమంటున్నాయి. తదితర అంశాలను తప్పనిసరిగా పరిశీలించాలి. కెరీర్ ఎంపికలో విలువలను వదులుకోవాల్సి న అవసరం లేదు. విలువలకు భంగం కలగని కెరీర్‌ను ఎంచుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది.

కొత్తదనం: డాక్టర్, లాయర్, టీచర్, కంప్యూటర్ ఇంజినీర్ ఇలా ఎప్పుడూ సంప్రదాయ కొలువులేనా యువత కెరీర్ ఎంపికలో కొత్తదనంపైనా దృష్టిపెట్టాలి. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక కొత్తకొలువులు అందుబాటులో ఉన్నాయి. ఆయా ఉద్యోగాల్లో స్థిరపడటం ద్వారా ఇతర రంగాలతో పోలి ్చతే త ్వరగా ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుంది.

ఇంటర్న్‌షిప్: కెరీర్ ఎంపికలో ఇంటర్న్‌షిప్ స్పష్టతనిస్తుంది. ఇంటర్న్‌షిప్ ద్వారానే డొమైన్‌లో నైపుణ్యాలు లభించడంతోపాటు శాశ్వత కొలువు దక్కే అవకాశం ఉంటుంది. నెట్‌వరి ్కంగ్ పెరిగి కెరీర్‌పరంగా భవిష్యత్తులో ప్రయోజనం ఉంటుంది.

పరిశీలనద్వారా: కెరీర్ ఎంపికలో తప్పులను దిద్దుకునే ఎలాంటి శాస్త్రీయ పద్ధతులు అందుబాటులో లేవా? అనేప్రశ్న చాలా మంది లో తలెత్తేదే. కొంత రీసెర్చ్, ఇతర అంశా ల పరిశీలనద్వారా కెరీర్ ఎంపికలో శాస్త్రీయంగా వ్యవహ రించొచ్చు.

నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి

నీ ముందు భగవంతుడు, నీకు విద్య నేర్పిన గురువు నిలబడి వున్నారు. ముందుగా నిలబడి వున్నారు. ముందుగా నీవెవరికి నమస్కరిస్తావు? అని అడిగితే ఉత్తమ విద్యార్థి చెప్పే సమాధానం ఏమిటో తెలుసా? ముందుగా గురువుగారికే నమస్కరిస్తాను. ఎందుకంటే ఆ భగవంతుడి గురించి నాకు కనీస అవగాహన కల్పించింది ఆ గురువే కదా" పై చిన్న సంఘటనని బట్టి మనకేం అర్థమవు తుంది?



మనం నేర్చుకునే విద్య చాలా గొప్పదని విశదమవుతుంది. అంటే మనం జీవితంలో ఎప్పుడూ నేర్చు కుంటూ వుండాలి. జ్ఞానతృష్ణ తీర్చుకుంటూ వుండాలి. ఈ ప్రపంచంలో ఎంత పెద్దజ్ఞాని అయినా ఇంకా నేర్చుకోవాల్సింది వుంటుంది. నేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదు. వృద్ధులైనా' నడివయస్కులైనా సంబంధం లేదు. వృద్ధులైనా, నడివయసువారైనా నేర్చుకుంటూనే వుండాలి. విజ్ఞానం తరగని గని లాంటిది. ఎంత నేర్చుకున్నా ఇంకా మిగిలే వుంటుంది. ఒక ప్రముఖ డాక్టర్ పేరుకు సర్జన్ అయినా మెడికల్ రంగంలో అన్ని మేగజైన్‌లు క్షుణ్ణంగా చదువుతారు. ఆయన వయసు 60 సంవతాలైనా ఇప్పటికి రాత్రి పన్నెండూ, ఒంటిగంట దాకా విజ్ఞాన తృష్ణ కోసం అన్నిసబ్జెక్టులు, అన్ని విషయాలు తెలుసుకుంటారు. చాలా మంది వ్యాధిపీడితులు ఎంతోమంది డాక్టర్లని కలిశారు. వారి జబ్బేమిటో ఏ డాక్టరూ చెప్పలేక పోయారు అలాంటిది పైన చెప్పిన డాక్టర్‌గారిని కలవగానే ఆయన రోగమేమిటో తేలికగా కనిపెట్టేవారు. ఇదంతా ఎలా సాధ్యమైంది? నిరంతర విజ్ఞాన తృష్ణవల్ల. ఎంతోమంది పేరు గాంచిన ప్రొఫెసర్లు, కొమ్ములు తిరిగి డాక్టర్ల సైతం విఫలం కావడానికి కారణం- వారు ఎప్పటికప్పుడు వైద్యరంగం లో జరిగే కొత్త పోకడలు తెలుసుకో కపోవడమే, బావిలో కప్పలా ఎప్పుడో20 సంవత్స రాల క్రితం చదివిన చదు వుతో వారు కాలక్షే పం చెయ్యడమే. ఈ పరిస్థితికి కార ణం కాబట్టి విజయాని కికావల్సింద ల్లా నిరంతర జ్ఞానతృష్ణ, తదను గుణంగా విజ్ఞానాన్ని పెంచుకొని నిజజీవితంలో ఉపయోగించడమే.

కౌమారపు అద్భుత కలే జీవితానికి పునాది

కౌమారము

1.కౌమారదశ సమగ్రమైనది. ఎందుకంటే అన్ని వికాసాంశాలను సూచిస్తుంది. 2. అన్ని వికాసాంశాలు ఉన్నతస్థాయికి చేరుకునేదశ.



యౌవనారంభదశ

1.యౌవనారంభదశ సంకుచితమైనది. ఎందుచేతనంటే కేవలం శారీరక మార్పులనుమాత్రమే సూచిస్తుంది.

2. లైంగిక పరిణితీసే పెరుగుదల హార్మోన్లదశ.

కౌమారదశ 13 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకు ఉంటుంది.

మనోవిజ్ఞాన శాస్త్రవేత్తల ప్రకారము కౌమారదశ

ఈ దశను కిశోరప్రాయ దశ అనికూడా అంటారు.

ఈ దశను Teenaga అని కూడా అంటారు. కౌమారదశను సందిగ్దవయసు అనికూడా అంటారు. Adolence అనే ఆంగ్ల పదం 'అడోల్సియర్' అనే latin పదము నుండి వచ్చింది. అడోల్సియర్ అనగా పరిపక్వతకు రావడము (To grow into mmaturity) కొహ్లర్ ప్రకారము శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక, లైంగిక సమస్యలను అదిగమిస్తూ సర్దుబాటు చేసుకొనే దశ కౌమారదశ. బి.స్టాన్లీహాల్‌కౌమారదశనుఒత్తిడి(Stress), ప్రయాస(Stain), కలత(Storm),జగడాలతో (Steife)కూడుకున్న దశగా పేర్కొన్నాడు. పిల్లవానివలెనా లేదా వయోజనుల వలె ఉండవలెనా అనే సందిగ్ద స్థితిలో శిశువు కౌమారదశలో ఉంటాడు.

శారీరకవికాసము: శరీరములోని మార్పులు తీవ్రస్థాయిలో జరుగుతాయి. (Growth Spurt Stage)బాలురలో శుక్రకణోత్పత్తి, బాలికలలో అండోత్పత్తి ప్రారంభమవు తుంది.

మానసిక వికాసము: ప్రజ్ఞావికాసము పతాకస్థాయికి చేరుకుంటుంది. ఈదశలో స్వైరకల్పన, పగటి కలలు కనడం ఎక్కువ. ఈ దశలలో శిశువు కార్యకారక సంబంధం తెలుసు కుంటాడు. అమూర్త భావనలు అర్థం చేసుకుంటాడు. ఆలోచన, ఊహ,స్మృతి, సృజనాత్మకత అభివృద్ధి చెందుతాయి. ప్రకల్పన, నిగమాత్మక వివేచనం ఈ దశలో కన్పిస్తుంది.

భాషావికాసము: ఈ దశ నాటికి 40 పదాలను తెలుసుకుంటారు. అమూర్త పదాలను అర ్థము చేసుకుంటారు. ఈ దశలో ఆలోచన, ఊహాశక్తి పెరగడము వల్ల కవితలు, రచనలు చేయగలుగుతారు.

ఉద్వేగవికాసము: తీవ్ర ఒత్తిడికి గురవుతారు. ఉద్వేగ అస్థిరతకు లోనవుతారు. ఉద్వేగాలు తీవ్రస్థాయిలో ప్రకటిస్తారు. ఈ దశలో కోపము, ప్రేమ అనే ఉద్వేగాలు ఎక్కువగా వ్యక్తము చేస్తారు. పరీక్షల పట్ల వ్యాకులత (Anxiety)ఉంటుంది. ఈ దశలో సినీతారలను, క్రీడాకారులను అమితంగా ఆరాధించి వారి చిత్రపటాలను సేకరించి అనుకరించడానికి ప్రయత్నిస్తారు. వారిని అభిమానిస్తారు. ఈ లక్షణాలను నాయక ఆరాధన(Hero worship), నాయికి ఆరాధన(Heroin worship)

సాంఘికవికాసము: ఈ దశలోని గుంపులు అసాంఘిక వికాసాన్ని కలిగిస్తాయి. ప్రియమైన స్నేహితులు, అంటిపెట్టుకునేజట్లు, వ్యవస్థీకృత సమూహాలు, పెద్దసమూహాలు, కౌమానులు సామాజిక బాధ్యతను స్వీకరిస్తారు. ఎరిక్‌సన్ ప్రకారం ఈ దశలో పాత్ర గుర్తింపు,పాత్ర సంక్షోభం అనే లక్షణాలు కన్పిస్తాయి. కౌమారుల సాంఘిక వికాసంకు చెందిన ముఖ్యమైన లక్షణం గుర్తింపు.

నైతిక వికాసము: ఈ దశలో కౌమారులు తమంతట తాము నైతిక విలువలు అలవర్చుకుంటారు. వయోజన దశ వచ్చేసరికి ఎవరి ప్రవర్తనపై వారు నియంత్రణ తెచ్చుకుంటారు.

లైంగిక వికాసము: ఈ దశలో రెండు రకాల కన్పిస్తాయి. ఎ)ప్రాథమిక లైంగిక లక్షణాలు పునరుత్పాదక అవయవాలలో పరిపక్వత

గౌణ లైంగిక లక్షణాలు

బాలికల గొంతు మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. బాలుర గొంతు గంభీరత్వాన్ని సంతరించుకుంటుంది. అన్నాఫ్రాయిడ్ ప్రకారము దమనము చేయబడ్డ లైంగిక వాంఛలు కౌమార దశలో ప్రస్ఫుటమవుతాయి.

-విజె

రైల్వేలో 14,033ఖాళీలు

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే జోన్లు/ ప్రొడక్షన్ యూనిట్లలో ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజినీర్ తదితర పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు(ఆర్ఆర్‌బి) దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. **అర్హతలు:** గుర్తింపుపొందిన బోర్డు/ యూనివర్సిటీ నుంచి సంబంధిత విభాగం/ బ్రాంచీల్లో మూడేండ్ల డిప్లొమా లేదా బ్యాచిలర్ ఆఫ్ఇంజినీరింగ్, పిజిడిసిఎ, బిఎస్సి, (కంప్యూటర్‌సైన్స్) ప ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బిసిఎ, బిటెక్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో బిఎస్సి, బిఇ/బిటెక్ లేదా డిఓఇఎసిసిబి లెవల్ కోర్సు సర్టిఫికెట్ ఉండాలి. **వయోపరిమితి:** 2019 జనవరి 1 నాటికి 18 నుంచి 33ఏండ్ల మధ్య ఉండాలి. ఎస్సి/ ఎస్టి లకు ఐదేండ్లు, ఒబిసిలకు మూడేండ్లు పిహెచ్‌సిలకు పదేండ్ల సడలింపు ఉంటుంది. **పేస్కేల్:** 35,400/-, **ఫీజువివరాలు:** జనరల్/ ఒబిసి అభ్యర్థులు రూ.500/- ఎస్సి, ఎస్టి, పిహెచ్‌సి, ఎక్స్‌సర్వీస్మ్యాన్/ ఇబిసి, మహిళలకు రూ.250/- **ఎంపికవిధానం:** రెండుదశ ల్లో పరీక్ష ఉంటుంది. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ద్వారా **దరఖాస్తులు ప్రారంభ తేదీ:** 2019 జనవరి 2 నుంచి, **దరఖాస్తు ఆఖరుతేదీ:** 2019 జనవరి 31. **మొత్తం పోస్టులు:** 14,033, **విభాగా లవారీగా ఖాళీలు:** జూనియర్‌ఇంజినీర్-13,034. ఐటిజూనియర్ ఇంజినీర్-49, డిపోమెటీరియల్ సూపరిండింట్-456, కెమికల్‌అండ్‌మెటలర్జికల్‌అసిస్టెంట్-494. **వెబ్‌సైట్** : www. eeebsecunderabad. nic.in



ఎన్ఎఆర్ఎల్, చిత్తూరులో..

గాదంకి (చిత్తూరు) లోని నేషనల్ ఆట్మాస్ఫిరిక్ రిసెర్చ్ ల్యాబొరేటరీ (ఎన్ఎఆర్ఎల్) తాత్కాలిక ప్రాతిపదికన కింద ప్రాజెక్టు పర్సనల్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు-ఖాళీలు: రిసెర్చ్ అసోసియేట్ (ఆర్ఎ) / పోస్ట్ డిక్టొరల్ ఫెలో (పిడిఎఫ్) -03 జేఆర్ఎఫ్-04 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఎంఇ/ఎంటెక్/ఎంఎస్సి (ఇంజినీరింగ్) , పిహెచ్‌డి, సిఎస్ఐఆర్-యూజిసి నెట /గేట్/ జామ్/ జెస్ట్ ఉత్తీర్ణత. **వయసు** : జేఆర్ఎఫ్ ఖాళీలకు 30 ఏళ్లు, ఆర్ఏ/ పిడిఎఫ్ ఖాళీలకు 35 ఏళ్లు మించకూడదు. ఆన్‌లైనఖ **దరఖాస్తుకు చివరి తేదీ:** జనవరి14 **హార్డు కాపీలను పంపడానికి చివరితేదీ:** జనవరి 20

వెబ్‌సైట్: https:www.nari.gov.in/

National Atmospheric Research Laboratory

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email: vaarthacareer@gmail.com

అన్నవరం ఇఒ పదవీ విరమణ



ఇఒ జితేంద్రను సత్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం, ప్రభాతవార్త ప్రతినిధి: విధినిర్వహణలో చిరస్థాయిగ నిలిచిపోయే నిర్ణయలు తీసుకోవడంతోపాటు ప్రతి ఒక్కరిని తన సొంతవాళ్ళుగా భావిస్తూ విధులు నిర్వహించే వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అన్నవరం ఇ.ఓ మరిశెట్టి జితేంద్ర పదవీవిరమణ చేయడం జరిగింది. దేవస్థానం ఉద్యోగులు, ఆలయ ధర్మకర్త, కార్యవర్గసభుయలు యావన్నంది మధ్యలో ఈ సభ ఘనంగా నిర్వహించడమైనది. జితేంద్ర చేసిన 12నెలల కాలంలో భక్తులకు సేవచేయడం, భవిష్యత్తులో భక్తులకు ఎటువంటి అసౌకర్య కలుగకుండా ట్రస్టీ సభ్యులు సహకారంతో 2 కళ్యాణ మండపాలకు శంఖుస్థాపన చేయడంతో 138గదుల కాటేజిని నిర్మించుటకు నిర్ణయం తీసుకోవడం విశేషం అంటూ ఆర్.జె.సి రామచంద్ర మోహన్ కొనియడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామి వారి రత్నగిరి ప్రదక్షిణకు సుమారు 2లక్షల మంది పాల్గొనే విధంగా చర్యలు చేపట్టి కనులపండుగగా జరపడం గమనార్హం అంటూ పలువురు ప్రశంసించారు. ఎమ్మెల్యే పరువుల సుబ్బారావు మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి సహజంగా రావడమైనప్పటికి ఇటువంటి మృదుస్వభావి, స్నేహశీలి పదవి విరమణ చేయడం అత్యంత బాధతో కూడినదని జితేంద్ర చేసిన సేవలు గతంలో ఏ కార్యనిర్వహణాధికారి చేసియుండ లేదని అతనిని కొనియాడారు. వారి కుమారుడు శ్రీకర్ మాట్లాడుతూ అనతి కుమారినిగా జన్మించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానంటూ, నాకు జితేంద్ర తండ్రిగా కాకి ఒక గురువుగా సలహాలు, సూచనలు ఇస్తూ భవిష్యత్తు కార్యాచరణ దృష్టిసారించాలని దశదిశ నిర్దేశించేవారంటూ వారు గవర్నమెంటు ఉద్యోగిగా ఉన్నత పదవులు చేపట్టినప్పటి నుండి పదవీవిరమణ జరగే వరకూ కూడా ఎటువంటి స్థిరాస్తులు కలిగి ఉండకపోవడం అతని నిజాయితీకి తార్కానం అని కొనియాడారు. ఈ సభకు అడిషనల్ దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్, ఆలయ ధర్మకర్త రాజాఐ.వి.రోహిత్, ఎమ్మెల్యే పరువుల సుబ్బారావు, ధర్మకర్తల మండలి సభ్యులు మట్టే సత్యప్రసాద్, అవసరాల వీర్రాజు, కొత్త కొండబాబు, సింగిలిదేవి సత్తిరాజు, డిప్యూటీ అసిస్టెంటు కమీషనర్ డి.ఎల్.వి.రవికుమార్, భీమవరం మావూళ్ళమ్మ దేవస్థానం ఇ.ఓ. శ్రీచక్రధరరావు, అప్పన్నపల్లి దేవస్థాణం ఇ.ఓ.మూర్తి, మద్ది ఆంజనేయస్వామి దేవస్థానం ఇ.ఓ.శివ, రాష్ట్ర దేవాలయ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు శ్రీధర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేయుచున్న జితేంద్ర మాట్లాడుతూ నేను విరమణ చేయుచున్న సమయంలోనే నా పదవిని చేపట్టడానికి వచ్చిన వేంద్ర త్రినాధరావుకు కృతజ్ఞుతలు తెలుపుతూ ఫైలు పై సంతకము చేయడం జరిగింది.

తెలుగువారికి వైఎస్ జగన్ శుభాకాంక్షలు

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త : తెలుగు రాష్ట్రాల ప్రజలందరికి ఏపి ప్రతిపక్షనేత, వైఎస్సార్సీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2019 తెలుగు ప్రజలకు ఆనందాల సంవత్సరం కావాలని, ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని, సంపద, సమృద్ధి కలుగాలని వైఎస్ జగన్ ఆక్షాంక్షించార. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ప్రతిక ప్రకటన విడుదల చేసింది. ఈ యేడాది ఏపి ప్రజల జీవితాల్లో మంచి మార్పులకు దారి తీయాలని ఆయన కోరుకున్నారు. ఈ నూతన సంవత్సరం ఏపిలో సుపరిపాలన అందుతుందని, విలువలులేని అవకాశవాదుల నుంచి రాష్ట్రానికి విముక్తి కలుగుతుందన్నారు. రాజకీయాల్లో పరిపాలనలో కొత్త ధోరణికి నూతన సంవత్సరం శ్రీకారం చుడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరి హృదయాన్ని స్పృశించేలా ఉంటాయన్నారు.

చంద్రబాబుపై కోర్టు ధిక్కారం కేసు పెట్టాలి

❖ వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదాను కోరుతూ వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యులు పార్లమెంటు ముందు ధర్నాకు దిగారు. గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేసిన ఎంపి విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకహోదా ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల పాటు కేంద్రంలో మోదితో అంటకాగింది వ్యభిచారమా, కాపురమా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాలుగు లక్షల కోట్ల రూపాయలు దోపిడి చేశారని ఆరోపించారు. వైఎస్ జగన్‌రెడ్డి సిఎం కాగానే తిన్నదంతా కక్కిస్తామని హెచ్చరించారు. హైకోర్టు విభజనపై తప్పుడు సమాచారం ఇచ్చిన చంద్రబాబుపై కోర్టు ధిక్కారణ కేసు నమోదు చేయాలని విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ కోసమే హైకోర్టు విభజించారని చెప్పడంతో చంద్రబాబుకు మంత్రిభ్రవించిందని అనడానికి నిదర్శమన్నారు. ఏపి ప్రత్యేక హోదా కోసం ప్రధాని మోదికి కెసిఆర్ లేఖ రాస్తానని అనడం తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. కెసిఆర్‌తో పాటు హోదాకు ఎవ్వరూ మద్దతు ఇచ్చినా తీసుకుంటామని అన్నారు. ట్రిపుల్ తలాక్ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని వైఎస్సార్సీ రాజ్యసభలో డిమాండ్ చేశారు. బిల్లులోని పలు అంవాలను సెలెక్ట్ కమిటీ పరిశీలన చేయాలని ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు.

జనవరి 28న తిరువారూర్ అసెంబ్లీ నియోజక వర్గానికి ఉప ఎన్నిక

చెన్నై, డిసెంబరు 31: తమిళనాడులోని తిరువారూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జనవరి 28న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓట్ల లెక్కింపును అదే నెల 31న చేపడతారు. గత ఆగస్టు 7న డిఎంకె అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి మరణంతో తిరువారూర్‌కు ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. తిరువారూర్‌కు ఉప ఎన్నికను ప్రకటించగానే ఎన్నికల కోడ్‌కు అమలులోకి వచ్చిందని తమిళనాడు ప్రధాన ఎన్నికల అధికారి సత్యబ్రత సాహూ తెలిపారు. ఉప ఎన్నికకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను జనవరి 3న విడుదల చేస్తారు. నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ జనవరి 10, ఆ మరుసటి రోజు నామినేషన్లను పరిశీలిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు జనవరి 14గా నిర్ణయించారు. ఈ ఉప ఎన్నికకు సంబంధించి అన్ని పోలింగ్ బూత్‌లలో ఇవిఎంలు, వివిపాట్‌లను ఉపయోగించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

కాలుష్య నియంత్రణ ల్యాబ్ 23న విశాఖలో ప్రారంభం: మంత్రి శిద్దా రాఘవరావు

అమరావతి, డిసెంబర్ 31, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రూ.22 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో అధునాతనంగా నిర్మించిన ల్యాబ్‌ను ఈనెల 23వ తేదీన ప్రారంభించనున్నట్లు అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. సోమవారం సచివాలయంలో కాలుష్య నియంత్రణ మండలి మరియు అటవీ శాఖ అధికారులతో మంత్రి శిద్దా రాఘవరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. అన్ని రకాల పర్యావరణ అనుమతులను ఆన్‌లైన్ చేయటమే కాకుండా రాష్ట్రంలోని పరిశ్రమలను పిసిబి అధికారులు అత్యాధునిక సాంకేతికతతో నిరంతరం తనిఖీలు చేస్తున్నారని, కాలుష్య కారక పరిశ్రమలను గుర్తించి వాటి మీద చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యునల్, న్యూఢిల్లీ వారి ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో 5 హెక్టార్లకు లోపల ఉన్న పరిశ్రమల యాజమాన్యం స్టేట్ లెవెల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ ద్వారా పర్యావరణ అనుమతులు పొందవచ్చని తెలిపారు. ఇంతకు ముందు ఈ అధికారం జిల్లా కలెక్టర్లకు ఉండేదని తెలిపారు. అటవీశాఖ గురించి సమీక్ష చేస్తూ ఎర్రచందనం స్మగ్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించవలసిందిగా ఆదేశించారు. నగరవాసులు, పల్లెవనాలు, ఎకోటూ రిజం, టెంపుల్ టూరిజం ప్రాజెక్టు పనులు పురోగతిని గురించి అడిగి తెలుసు కున్నారు. పనులను వేగంగా పూర్తిచేయవలసిందిగా పిసిసిఎఫ్‌ని ఆదేశించారు.

రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చిన ఏడాది

రివ్యూ-2018

కడప, డిసెంబర్ 31ప్రభాతవార్త: 2018 రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఖరీఫ్, రబీ పంటలు చేతికి అందకుండానే పోయింది. పెట్టిన ఖర్చులు తీరకుండానే అప్పులను మిగిల్చింది. వరుస కరువుతో కడప అతలాకుతలమైంది. ఏడాది పాటు ఖరీఫ్‌లో 65 శాతం, రబీలో 75 శాతం వర్షపు లోటు మిగిల్చింది. ఆ ఏడాది అంతా వరుణ దేవుడు పగపట్టారు. మార్చి, ఏప్రిల్‌ల్లో అకాల వర్షం కురిసి భారీ ఈదురు గాలులు, వడగండ్ల వానతో అరకొరతో సాగు చేసిన పంటలను సర్వనాశనం చేసింది. ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయి, మామిడి, నిమ్మ తోటలను నేలమట్టం చేసింది. రైతులను కొలుకోలేనిదెబ్బ తీసింది. ఈ ఏడాది అయిన రైతులకు కలిసి వస్తుందని ఆశిద్దాం. 2018లో ఖరీఫ్ ఒక లక్షా 33 వేల 5 వేల హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయవలసి ఉండగా 35 శాతం మాత్రమే వివిధ పంటలు సాగు చేశారు. వర్షాలు కురవక పోవడంతో వేసిన పంటలు కళ్లేదుటే నిట్టనిలువునా ఎండిపోయాయి. భూగర్భ జలం పూర్తిగా ఎండిపోయింది. జిల్లాలో ఎక్కడ చూసిన చెరువులు ఏడారి తలపించే సాగు కావలసిన భూమి బిడులుగా మారిపోయాయి. అరకొరగా సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధరలేక రైతులు లబో దిబోమన్నారు. రబీలోనైనా వర్షాలు కురిసి పంటలు సాగుకు వస్తాయని రైతులు ఆశపడ్డారు. రైతుల ఆశలు ఆడియాశలు చేస్తూ వరుణ దేవుడు ముఖం చాటేశారు. ఎగువ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయం నిండడంతో అక్కడినుంచి నీటిని రాయల సీమకు తరలించడంతో జిల్లాలోనే కొన్ని మండలాలు మాత్రం భూగర్భజలం కొద్దివరకు పైకి వచ్చింది. కేసీ కెనాల్ ఆయకట్టు కింద సుమారు 60 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. పులివెందుల నియోజక వర్గంలో కొన్ని మండలాలకు గండికోట, మైలవరం నీటితో పంటలు సాగుచేశారు. మిగిలిన ప్రాంతాల్లో త్రాగునీటికి కూడా గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందిపాలయ్యారు. పశువులకు మేత దొరకడం కూడా గగనంగా మారింది. మార్చి 30వ తేదీ శుక్రవారం రాత్రి శ్రీ కోదండరామస్వామి కళ్యాణం ఉత్సవం వైభవంగా జరుగుతున్న సమయంలో రాత్రి 8 గంటల నుండి వీచిన భారీ గాలులకు, వర్షానికి రాజంపేట నియోజక వర్గంలో ఉద్యాన పంటలు అరటి, బొప్పాయి, మామిడి తోటలకు తీవ్ర నష్టం జరిగింది. సుమారు 665 ఎకరాలలో అరటి, 172 హెక్టార్లలో దోసపంట, 20 హెక్టార్లలో మామిడి పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ఏ ప్రిల్ 22, 24, 25వ తేదీల్లో అకాల వర్షం, ఈదురు గాలులతో కడప జిల్లాలోని రాజంపేట, రైల్వేకోడూరు నియోజక వర్గాలలో ఉద్యాన పంటలు నేల రాలిపోయాయి.



పుల్లంపేట, రాజంపేట, చిట్వేలి, ఒంటిమిట్ట మండలాల్లో భారీగా నష్టం వాటిల్లింది. సుమారు 150 కోట్ల పైబడి పంట నష్టం జరిగింది. ప్రభుత్వం అరకొరగా పంట నష్టం చెల్లించారే తప్ప రైతులను ఆదుకోవడంలో విఫలమైందని చెప్పవచ్చు. గత ఏడాది అధిక శాతంవలన మామిడి పూతపై తెగులు విజృంభించడంతో వేల రూపాయలు ఖర్చుచేసిన ఫలితం లేకుండా పోయింది. అరటి పంటలు చేతికి వచ్చిన ధరలు లేక రైతులు తోటలనే వదిలేశారు. రాయచోటి ప్రాంతంలో టమోట పంటలకు పెట్టింది పేరు ధరలులేక పంటలను పశువులకు మేతగా వదిలేశారు. పెండ్లిమర్రి, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో పూలతోటలకు ప్రసిద్ధి. ఇక్కడ పండించిన పంటలు చెన్నై, బెంగళూరు, తెలంగాణ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ఈ ఏడాది ధరలు లేకపోవడంతో పూత తోటలను రైతులు వదిలేసిన పరిస్థితి. డిసెంబర్ 6 గురువారం ఇంటర్ మినిస్టియల్, కరువు బృందం జిల్లాలో పర్యటించింది. వివిధ పంటలు ఛాయచిత్రాలను చూసి చెల్లించి పోయారు. వివిధ మండలాల్లో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. త్రాగునీరు కూడా దొరకని పరిస్థితిని చూసి కరువు బృంధం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. పశువులకు మేత కూడా దొరకడం గగనమైందనే విషయాన్ని కరువు బృంధానికి జిల్లా ప్రజలు వివరించారు. కడప జిల్లాను కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వ సహాయం మాత్రం పెద్దగా లేదని చెప్పవచ్చు. కరువు వచ్చిన ప్రతి ఏడాది అధికారులు రావడం, పోవడమే తప్ప రైతులకు ఒరిగిందేమి లేదని రైతులు పెదవి విరిచారు. సుమారు 274 కోట్లు సహాయం కావాలని జిల్లా కలెక్టర్ హరికిరణ్ కేంద్ర బృందానికి తెలపడం జరిగింది. ఇంత వరకు ఎటువంటి సహాయం అందలేదని కరువు బృంధం పర్యటించిపోయిన ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే రాయచోటి, బద్వేలు ప్రాంతాల్లోని గ్రామీణ ప్రజలు బ్రతుకుదెరువు కోసం వివిధ రాష్ట్రాలకు తరలివెళ్లారు. రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు, కడప, ప్రొద్దుటూరు నియోజక వర్గాల్లో ప్రజలు బ్రతుకుదెరువు కోసం కడుపు చేతపట్టుకొని కన్న ఊరును, కట్టుకున్న భార్యను, తల్లిదండ్రులను, బిడ్డలను వదిలి గల్ఫ్ ప్రాంతాలకు సుమారు 83 వేల మంది వెళ్లినట్లు అంచనా. ఈ ఏడాది అయిన వర్షాలు బాగా కురిసి రైతులకు మంచి జరుగుతుందని ఆశిద్దాం.

చంద్రబాబు మేనిఫెస్టో అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

వైఎస్సార్సీ నేత బాలశౌరి డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని వైఎస్సార్సీ నేత బాలశౌరి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన వైఎస్సార్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిది శ్వేతపత్రాలను విడుదల చేసిన చంద్రబాబు, వైఎస్సార్సీ ఎంఎల్‌ఏలను ఎన్ని కోట్లతో కొనుగోలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు కట్టడంలో చంద్రబాబు విఫలమయ్యారని, హైకోర్టు కట్టలేక సాకులు వెతుతున్నారన్నారు. ధర్మపోరాట దీక్షకు అర్థం లేకుండా చేశారని దూయబట్టారు. గతంలో సోనియాను దయ్యామన్న చంద్రబాబుకు ఇప్పుడు ఆమె అలా కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. వైఎస్సార్సీ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వరకు ఏ పార్టీతో పొత్తు పెట్టుకోలేదని స్పష్టం చేశారు. కానీ చంద్రబాబు అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారన్నార. ఒంటరిగా పోటీ చేసే సత్తా తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి ఉందన్నారు.

దివంగత ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖరరెడ్డి, ఎన్‌టిఆర్, జయలలిత బయోపిక్‌లు తెరకెక్కుతన్నాయని, ఈ తరుణంలో ఏపి సిఎం చంద్రబాబు నాయుడు బయోపిక్ కూడా తీస్తే మహానగరంలో మాయగాడు, యూటర్న్ మోసగాడు అనే పేర్లు పెట్టవచ్చునని తెలిపారు. 2019లో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్ ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ సిఎం కెసిఆర్ మాటల్లో భావం కరెక్టుగానే ఉందని, జెసి దివాకర్‌రెడ్డి మాట్లాడినప్పుడు చంద్రబాబు ఎందుకు ముసిముసిగా నవ్వాడని, ఇది మీ సంస్కారమా? అని ప్రశ్నించారు. అప్పుడు జెసి వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదన్నారు.

విలేకరుల సమావేశంలో తెలంగాణ సిఎం కెసిఆర్, చంద్రబాబు నాయుడి తీరును ప్రస్తావిస్తూ, ఘాటైన విమర్శలు చేయడం, ఈ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందిస్తూ కెసిఆర్ సభ్యత లేకుండా మాట్లాడారని వ్యాఖ్యానించడం ఎలా అంటూ ప్రశ్నించారు.

కొత్త ఏడాది సామాన్యుడే రాజవ్వాలి

పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో తెలుగు ప్రజలందరికీ జనసేన పార్టీ చీఫ్ కొణిదల పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు సోమవారం ఒక ప్రకటనలో కొత్త ఆశలకు ఊపిరిపోస్తూ 2019 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా తెలుగు ప్రజలకు తన తరపున, జనసైనికుల తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తున్నాని చెప్పారు. గడచిన ఏడాది అనుభవాలను ప్రేరణగా తీసుకొని నూతన నిర్ణయాలతో ముందడుగు వేద్దామన్నారు. ఈ కొత్త సంవత్సరంలో సామాన్యుడే రాజై వెలగాలని పేర్కొన్నారు. మానవీయ పాలనకు, నవ చరితకు ఇది శ్రీకారం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్‌కల్యాణ్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

విజయవాడలో నేడు 100 రోజుల యాక్షన్ ప్లాన్ :

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మంగళవారం విజయవాడలో పార్టీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయను న్నారు. విజయవాడలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ సమావేశంలో 100 రోజుల్లో జనసేన పార్టీ పటిష్టత, ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పవన్ కల్యాణ్ యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేయనున్నారు. ఈ సమావేశానికి పార్టీ నియోజకవర్గాల కో ఆర్డినేటర్లు హాజరుకా నున్నారు. ఇటీవల కుటుంబంతో కలిసి యూరప్ దేశ పర్యటనకు వెళ్లిన పవన్ కల్యాణ్ దాన్ని పూర్తి చేసుకుని హైదరాబాద్ చేరుకున్నారు. దీంతో మంగళవారం విజయవాడలో జనసేన పార్టీ సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పన చేయనున్నారు.

విజయవాడ ఫ్లైఓవర్‌కు తొలగిన అడ్డంకులు

- ఇక ట్రాఫిక్ క్రమబద్ధీకంణ
- బెంజి సర్కిల్లో భారీ గడ్డర్ల ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న నగరవాసులు

అమరావతి, డిసెంబర్31, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన అనంతరం అమరావతి నిర్మాణాన్ని మొదలుపెట్టి విజయవాడ నగరానికి అధికార్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తాకిడి పెరిగి నగరంలో ట్రాఫిక్ పద్మవ్యూహంగా మారిన తరుణంలో నిత్యం రద్దీగా ఉన్న బెంజిసర్కిల్లో ఫ్లైఓవర్ పనులు సోమవారానికి తీరిపోయాయి. బెంజి సర్కిల్ పరిసరాల్లో ఉన్న ప్రముఖులు ఇండ్ల యజమానులు అక్కడి సరి వ్సీరోడ్డు, ఫ్లైఓవర్ అప్రోచ్‌కు స్థలాలు ఇవ్వడానికి నిరాకరించడంతో ఫ్లైఓవర్ పనులు నత్తనడకలో జరిగేవి. జాతీయ రహదార్ల ప్రభుత్వ అధికారులు పలుమార్లు స్థలాల యజమానులు, గృహాల యజమానులతో చర్చించినా కొలిక్కి రాలేదు. వారు ఏకంగా తమ స్థలాలను ఇండ్లకు అడ్డంకులు తొలగించుకోవడానికి జాతీయ మానవ హక్కుల కమీషన్‌ను కూడా ఆశ్రయించారు. అయితే ఫ్లైఓవర్ వలన నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గిపోవడంతోపాటు ఫిర్యాదు దారులకు ప్రభుత్వం న్యాయం చేస్తామనడంతో సమ్మతించి జాతీయ రహదారుల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన వారంతా అధికారుల హామీలకు సమ్మతించి వారి ఫిర్యాదులను ఉపసంహరించుకునేందుకు సోమవారం యజమానులంతా జాతీయ రహదారి ఉన్నతాధికారులకు పలువురు జాతీయ అధికార్లు, రోడ్డు భవనాలశాఖ అధికారులు రెండురోజుల్లో ఫ్లైఓవర్ పరిసరాలతోపాటు రద్దీప్రాంతాలన్నింటిని న్యాయం చేస్తామని యజమానులకు హామీ ఇవ్వడంతో బెంజి సర్కిల్‌వద్ద ఫ్లైఓవర్‌కు గడ్డర్లను



బెంజిసర్కిల్ వద్ద శరవేగంతో నిర్మాణానికి నోచుకుంటున్న భారీ ఫ్లైఓవర్

ఏర్పాటు చేశారు. ప్రతిపాదిత సేకరణ జాబితాలో భవనాల కొలతలను ఆర్ అండ్ బి బృందం సేకరించింది. జాతీయ రహదారి వెంట బెంజిసర్కిల్ జంక్షన్ దాటిన తర్వాత వేదిక కల్యాణ మండపం, సితార టవర్ల మీదుగా ఎస్వీఎస్ కల్యాణ మండపం దాటే వరకు భూమిని సేకరించనున్నారు. అ పరిసర ప్రాంతాల్లో ఉన్న స్థలంలో అప్రోచ్‌ను పూర్తిగా నిర్మించలేని పరిస్థితి ఏర్పడుతోందని సరీ వ్సు రోడ్డు, అప్రోచ్‌కోసం ఎంత వరకు అవసరమవుతుందో జాతీయ రహదారుల శాఖ కొలతలు వేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న 25 భవంతుల యజమానులకు అన్యాయం జరుగుతుండడంతో వారికి న్యాయం చేయనున్నారు.

బెంజీ సర్కిల్ నిర్మాణం నత్తనడకలో నడవడమే కాకుండా ఒక దశలో ఫ్లైఓవర్ నిర్మాణం నిలిచిపోతుందేమోనని అధికారులు అనుమానాలు వ్యక్తం చేశారు. అందుకు కారణం ఆ పరిపర ప్రాంతాల్లో ఉన్న యజమానులు తిష్టవేసుకొని తమ భవనాలకు అన్ని ఆటంకాలేనని తమకు న్యాయం జరిగే వరకు న్యాయపోరాటానికి కూడా సిద్ధపడ్డారు. ఈ నేపథ్యంలో అధికారులు సంప్రదింపుల తర్వాత యజమానుల నుంచి సానుకూలత లభించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భవన, స్థల యజమానులు నష్టపోకుండా ఉండడానికి జాతీయ రహదారుల సంస్థ ఐదేళ్ళుగా ఈ ప్రాంతంలో నమోదైన అత్యధిక రిజిస్ట్రేషన్ విలువకు రెండురెట్ల పరిహారాన్ని ఇవ్వడానికి ప్రణాళికను రూపొందించారు. అయితే కొంతమంది పరిహారం పెంచాలని డిమాండ్ చేస్తుండగా మరికొంతమంది ఫ్లైఓవర్ వలన అందరికి ఉపయోగమని అధికారులు ఇచ్చిన హామీకే కట్టుబడి ఉన్నారు. అక్కడి భవన, స్థల యజమానులు అధికారుల హామీలతో బెంజి సర్కిల్ ఫ్లైఓవర్ వయాడక్ట్ పూర్తిచేసి వాటికి సమాంతరంగా సర్వీసురోడ్డు, అప్రోచ్ పనులను ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మిస్తున కాంట్రాక్టరే బాధ్యతలు తీసుకోవాలని యజమానులు అధికారుల ఎదుట ప్రస్తావించగా అధికారులు కూడా సమ్మతం వ్యక్తంచేశారు. ఇదిలా ఉండగా ఫ్లైఓవర్ దిగువన బెంజిసర్కిల్, నిర్మల, రమేష్ హాస్పటల్ జంక్షన్లలో గడ్డర్ల ఏర్పాటు పనులు చకచకా జరిగిపోతున్నాయి. గత మూడు రోజులుగా సంబంధిత కాంట్రాక్టరు కార్మికులు రాత్రింబవళ్ళు గడ్డర్ల పనుల్లో నిమగ్నమై ఉన్నారు. రేపోమాపో నిర్మల కాన్వెంట్ జంక్షన్‌లోను, చిట్టచివరిగా రమేష్ ఆస్పత్రి జంక్షన్‌లో గడ్డరను ఏర్పాటు చేసి ఫ్లైఓవర్ వయాడక్ట్ పూర్తిగా కలపనున్నారు. గడ్డర్లకు క్రాస్ భీమ్‌ల కోసం కాంక్రీట్ పనులతో పాటు ఫ్లైఓవర్‌కు అసంపూర్తి పనులను శ్లాబ్‌ను వెనువెంటనే పనులను పూర్తి చేస్తున్నారు. మొత్తంమీద బెంజి సర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి అడ్డంకులు తొలగడంతో విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలు మరికొన్ని రోజుల్లో తీరనున్నాయి.

2019వ సంవత్సరంలో భారీ పోరాటాలు చేస్తాం

- రాష్ట్రంలో టిడిపి, వైఎస్సార్సీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలి
- సిపిఎం, సిపిఐ రాష్ట్ర నాయకులు మధు, రామకృష్ణ

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 31, ప్రభాతవార్త: రానున్న 2019వ సంవత్సరం పోరాటాల ఫల సంవత్సరంగా ఉంటుందని రాష్ట్ర సీపీఎం కార్యదర్శి పి.మధు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయిగూడెంలో సోమవారం సాయంత్రం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, నూతన రాజకీయ ప్రత్యామ్నాయం కోసం బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్, వైసీపీలు కాదు - సీపీఎం, సీపీఐ, జనసేనలే ప్రత్యామ్నాయం నినాదంతో పోలవరం నియోజకవర్గ బహిరంగ సభ జరిగింది. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.రవి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ మునీర్ అధ్యక్ష వర్గంగా సభ జరిగింది. ముఖ్య వక్తలుగా పాల్గొన్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ 2019 పోరాటాల కార్యక్రమాన్ని వివరించారు. రాష్ట్రంలో సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. జనవరి 8, 9 తేదీలలో కనీస వేతనాల అమలుకోసం చేస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జనవరి 9వ తేదీన గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి దేశంలోను, రాష్ట్రంలోను ఏఏ సంవత్సరాలలో ఏయే పోరాటాలు చేశారో వివరించారు. 2019లో ఈ పోరాటాలను భారీస్థాయిలో చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం, వైఎస్సారసీపీ పార్టీల మధ్య బందీ అయ్యారని, రాబోయే ఎన్నికల్లో వీరిని ఎదుర్కోవాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టుతో నిర్వాసితులకు గిరిజనులు చాలా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ముంపు మండలాల్లో కనీసం విద్యా, వైద్య సౌకర్యం కూడా లేదని విమర్శించారు. ప్రతీ సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తూ సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ వారమైనా గిరిజనుల కోసం సమీక్ష నిర్వహించారని ప్రశ్నించారు. గిరిజనులకు భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం చేయలేదని ఆరోపించారు. చక్రవడ్డీతో వసూలు చేస్తామని చంద్రబాబును హెచ్చరించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు మునిగిపోతాయనే



పాదయాత్రల్లో పాల్గొన్న నాయకులు

భావంతో ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర విభజనలో కేంద్రం ప్రకటించిన హామీలను నేటి వరకు అమలు జరగలేదని ఆరోపించారు. 55 వేల కుటుంబాలు నుండి ప్రాజెక్టు కోసం భూములను గుంజుకున్నారని విమర్శించారు. నిర్వాసితులైన గిరిజనులలను గత ఎంతో కాలం నుండి సాగు చేసుకుంటున్న గిరిజనుల భూములను తీసుకొని పంపిణీ చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీంతో గిరిజనులు గిరిజనుల మధ్య గొడవలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన మూడు రాష్ట్రాల్లో బీజేపీ కొట్టుకుపోయిందని ఎద్దేవా చేశారు. దేశంలో పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ వలన కార్పోరేటర్లే లాభం పొందారని విమర్శించారు. నరేంద్రమోదీ కేంద్రంలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగం కల్పించలేదని అన్నారు. పోలవరం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం, జనసేనల అభ్యర్థిని గెలుపొందుతారని మధు అన్నారు. మరో ముఖ్యవక్త, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం త్యాగం చేసిన గిరిజనులకు, నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం రూ. 30 వేల కోట్లు చెల్లించాలని ప్రభుత్వ అధికారులు చెప్పినా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలుచేయడం లేదని విమర్శించారు. అమరావతిలో 53 వేల ఎకరాలను రాజధాని కోసం గుప్పిట్లో పెట్టుకుని సింగపూర్ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తున్నారని విమర్శించారు. జిల్లాలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రౌడీ ఎమ్మెల్యేగా ఏ శాఖాధికారిని కొట్టకుండా ఉన్నారని? ప్రశ్నించారు. చంద్రబాబు కళ్లున్న కబోతు అని వ్యంగ్యంగా అన్నారు. అనంతపురంలో జరిగిన హింసాకాండను హోంమంత్రి చినరాజప్ప చర్యలు తీసుకోకపోవడం సమంజసంగా లేదని, వీరికి మంత్రి పదవి ఎందుకని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్వేతపత్రాలు ఎందుకు విడుదల చేస్తున్నారని ప్రశ్నించారు. ఆయన అధికారంలోకి వచ్చాక 13 జిల్లాల్లో 470 మండలాల్లో ఒక ఎకరమైనా భూమిని పంపిణీ చేశారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో గద్దెనెక్కాలని ఒకరు ప్రయత్నిస్తూ పాదయాత్రలు చేస్తున్నారని అవహేళన చేశారు. నువ్వు దిగు, నేను ఎక్కుతా అని జగన్మోహనరెడ్డి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. జగన్మోహనరెడ్డికి 63 మంది ఎమ్మెల్యేలు ఉండగా అసెంబ్లీకి వెళ్లకుండా నెల నెల జీతం తీసుకుంటున్నారని ఆరోపించారు. రోజా అసెంబ్లీకి వెళ్లను, జబర్దస్తకు పోతాను అనే విధంగా ప్రవర్తిస్తోందని అవహేళన చేశారు. మిగిలిన వైఎస్సారసీపీ ఎమ్మెల్యేలు బిర్యానీలు తిని పడుకుంటున్నారని అన్నారు. 2018లో ఇదే చివరి పోరాట సభ అని, 2019కి ఇక్కడి నుంచే ఉద్యమాలకు నాంది పలుకుతున్నామని రామకృష్ణ తెలిపారు. జనవరి 3, 4 తేదీలలో ఢిల్లీలో పార్లమెంటు ముందు ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ, సీపీఎం, జనసేన పార్టీల నాయకులు మంతెన సీతారాం, చింతకాయల బాబూరావు, కరాటం సాయి చంద్ర మోహన్, దేగా ప్రభాకర్, పెన్మెత్స అప్పలరాజు, శుక్లబోయిన రాంబాబు, జమ్మి శ్రీనివాస్, డీఎన్ సాగర్, సృజన, లోక్‌సత్తా నాయకులు మానికల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కుంభమేళా ఉత్సవాలకు యుపి ప్రభుత్వం ఆహ్వానం

అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: జనవరి 15 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగలో జరిగే కుంభమేళ ఉత్సవానికి హాజరుకావాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తరుపున ఆ రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి సతీష్ మహానా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి ఆహ్వానం అందజేశారు. యుపి సిఎం యోగి ఆధిత్యనాధ్ తరపున మహానా సిఎంను ఉండవల్లిలోని నివాసంలో కలిసారు. అలాగే అత్యంతవైభవంగా వారణాసిలో జనవరి 21న ంచి మూడు రోజులపాటు జరిగే ప్రవాస భారతి దినోత్సవానికికూడా హాజరుకావాలని చంద్రబాబును కోరారు. ఈ సందర్భంగా యుపి మంత్రి సతీష్ మహానా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో 'మీరే నాకు స్ఫూర్తి' అంటూ చంద్రబాబును ఆయన ప్రశంసలతో ముంచెత్తారు. ప్రజలకు సేవచేయాలన్న తపనతో నిరంతరం విశ్రమించనినేత మీరని అభినందించారు. పాలనద్వారా అనునిత్యం ప్రజలకు మంచి చేయడానికి మీరుపడుతున్న తపన ఆదర్శనీయమన్నారు. ఆనాడు మీరు హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని తాను గతంలో యుపి పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అమలుచేశానని గుర్తు చేసుకున్నారు. మీ హయాంలో రాష్ట్రాభివృద్ధి, పాలనా వ్యవహారాల్లో సాధిస్తున్న విధానంతో మిమ్ములను సిఇఒ అని ముద్దుగా పిలుచుకునే వారమని స్మరించుకున్నారు. ఈ సమావేశంలో సిఎం కార్యదర్శులు రాజమౌళి, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా 'తన్నీరు ముదు ఉత్సవం'



తిరుమల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీవైష్ణవ భక్తాగ్రేసరుడు శ్రీవారి సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు తిరుమల నంబిని స్మరించుకుంటూ సోమవారం తిరుమలలో తన్నీరు ముదు ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు. శ్రీవారి ఆలయంలో అధ్యయనోత్సవాల ముగింపు సందర్భంగా తన్నీరు ముదు ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. డిసెంబరు 7న ప్రారంభమైన అధ్యయనోత్సవాల్లో భాగంగా 22న రోజు కణ్ణిమన్ శిరుత్తాంబు, 23వ రోజు రామానుజ నూత్రం దాదా, 24వ రోజు శ్రీవరాహస్వామివారి సాత్తుమొర, 25వ రోజు తన్నీరు ముదు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం శ్రీమలయప్పస్వామివారు ఆలయప్రదక్షిణంగా వాహన మండపానికి చేరుకున్నారు. తిరుమల నంబి ఆలయ ంనుంచి ప్రదక్షిణంగా తిరుమల నంబి వంశీకులు శిరస్సుపై బిందెల్లో ఆకాశగంగ తీర్థాన్ని వాహన మండపానికి తీసుకువచ్చారు. అక్కడ నుంచి వేదమంత్రోచ్ఛరణ నడుమ జీయర్ స్వాములు, ఆచార్య పురుషులు, ప్రబంధ పండితులు పవిత్ర తీర్థ జలంతో ఆలయంలోకి వేంచేచేసి, అనంతరం తిరుమలనంబి వంశీకులు స్వామివారి మూలవిరాట్టు పాదాలపై అమరివున్న బంగారుతొడుగునకు పవిత్ర అకాశగంగ జలంతో అభిషేకంచేశారు. ఈ సందర్భంగా వైదికులు తిరుమలనంబి రచించిన తిరుమొళిపాశురాలను పారాయణం చేశారు.

కెసిఆర్ వ్యాఖ్యలపై రగులుతున్న నిరసన జ్వాలలు

- పలుచోట్ల దిష్టిబొమ్మలు దగ్ధం
- కొనసాగుతున్న ఆందోళనలు
- నల్ల రిబ్బన్లతో నిరసన ప్రదర్శనలు

అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ముఖ్యమంత్రి చంద్రబాబుపై మూడు రోజుల క్రితం తెలంగాణ సిఎం ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై తెలుగుతమ్ముళ్లలో ఆవేశం కట్టలు తెంచుకుని నిరసన వ్యక్తం చేస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారు. సోమవారం విజయవాడ, కొండపల్లి, మూలపాడుతోపాటు రాష్ట్రంలో పలుప్రాంతాల్లో నల్లరిబ్బన్లు మూతికి కట్టుకుని నిరసనలు నిర్వహించారు. చంద్రబాబుపై కేసిఆర్ చేసిన వ్యాఖ్యలను టిడిపి నాయకులు కేసిఆర్‌పై ప్రతి ఆరోపణలు చేస్తూ కెసిఆర్ బాబు పుణ్యమాని మంత్రివర్గంలో చోటు సంపాదించుకున్నారని తెలుగుదేశం పార్టీద్వారా రాజకీయ యోగం సంపాదించి నేడు బాబును విమర్శించడం దిగజారుడుతనంగా బాబుపై ఘాటుగా





సోమవారం కొండపల్లిలో దున్నపోతుకు కెసిఆర్ చిత్రపటం తగిలించి నల్లరిబ్బన్లు మూతికి కట్టుకుని నిరసనలు తెలుపుతున్న తెలుగుతమ్ముళ్లు, మూలపాడు సెంటర్లో కెసిఆర్ దిష్టిబొమ్మను దమనం చేస్తున్న దృశ్యం

కెసిఆర్ వ్యాఖ్యలపై టిడిపి నేతలు భారీనిరసన ప్రదర్శనలు, కెసిఆర్ దిష్టిబొమ్మల దహనాలు, దున్నపోతుకు కేసిఆర్ చిత్రపటం తగిలించి విమర్శలు చేయడంపై వారు కెసిఆర్‌పై మండిపడ్డారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొమ్మిదేళ్లు, విభజన ఆంధ్రప్రదేశ్‌కు నాలుగున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబును ప్రపంచం అంతా ఉత్తమ రాజకీయ నాయకుడిగా, పరిపాలనాదక్షుడిగా కొనియాడుతున్నారని వారు గుర్తు చేశారు. ప్రజల అభ్యున్నతికి నిత్యం పరితపించే చంద్రబాబుపై కెసిఆర్ అక్కసుతోనే ఆరోపణలు చేసి తనను తానే కించపరచుకుంటూ గురివిందగింజ చందంగా కేసిఆర్ తీరుందని వారు దుయ్యబట్టారు. బిజెపికి అద్దె మైకులాంటి కెసిఆర్ టిడిపిని అధికారంలోకి రాకుండాచేసి కేంద్రం చక్రం తిప్పేందుకు భ్రమలో ఉన్నాడని ఇక అవినీతి చక్రవర్తి వెస్సార్సీ అధినేత జగన్‌ను కలుపుకుని మోడీతో కలుపుకుని కెసిఆర్, జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆ కుట్రలవలన ప్రజల్లో అభాసుపాలు అవుతారని నేతలు ఆరోపించారు. కెసిఆర్ అహంకార ధోరణితో వ్యవహరిస్తున్నారని రాష్ట్ర విభజన అనంతరం ఎపికి బడ్జెట్ లోటు, తెలంగాణకు మిగులు బడ్జెట్ ఉండగా కెసిఆర్ రూ. 2 లక్షల కోట్లు అప్పుచేసి తానేదో సాధించారని ప్రగల్భాలు పలుకుతున్నాడని నేతలు దుయ్యబట్టారు. మొత్తంమీద కెసిఆర్ వ్యాఖ్యలపై ఎపిలో ఊరూవాడా నిరసనలు వెల్లివిరుస్తున్నాయి.

నెరవేరిన చిరకాల కోరిక

శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న సిఎం రమేశ్



కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చి తిరుమలేశుడికి మొక్కులు తీర్చుకున్న ఎంపి రమేశ్

తిరుమల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: సొంత జిల్లా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చేసిన కృషి ఫలించడం, చిరకాల కోరిక నెరవేరడంతో ఎంపి, రాజ్యసభసభ్యుడు సిఎం రమేశ్ తిరుమలేశుడికి మొక్కులు తీర్చుకున్నారు. కాలినడకన తిరుమలకు చేరుకుని తలనీలాలు సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనిని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని తెలిపారు. సొంత జిల్లా కడపలో ఉక్కుపరిశ్రమ నిర్మించేందుకు కృషిచేయాల్సిందిపోయి ప్రతిపక్ష నాయకుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. కడప ఉక్కుపరిశ్రమకు శంకుస్థాపన చేయడంతో సిఎం రమేశ్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు ఆదివారం రాత్రి చంద్రగిరి సమీపంలోని శ్రీవారిమెట్టు మార్గంనుంచి కుటుంబసభ్యులతో కలిసి నడకతో తిరుమలకు చేరుకుని బసచేశారు. సోమవారంఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

2018లో అద్భుతంగా పనిచేసి ప్రగతి సాధించాం

- కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చిన ఘనత రాష్ట్రానిదే
- డిజిటలైజేషన్, ఉబరైజేషన్, కన్వర్టెన్స్, టెక్నాలజీలో అవార్డులు
- కృషి కల్యాణం యోజనలో దేశంలో 3 జిల్లాలు నంబరు వన్ : సిఎం చంద్రబాబు

అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: తెలుగుదేశం పాలనలో ఎన్నెన్నో అద్భుతాలు సృష్టించి ఎంతో ప్రగతి సాధించాలని కౌలురైతులకు పంటరుణాలు ఇచ్చిన ఘనత దేశంలోనే అగ్రగామి అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం ప్రజావేదికలో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులుకు, పార్టీనేతలకు తెలియజేశారు. అన్నీ శాఖలు సమన్వయంతో అధికారులు బాగా పనిచేశారని అదే తరహాలో రానున్న రోజుల్లో పనిచేసి దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధిలో రాష్ట్రమే నెంబర్‌వన్‌గా నిలవాలని కోరారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో రాణించేవిధంగా నూతన ఆవిష్కరణలు, జవాబుదారీతనం, డిజిటలైజేషన్, ఉబరైజేషన్, కన్వర్టెన్స్, టెక్నాలజీలో ట్రాన్స్‌ఫర్మేషన్‌తో పనిచేసిప్రగతి సాధించి దేశంలో 675పైగా అవార్డులు సాధించడంలో అందరికృషేనని బాబు స్పష్టంచేశారు. రాష్ట్రంలోని ఐదువేల కౌలు రైతులకు పంటరుణాలు అందజేసి, వారికి పంటల పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా, వారికి పంటల బీమాలో రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేస్తున్నట్లు బాబు పేర్కొంటూ కౌలురైతులకు బీమా విడుదల చేయాలని ఆదేశించారు. అలాగే కృషి కల్యాణ యోజనలో దేశంలో కడప, విశాఖ, విజయనగరం జిల్లాలు నంబరు వన్‌గా నిలిచాయని ఆఘనత సంబంధిత జిల్లా అధికారుల కృషేనని వారిని అభినందించారు. 2018లో చేసిన కృషి, కష్టంతో ఫలితాలు అదే తరహాలో 2019లో ఫలితాలువస్తాయని, తొలి ఆరు నెలల్లోనే 11.5 శాతం వృద్ధి సాధించామని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేసి అద్భుత ఫలితాలు సాధించామని అధికారులంతా బృందమని, ఆ బృందానికి తాను నాయకుడినని అందరం కలసి మరింత శక్తివంచనగా పనిచేయాలని దేశంలో తిరుగులేనిశక్తిగా ఎపి ఎదగాలని, యావత్తు ప్రపంచం ఏపి వైపే చూడాలని బాబు పిలుపునిచ్చారు. విశాఖ మెడ్‌టెక్ జోన్ దేశంలో అత్యున్నత స్థానం దక్కించుకోవడం ప్రజల సహకారమేనని బాబు పేర్కొన్నారు.

ట్రిపుల్ తలాక్ బిల్లును వ్యతిరేకించిన టిడిపి ఎంపీలు

బిల్లును సవరించి స్త్రీ, పురుషుల మధ్య వివాదం లేకుండాచేయాలి

అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: ఎన్డీయే ప్రభుత్వం పార్లమెంట్‌లో ట్రిపుల్ తలాక్ బిల్లును సవరించగా టిడిపి ఎంపీలు వ్యతిరేకించిన ట్రిపుల్ తలాక్ బిల్లు ఆమోదం పొందడంతో ఆ బిల్లును సవరించాలని బిల్లులో లోపభూయిష్టాలు ఉన్నాయని సోమవారం టీడీపీ రాజ్యసభసభ్యులు రాజ్యసభలో తాము ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎంపీలు కేంద్ర మాజీ మంత్రులు సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవలన దేశప్రజలను విడగొట్టేలా ఉందని, ప్రజాస్వామ్య దేశంలో మతాలు, కులాలు, వర్ణాలు (జెండర్లు) సమానమని అయితే ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసే విధంగా ట్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టారని ఈ బిల్లును సవరించాలని వారు డిమాండ్ చేశారు. స్త్రీలకు న్యాయం చేయడం కోసం పురుషులకు అన్యాయం చేయడం తగదని ఇరువురికి సమన్యాయం జరగాలని ట్రిపుల్ తలాక్ విషయంలో అధ్యాయనం చేయాలని ఎన్డీయే ప్రభుత్వం ఏకపక్షంగా ట్రిపుల్ తలాక్ బిల్లును ఆమోదం చేయించారని వారు ఆరోపించారు. కుటుంబం అన్న తర్వాత స్త్రీ, పురుషుల మధ్య చిన్న చిన్న వివాదాలు సహజమేనని తిరిగి ఇరుపక్షాలు రాజీతో సవ్యంగా సంసారాలు సాగుతున్నాయని అయితే ఏ చిన్న వివాదం జరిగినా పురుషులపై కేసులు పెట్టడం వారికి మూడేళ్ల జైలుశిక్ష విధించాలని ఆలోచించడం తలాక్ (కులాబ్) అని మూడు పర్యాయాలు మహిళలు విడాకులుపొందే అవకాశం ఉందని ముస్లీం చట్టాలను దేశ చట్టాలను అధ్యాయనంచేసి ఇరువర్గాలకు న్యాయం చేసేవిధంగా బిల్లు ఉండాలనే కానీ ఎన్డీయే అనాలోచన విధానాలతో ప్రజాస్వామ్యమే పరిహాసంగా మారుతుందని టిడిపి ఎంపీలు ఆరోపించారు. ఈ బిల్లును తాము పూర్తి స్థాయిలో రాజ్యసభలో వ్యతిరేకిస్తున్నామని ట్రిపుల్ తలాక్ బిల్లు ఉపసంహారించుకుని అధ్యాయనం అనంతరం మాత్రమే స్త్రీ, పురుషులకు సరైన న్యాయం జరిగి వారి కుటుంబాలు సవ్యంగా ఉండాలనేదే తమ అభిమతమని ఎంపీలు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి, ఎంపీలు కే.నారాయణ, మురళీమోహన్, జయదేవ్, నరసింహం, రామ్మోహన్‌రావు, టిజి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



కొండపై తగ్గిన భక్తులు

8 గంటల్లో శ్రీవారి సర్వదర్శనం

తిరుమల, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరుని దర్శనానికి తిరుమలలో భక్తులు సంఖ్య తగ్గుముఖంపట్టింది. సోమవారం తిరుమలలో భక్తులు తక్కువగానే ఉన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైకుంఠం-2లో 14 కంపార్టుమెంట్లలో భక్తులు ఉండి స్వామివారి దర్శనానికి 6 గంటలు సమయం పడుతోంది. సాయంత్రం వరకు 52 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారు. టిటిడి వివిధ ట్రస్టులకు 6 లక్షలు రూపాయలు విరాళాలందాయి.

తాడిపత్రిలో అరాచక పాలన

- సిఐపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- జెసి సోదరుల ప్రోద్బలంతోనే దాడులు
- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే విశ్వ



ఆసుపత్రిలో సిఐ అమీద్‌ఖాన్‌ను పరామర్శిస్తున్న వైఎస్సార్సీ నేత కేతిరెడ్డి పద్దారెడ్డి

అనంతపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: తాడిపత్రిలో జెసిసోదరుల ప్రోద్బలంతోనే అరాచక పాలన కొనసాగుతోందని సీఐ అమీద్‌ఖాన్‌పై దాడిచేసిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీ నేతలు ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. వచ్చే ఎన్నికలు దృష్టిలో వుంచుకునే అక్కడ దాడులుచేస్తూ.. ప్రజల్లో భయ భ్రాంతులు సృష్టిస్తున్నారని, అక్కడ ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అక్కడ ప్రశాంత వాతావరణం నెలకొల్పాల్సిన బాధ్యత జిల్లా పోలీసు యంత్రాంగంపై వుందన్నారు. అనంతపురం నగర శివారులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడప సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అమీద్ ఖాన్‌ను వైఎస్సార్సీ నేతలు ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేతిరెడ్డి పెద్దారెడ్డిలు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సీఐ త్వరగా ఆరోగ్యవంతుడు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు వైద్యులను కోరారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ.. ఎంపి జేసీ దివాకర్‌రెడ్డి తరచూ దేశ రాజకీయాల గురించి మాట్లాడుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడు పొగుడుతూ వ్యాఖ్యానాలు చేస్తుంటారు. తన నియోజకవర్గంలో ఇన్ని దారుణాలు జరుగుతుంటే ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. అక్కడ మట్కా నిర్వహకులు రెచ్చిపోవడానికి జేసీ అండదండలే కారణమన్నారు. మట్కా నిర్వాహకులని అదుపులోకి తీసుకునే విషయంలో స్థానిక పోలీసులను, కడప పోలీసులను నమ్మలేకపోతున్నారంటే అక్కడ పరిస్థితులు రాజకీయ వ్యవస్థ ఎలావుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కడప సిఐ, ఇతర కానిస్టేబుల్స్‌పై 20, 30 మంది దాడులుచేసి పోలీసు జీపునే కాల్చివేయడం దారుణమన్నారు. ఈ సంఘటనలో పాల్గొన్నవారిని, వెనుకవున్న వారినికూడా కఠినంగా శిక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ, డిఐజి ఈ విషయంలో కఠినచర్యలు తీసుకుని బాధ్యులైన వారిపై తీవ్రంగా చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కొత్త కొత్త ఆశలతో కొత్త ఏడాది 2019

- నేతల్లో ఆశల జోరు
- ఏ పార్టీ అధికారంలోకి వస్తుందోనని చర్చలు
- టిడిపి, వైఎస్సార్సీల్లో పోటాపోటీ
- కామ్రేడ్లు, కమలనాథులు, జనసేనలో ఆశలు

అనంతపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి: పాతసంవత్సరం 2018కి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2019లోకి అడుగు పెడుతున్నాం. కొత్త సంవత్సరంలో అన్ని మంచే జరగాలని సామాన్య ప్రజల నుంచి అధికారులు, అనధికారులతోపాటు రాజకీయ నేతల్లో కూడా గంపెడాశలు వున్నాయి. కరవుకు నిలయమైన అనంతపురం జిల్లా అభివృద్ధి బాటలో పయనించాలని పెండింగ్ సమస్యలు పరిష్కారం కావాలని జిల్లా ప్రజలందూ ముక్తకంఠంతో కోరుతున్నారు. అధికారులు, అనధికారులు కూడా రాబోయే కొత్త సంవత్సరంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మేము భాగుండాలి, ప్రజలకు సేవలందించే వీలు కల్పించాలని కోరుకుంటున్నారు. రాజకీయ వర్గాల్లో కొత్త సంవత్సరంలో ఏం జరుగుతుందోనని చర్చ ఎక్కువగా సాగుతోంది. 2019 సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతోంది. జనవరి రెండవ వారం, మూడవ వారం అభ్యర్థులను ప్రకటించాలని టీడీపీ యోచిస్తోంది. ఆమేరకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. జనవరిలో వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ముగించుకుని కొద్దిరోజులు విరామం తీసుకున్న తర్వాత బస్సు యాత్ర పేరుతో అన్ని జిల్లాలో తిరగాలని యోచిస్తున్నట్లు సమాచారం. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కూడా విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత జనవరిలో రాయలసీమ జిల్లాల్లో పర్యటించాలని ఈ విడతలో అనంతపురంతోపాటు మిగతా సీమజిల్లాలో దృష్టి కేంద్రీకరించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కమలనాథులు, కామ్రేడ్లు, కాంగ్రెస్ పార్టీ కూడా తగిన రీతిలో ప్రజా సమస్యల కోసం పోరాడుతూ.. పట్టు సాధించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా కొత్త సంవత్సరం 2019పై అన్ని పార్టీల్లో ఆశలు పెట్టుకున్నాయి. 2019లోనే లోక్‌సభ, శాసనసభలకు ఎన్నికలు జరుగుతుండటంతో ఒకవైపు అభ్యర్థులు, రెండోవైపు పార్టీల భవిష్యత్తు ఎలా వుంటుందోనన్నది రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. జిల్లాలో 14 శాసనసభ స్థానాల్లో గత ఎన్నికల్లో 12 టీడీపీ, 2 వైసీపీ వచ్చాయి. ఆ రెండు వైసీపీ స్థానాల్లో కదిరి ఎమ్మెల్యే టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో వైసీపీ తరుపున ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాత్రమే వున్నారు. రెండు ఎంపి స్థానాల్లో టీడీపీ సిట్టింగ్ అభ్యర్థులే వున్నారు. తెలుగు దేశం పార్టీ తరుపున సీఎం చంద్రబాబునాయుడు తరచూ జిల్లాలో పర్యటిస్తూ ఒకవైపు అభివృద్ధి పనులు సమీక్షిస్తూ రెండోవైపు పార్టీని బలోపేతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పార్టీలో అంతర్గత విభేదాలు, బలహీనంగా వున్న స్థానాలపైన దృష్టి కేంద్రీకరిస్తూ సమీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. ఇటీవల జిల్లాలో రెండు రోజులు మకాం వేసి ఐదు నియోజకవర్గాలు సమీక్షించి లోపాలను ఎత్తిచూపడంతోపాటు పలువురు నాయకులను మందలించిన విషయం తెలిసిందే. వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకునే పనిలో సీఎం వున్నారు. ఈ పరిస్థితుల్లో టికెట్లు తమకే వస్తాయని మెజారిటీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపిలు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ లోలోపల భయపడుతున్నారు. దాదాపు 40శాతం సిట్టింగ్‌లను మార్చేందుకు సీఎం వ్యూహాలు రచిస్తున్నట్లు తెలిసింది. ఈ నియోజక వర్గంలో నేను తప్ప టీడీపీకి ఎవరూ దిక్కులేదు.. నాకు తప్ప టికెట్టు ఎవరికీ రాదని కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మీసం మెలేస్తున్నప్పటికీ వారిని కూడా నిర్దాక్షిణ్యంగా తీసివేసి కొత్తవారికి టికెట్టు ఇచే ందుకు సీఎం చంద్రబాబు సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం కావడంతో ప్రతి సీటు ముఖ్యమని ఎవరినైనా వదులుకునేందుకు సిద్ధమని గెలుపు దారులకే టికెట్లు ఇస్తానని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో జనవరిలో సంక్రాంతి తర్వాత విడుదలయ్యే మొదటి జాబితాలో తెలుగు తమ్ముళ్లకు ఎవరికి దక్కుతాయోనని వేచిచూడాల్సిందే. ఇదే సమయంలో గత ఎన్నికల్లో కొద్ది సీట్ల తేడాతో ఓడిపోయిన వైకాపా.. రాబోయే ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించుకుని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, కేంద్రానికి కూడా ఎక్కువ మంది ఎంపీలను పంపాలని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి యోచిస్తున్నారు. అత్యంత సన్నిహితమైన ముఖ్యులతో నిరంతరం సమీక్షిస్తూ అభ్యర్థుల ఎంపికలోనూ, నియోజకవర్గ సమన్వయ కర్తలను నియమించడంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో టికెట్ల కేటాయింపులో ఈ ఎన్నికల్లో బీసీలకు, కాపులకు ఎక్కువ సీట్లు ఇవ్వాలన్న ఆలోచనలో వైఎస్ జగన్ వున్నట్లు సమాచారం. అందులో భాగంగా పెద్దపెద్ద తలకాయలనైనా పక్కనపెట్టి రాష్ట్రంలో టీడీపీని ఓడించి వైకాపా గెలుపే ధ్యేయంగా అభ్యర్థులను ఎంపిక చేయాలని ఆలోచనలో వైఎస్‌జగన్ వున్నట్లు ఇప్పటికే 70శాతం టికెట్లు ఎంపిక చేసుకున్నట్లు సమాచారం. ఒంటరి పోరుకే పోవాలని పొత్తుల జోలికి వెళ్లరాదన్న ఆలోచనలో వైసీపీ వున్నట్లు సమాచారం. అదే విధంగా ఒకవైపు జనసేన, మరోవైపు కాంగ్రెస్ కూడా ఒక మోస్తారు సీట్లు ఏపీలో సాధించుకుని రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పాలనే వ్యూహంతో వున్నట్లు తెలుస్తోంది. కర్ణాటకలో తక్కువ సీట్లు వచ్చినప్పటికీ కాంగ్రెస్ అండతో జనతాదళ్ నేత కుమారస్వామి సీఎం అయ్యారు. అదే విధంగా 25 నుంచి 30 స్థానాలు ఛేజిక్కించుకుని రాష్ట్రంలో చక్రం తిప్పాలని జనసేన, కాంగ్రెస్ వ్యూహంతో వున్నట్లు సమాచారం. ఆ కోవలో జనసేనత రుపున పవన్ కళ్యాణ్ కాంగ్రెస్ తరుపున రఘువీరారెడ్డి సీఎం రేసులో వుండే అవకాశం వుందని ఆ రెండు పార్టీల్లో అంతర్గతంగా చర్చసాగుతోంది. ఇకపోతే తెలంగాణ ఎన్నికల్లో టీడీపీతో కాంగ్రెస్ పొత్తుపెట్టుకున్న విషయం తెలసిందే. ఏపీలో ఆ రెండు పార్టీల మధ్య పొత్తువుంటుందా లేదా అన్నది జనవరిలో నిర్ధారణ అయ్యే అవకాశం కనిపిస్తోంది. టీడీపీతో ఏపీలో కూడా పొత్తుపెట్టుకోవాలన్న ఆలోచనలోనే కాంగ్రెస్ అధిష్టాన వర్గం వున్నట్లు సమాచారం. ఇకపోతే బీజేపీ ఒంటరి పోరుకు సిద్ధమయ్యే అవకాశం కనిపిస్తోంది. అందులో భాగంగా కదిరి, అనంతపురం, హిందూపురం లాంటి స్థానాల్లో గట్టిపోటీ ఇవ్వాలని కమలనాథులు యోచిస్తున్నారు. కామ్రేడ్లు అనంతపురం, గుంతకల్లు, శింగనమల స్థానాలపై కన్నేశారు. జనసేన అనంతపురం, హిందూపురం, కదిరి, ధర్మవరం, గుంతకల్లు, పుట్టపర్తి స్థానాలపైన కన్నేశాయి. ఈ పరిస్థితుల్లో పొత్తులు ఏ విధంగా వుంటాయి. టికెట్లు ఎవరికి దక్కుతాయన్న చర్చ వున్నప్పటికీ 2019పైన అన్ని పార్టీల్లోనూ నాయకులు, కార్యకర్తలు ఆశలు పెట్టుకున్నారు. ఉత్సాహంతో వచ్చే కొత్త సంవత్సరంలో అన్ని మేలు జరగాలని అన్ని రాజకీయ పార్టీల నేతలు కోరుకుంటున్నారు. ఎవరికి అదృష్టం వరిస్తుందో ప్రజల ఆశీస్సులు ఎవరికి వుంటాయో వేచి చూడాల్సిందే.

రెండేళ్లు మీడియాతో మాట్లాడను

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. రెండేళ్ల వరకూ మీడియాతో మాట్లాడబోనని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికలలో రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఘోరంగా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. రేవంత్ అప్పటి నుంచి మీడియా ముందుకొచ్చి మాట్లాడిన దాఖలాలు లేవు. సీఎం మొదలుకుని పీఎం వరకూ అందరిపైనా తనదైన శైలిలో తీవ్ర విమర్శ గుప్పించే రేవంత్ ఘోరంగా ఓడిపోవడంతో అసెంబ్లీలో కాంగ్రెస్ పక్షాన గట్టిగా మాట్లాడి కౌంటర్ల వర్షం కురిపించే స్వరం కరువైనట్లయింది. అధికార పార్టీ ప్రజాస్వామ్య విధానాలతో పాటు ముఖ్యంగా కేసీఆర్ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలతో విరుచుకుపడే రేవంత్ అదే స్థాయిలో అసెంబ్లీలో ప్రభుత్వంపై ఎదురు దాడికి దిగేవారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడబోనని నిర్ణయం ప్రకటిస్తూ ఇన్నాళ్లు మీకోసం...ఇప్పుడు నాకోసం మానేస్తున్నా అని పేర్కొన్నారు. కాగా, రెండేళ్ల వరకు మీడియాతో మాట్లాడొద్దని రేవంత్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో పాటు ఆయన అనుచరులు, వర్గీయులు తీవ్ర అసంతృప్తికి లోనైనట్లు సమాచారం.

8వేల మెగావాట్ల విండ్‌పవర్ స్థాపన దిశగా

సోలార్ ఎనర్జీ ఇండియా



సోలార్ విండ్ పవర్ స్టేషన్

జ్యోతినగర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: భారత దేశ వ్యాప్తంగా సోలార్ పవర్ వైపు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. థర్మల్ ఆధారిత పవర్ తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా సోలార్ పవర్ స్టేషన్ల ఏర్పాటు ముమ్మరం చేసింది. సోలార్ పవర్ నిర్మాణంలో ఫ్లోటింగ్ సోలార్ పవర్ స్టేషన్లు, రూఫ్ టాప్ పవర్ స్టేషన్లు ఇలా విభిన్నంగా సోలార్ పవర్ వైపు విద్యుత్ సంస్థలో అడుగులు వేస్తున్నాయి. ప్రస్తుతం విండ్ పవర్ గాలి మరల ఆధారంగా 8వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్టీపీసీ లిమిటెడ్ సంస్థలు టెండర్లు ఆహ్వానించాయి. విండ్ పవర్ స్టేషన్లను స్థాపించడానికి అనువైన ప్రదేశాల కోసం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ విండ్ ఎనర్జీ టెక్నికల్ సపోర్టు అందజేసింది. దేశంలో ప్రదానంగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలను ఎన్నుకున్నారు. 2022 నాటికి 60వేల మెగవాట్ల సోలార్, విండ్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తామని కేంద్ర ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఎన్టీపీసీ సంస్థ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

సింగరేణికి సమ్మె పోటు

8, 9 తేదీల్లో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె



సమ్మెకు పిలుపునిస్తున్న వివిధ కార్మిక సంఘాలు

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త ప్రతినిధి: సిరులు కురిపిస్తున్న సింగరేణికి రెండు రోజులు అవాంతరం తలెత్తనుంది. దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా రెండు రోజులు సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొననున్నారు. దీని వలన సింగరేణి బొగ్గు ఉత్పత్తికి తీవ్ర విఘాతం ఏర్పడే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు దేశ వ్యాప్తంగా జనవరి 8,9 తేదీలలో సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సింగరేణి(కోల్‌బెల్ట్) వ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు సోమవారం పిలుపునిచ్చాయి. సోమవారం సింగరేణి కార్మిక సంఘాల నాయకులు కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొనకపోవడం చేత కార్మిక హక్కులు హరించబడుతున్నాయని, కార్మికుల వేతనాలకు, ఉద్యోగ భద్రతకు తీవ్రమైన ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత ్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు, అనేక కార్మిక ఫెడరేషన్‌లు కలిసి ఐక్యంగా దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మెను సింగరేణిలో నూటికి నూరుశాతం విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కోల్ ఇండియాలో అమలువుతున్న అనేక అంశాలు సింగరేణిలో యాజమాన్యం అమలు చేయడం లేదని, అందు వలన సమ్మె నోటీసులో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసినట్లు వారు పేర్కొన్నారు. కాంట్రాక్టు/ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.18వేలు ఉండాలని, తదితర సమస్యలపై దేశ వ్యాప్తంగా కార్మిక వర్గం అంతా సమ్మెలో పాల్గొంటారని వారు వివరించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య, ఐఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు డా॥శంకర్‌నాయక్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బివి.రమణారావు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

ఎఐసిసి అధికార ప్రతినిధిగా దాసోజు శ్రవణ్

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఏఐసిసి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమేరకు ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆయనను పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమిస్తూ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఏఐసిసి అధికార ప్రతినిధులుగా మొత్తం 10 మంది కాంగ్రెస్ పార్టీ నేతలను రాహుల్ నియమించారు. దాసోజు శ్రవణ్‌తో పాటు ఏఐసిసి అధికార ప్రతినిధులుగా నియమితులైన వారిలో రాజ్యసభ ఎంపి సయ్యద్ నాసిర్ హుస్సేన్, జైవీర్ శేర్గిల్, పవన్ ఖేరా, రాగిణి నాయక్, గౌరవ్ వల్లభ్, రాజీవ్ త్యాగి, సునిల్ అహైర్, ఎమ్మెల్యే హినా ఖవారే కూడా ఉన్నారు.

పివి సింధుకు రాహుల్ అభినందన

బీడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ విజేత పీవీ సింధును ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ అభినందించారు. సింధు జపాన్‌కు చెందిన నోజోమి ఒఖురాపై సంచలన విజయం సాధించి చరిత్ర సృష్టించారు. ఈవరకు రాహుల్ సింధును అభినందిస్తూ రాసిన లేఖను ఏఐసిసి సభ్యుడు, టీ పీసీసీ రీసర్చ్ కార్యదర్శి ఆమిర్ జావీద్ అందజేశారు. పివి సింధు ఇదే జోరును కొనసాగిస్తూ 2020లో జరుగనున్న టోక్యో ఒలింపిక్స్‌లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. కాగా, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పివి సింధును అభినందించారు.

ప్రతి జిల్లాలో 'పర్యావరణ టాస్క్‌ఫోర్స్ కమిటీలు'

భద్రాద్రి కొత్తగూడెం, ప్రభాతవార్త: నదీజలాలు, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతి జిల్లాలోనూ 'పర్యావరణ పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీల'ను ఏర్పాటు చేసింది. ఈమేరకు సోమవారం ప్రభుత్వం జీవోనెంబరు.195 జారీ చేసింది. ముఖ్యంగా నదీ జలాలు కలుషితమవుతున్న పరిస్థితులపై స్పందించిన 'గ్రీన్ ట్రిబ్యునల్' గత సెప్టెంబరు 20వ తేదీన ఇచ్చిన ఆదేశాలతో దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ ఇలాంటి కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంది.
ఈ విషయాన్ని 'తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్' మెంబర్ సెక్రటరీ ఇటీవల ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తూ, లేఖ రాయడంతో ప్రభుత్వం స్పందించింది. పర్యావరణ పరమైన అంశాలపై పర్యవేక్షించేందుకు రాష్ట్రస్థాయిలో నలుగురు సభ్యులతో కూడిన కమిటీ పనిచేస్తోంది. ఈ కమిటీలో ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్, అర్బన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్, పరిశ్రమలశాఖ డైరెక్టర్, స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ పరిధిలో జిల్లాస్థాయిలో కూడా పర్యావరణ టాస్క్‌ఫోర్స్ కమిటీలు పని చేసేలా అన్నిజిల్లాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నలుగురు సభ్యుల కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్, జిల్లామేజిస్ట్రేట్ ఛైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో జిల్లా ఎస్పీ తరపున ప్రతినిథి, జిల్లా జడ్జి/జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిథి, స్టేట్ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ రీజనల్ ఆఫీసర్ సభ్యులుగా ఉండి జిల్లా స్థాయిలో నదీజలాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తారని ప్రభుత్వం పేర్కొంది. ఈ జిల్లాస్థాయి కమిటీని 'స్పెషల్ ఎన్విరాన్‌మెంట్ సర్వేలెన్స్ టాస్క్‌ఫోర్స్ కమిటీ(ఎస్.ఇ.ఎస్.టి.ఎఫ్)'గా పేర్కొన్నారు. పరిశ్రమలు, ఇతర సంస్థల కారణంగా విడుదలయ్యే అన్ని రకాల వ్యర్థాల కారణంగా నదీజలాలు కలుషితమవుతున్న ప్రాంతాలను గుర్తించడం, నివారణకు తగిన చర్యలు తీసుకోవడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. దీంతో పాటుగా వర్షపునీటిని నిల్వచేయడం, భూగర్భజలాలను పెంచడం, నదీజలాల్లో కాలుష్యం ప్రభావాన్ని కనీస స్థాయికి తగ్గించడం, వ్యర్థజలాలను శుద్ధి చేసి మళ్లీ వినియోగించడం వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత కూడా ఈ కమిటీపై ఉంటుంది. ఈ కమిటీలు ముందుగా యాక్షన్‌ప్లాన్ తయారు చేసుకొని ప్రత్యేక బృందాల తనిఖీల ద్వారా 'మొదటి ప్రాధాన్యత', ద్వితీయ ప్రాధాన్యత' అనే రెండు రకాల కాలుష్య ప్రాంతాలను గుర్తించాల్సి ఉంటుంది. వీటిపై కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్‌కు నివేదించాల్సి ఉంటుంది. ఇవే టాస్క్‌ఫోర్స్ కమిటీలు నదులలో అనుమతి లేని అక్రమ మైనింగ్ కార్యకలాపాలు జరుగకుండా నిరోధించాల్సి ఉంది. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, ఇతర వ్యవస్థలను కూడా భాగస్వాములను చేయడం ద్వారా కాలుష్య ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రత్యేక 'వెబ్‌సైట్' ద్వారా పారదర్శకంగా పని చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది. నదీజలాల కాలుష్యానికి కారణమయ్యే వ్యక్తులు, సంస్థల నుంచి 'పునరుద్ధరణ రుసుము' వసూలు చేసే అధికారం కూడా ప్రత్యేక కమిటీలకు అప్పగించారు. రానున్న రోజుల్లో కాలుష్య నియంత్రణ పర్యావరణ పరిరక్షణలో ఈ కమిటీలు ఏమేరకు ప్రభావవంతంగా పని చేస్తాయో వేచి చూడాలి.

దోపిడీదారులకు శిక్ష తప్పదు!

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: నరేంద్ర మోడీ నేతృత్వంలో దోపిడిదారులకు శిక్ష తప్పదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మన్ హెచ్చరించారు. గత 30-32 ఏళ్లుగా దేశంలో జరిగిన కుంభకోణాల్లో అండర్సన్, ఖత్రోచి, ఇప్పుడు క్రిస్టియన్ మిషల్ గానీ గాంధీ కుటుం బంతో ఎందుకు సంబంధం ఉంటున్నదని..కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ దీనికి సమాధానం చెప్పాలన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఆగస్టా వెస్ట్‌లాండ్ స్కాం నిందితుడిని భారత ప్రభుత్వం దేశానికి పట్టి తెచ్చిందని గుర్తుచేశారు. అయన వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ, సోనియా, రాహుల్ ఇతర నాయకులు బెంబేలెత్తిపోతు న్నారని.. వణికిపోతున్నారన్నారు.
దొంగే దొంగ అని అరిచినట్లుగా రాహుల్‌గాంధి ప్రవర్తిస్తున్నారని, వాళ్ల దోపిడి బయట పడుతుందన్నారు. వాళ్లు ఊచలు లెక్కించే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.
ఆగస్టా వెస్ట్‌లాండ్ వివిఐపి హెలికాప్టర్ల కొనుగోలులో అక్రమాలు చోటుచేసుకున్నాయని మొదట ఇటలీ కోర్టు తెలిపిందన్నారు. ఇటలీలోని ఆ ప్రభుత్వం ఇప్పటికే ఈ కేసును సంబంధించి కొంతమందిని ఆరెస్ట్ చేశారరన్నారు.
ఇటలీ కోర్టులో పలుమార్లు సోనియాగాంధీ పేరు వచ్చిందన్నారు. ఆగస్టా వెస్ట్‌లాండ్ కుంభకోణం నిందితుడు క్రిస్టియన్ మిషల్ కూడా మిస్సెస్ గాంధీ పేరు ప్రస్తావించారని డిసెంబరు 29, 2018న ఈడి, పాటియాలా కోర్టుకు తెలిపిందన్నారు. కాంగ్రెస్ అంటే కమిషన్, కరప్షన్, కలెక్షన్‌గా పేరుగాంచిందని లక్ష్మన్ విమర్శించారు. సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్, రాహుల్‌గాంధీ నేతృత్వంలో కుంభకోణాలమయమన్నారు. నీరు, నిప్పు, గాలి. పాతాళం-పంచభూతాలతో కుంభకోణాలు చేశారని ఆరోపించారు.
కాంగ్రెస్ పార్టీకి దేశం ఏమైనా-ప్రజలు ఏమైనా ఫర్వాలేదని, వాళ్ల డిఎన్‌ఏలో దోపిడి ఉందన్నారు. కాగా 2019లో రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారనీ, 2019 బిజెపి సంవత్సరమని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈవిలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి, కార్యదర్శి ఎస్. కుమార్, అధికార ప్రతినిధి డా.ఎస్. ప్రకాశ్‌రెడ్డి, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్‌శర్మ, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్‌జీ, బాక్రీ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి జిల్లాలో కేంద్రబృందం పర్యటన

- గిరిజన యూనివర్సిటీ ప్రతిపాదిత భూములు పరిశీలన
- తాత్కాలిక క్యాంపస్‌లో తరగతులు నిర్వహించే యోచన

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం కేంద్ర మానవ వనరులశాఖ కమీషనర్ సుబ్రమణ్యం నేతృత్వంలోని ఓ బృందం పర్యటించింది. విభజన చట్టం హామీ మేరకు తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సంబందించి ప్రక్రియలో భాగంగా జిల్లాలోని ములుగులో పర్యటించిన బృందం గిరిజన వర్సిటీ కోసం ప్రతిపాదించిన భూములను పరిశీలించింది. గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనే నిర్ణయం మేరకు అప్పట్లోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు నియోజకవర్గంలో యూనివర్సిటీకి అనువైన అనుకూలత ఉంటోందనే ఆలోచన నేపథ్యంలో దానికి సంబందించిన ప్రతిపాద నలు పంపించారు. ములు గు రెవెన్యూ డివిజన్ పరిధి లోని మూడు ప్రాంతాలు వర్సిటీ ఏర్పాటుకు అనువైన విగా గుర్తించిన అధికారులు ఆదిశగా ప్రభుత్వానికి నివేదిక అం దించారు. ములుగు మండలంలోని మాధవరావు పల్లి, రామ చంద్రాపురం, జాకారం ప్రాంతాల్లో ఉన్న స్థలాలకు పరిశీలించి వాటి వివరాలు ప్రభుత్వానికి అందించారు. ఈ నేపథ్యంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కోసం ములుగు మండలంలోని జాకారం పరిధిలోని 837,53/1 సర్వే నెంబర్లకు సంబందించిన భూములను అనువుగా భావించి వాటిని గిరిజన సంక్షేమశాఖ వర్సిటీకి కేటాయించింది. జాకారం సమీపంలో ఉన్న యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటిసి) భవనాలను యూనివర్సిటీ కార్యకలాపాలకు సైతం వాడుకోవచ్చని గిరిజన సంక్షేమశాఖ సైతం స్పష్టం చేసింది.ఆ మేరకు కేంద్రబృందం గతంలోనే వర్సిటీ ఏర్పాటుకు సంబందించిన కసరత్తులో భాగంగా పరిశీలించింది.అయితే 2018-19 విద్యాసంవత్సరంలోనే ప్రారంభించాలనే లక్ష్యానికి సంబందించిన కార్యాచరణ అప్పట్లో కార్యరూపం దాల్చకపోవడంతో వర్సిటీ ఏర్పాటులో జాప్యం జరుగుతూ వస్తోంది.దీనికి సంబందించి తెలంగాణ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చింది.మరోవైపు యూనివర్సిటీ ఏరా ్పటులో జరుగుతున్న జాప్యంపై రాజకీయ పార్టీలు సైతం నిరసనగా ఆందోళనలు చేపట్టాయి.ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం మరోసారి కేంద్ర బృందం యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియకు సంబందించి పరిశీలను నిమిత్తం పర్యటన చేయడంతో వర్సిటీ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టేఅవకాశాలు ఉన్నాయనే భావనిక్కడి ప్రజల్లో నెలకొంది.గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో బాగంగా ముందుగా ఈఏడాది తరగతులు ప్రారంభించే అవకాశాలను పరిశీలించిన కేంద్రబృందం జాకారంలోని వైటిసి భవనాలను పరిశీలించింది.వర్సిటీ కార్యకలాపాలు ప్రారంభం అయితే ఈప్రాంత అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఓవైపు విద్యావకాశాలు మెరుగు పడటమే కాకుండా యూనివర్సిటీ ఏర్పాటువల్ల ఉపాధి సైతం లభిస్తోంది.కాగా ములుగులో పర్యటించిన బృందం వచ్చే జూలైనుండే తాత్కాలిక క్యాపస్‌లో తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కేంద్రబృందం వెంట రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమీషనర్,జిల్లా కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు,ఐటిడిఏ పిఓ చక్రధర్,ములుగు ఆర్‌డిఓ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



మ్యాప్ ద్వారా బృందానికి వివరాలు తెలపుతున్న అధికారులు

వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బాబుపై తిట్ల పురాణం

- తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్ ఆరోపణ

సైఫాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: రెండవసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కెసిఆర్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడును లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన భాషను వాడారని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరకు సుధాకర్ ఆరోపించారు. ఫెడరల్ ఫ్రంట్‌ను తీసుకువస్తానని ప్రగల్భాలు పలుకుతున్న కెసిఆర్ తన భాషను దేశవ్యాప్తంగా వాడతారా? అని ఆయన ప్రశ్నించారు. సోమవారం ఆదర్శ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ తిరిగి అధికారంలోకి రావడంవల్ల ఏలాంటి మార్పులు ఉండవనికేవలం ఆయన దొర అహంకారం, నియంత ృత్వం మాత్రమే ఉంటుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రజలను తప్పుదారి పట్టించడానికే చంద్రబాబుపై బూతు పురాణం విప్పారని, ఫెడరల్ ఫ్రంట్ పేరిట యాత్రలు చేస్తున్నారని, తెలంగాణ అమరులు, ఉద్యమకారుల సంక్షేమాని ్న పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్‌టిఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసిలను గుర్తించిందని, ప్రస్తుతం మాట్లాడుతున్న వారందరూ నాటి తెలుగుదేశం పార్టీ నాయకులేనని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు పెద్ద పీఠవేసిన తెలుగుదేశం పార్టీ సొంత కాళ్ళపైన రాష్ట్రంలో నిలబడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పేదలకు విద్యా, వైద్యం అందు బాటులో లేదని, విద్య పూర్తిగా నిర్వీర్యం అయ్యిం దని, సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదని ఆరోపించారు. కొన్ని పత్రికలు, టివి ఛానల్స్‌ను తన చెప్పుచేతుల్లో పెట్టుకోవాలనే అహంభావంతో యాజమా న్యాలను కెసిఆర్ బెదిరించడం అప్రజాస్వామ్యమన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ ఇంటి పార్టీలో చేరిన కాసుల క ృష్ణను సుధాకర్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దోమ్మాట వెంకటేశ్వర్లు, బుర్రా శ్రీనివాస్‌గౌడ్, కొమరయ్య, హరీష్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చెరకు సుధాకర్

బిసి రిజర్వేషన్లను 34% నుంచి 22%కు తగ్గించిన నేపథ్యంలో

పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీతో బిసి నేతల భేటీ

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34% నుంచి 22%కు తగ్గిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరిని కలిసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య, బిసి నేతలు గుజ్జ కృష్ణ, డి. సురేష్, నీల వెంకటేష్, అనంతయ్య, జైపాల్ ముదిరాజ్ కలిసి చర్చలు జరిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34% నుంచి 22%కు తగ్గిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసిందని, దీనివల్ల రాష్ట్రంలోని 2 కోట్ల మంది బిసిలు తీవ్ర అసంతృప్తితో బాధపడుతు న్నారన్నారని తెలిపారు. మనది ప్రజాస్వామ దేశమని, ఈవ్యవస్థలో ప్రతి కులం, సామాజికవర్గానికి వారి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వారు పేర్కొన్నారు. కానీ ఈరాజకీయ పార్టీలు-ప్రభుత్వాలు కోర్టులు బిసిలకు అన్యాయం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను తగ్గించకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో ఇంటరియమ్ స్టే ఉందని, దీన్ని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని వారు ప్రిన్సిపాల్ సెక్రెటరిని కోరారు. ఈ స్టే తొలగిస్తే ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్స్‌ను కూడా వెంటనే ఉపసంహరించుకోవడానికి వీలవుతుందన్నారు. బిసి రిజర్వేషన్లను తగ్గించకుండా ప్రభుత్వం ఈకింది చర్యలు తీసుకోవాలని బిసి నేతలు విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇంటరియమ్ స్టే ఆర్డర్‌ను వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకోవాలని, దీనికోసం ప్రముఖులైన సీనియర్ అడ్వకేట్లను ఢిల్లీ నుంచి పిలిపించి వాదించాలని ప్రిన్సిపాల్ సెక్రెటరికి సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు కొత్తగా వచ్చింది కాదని 2010లోనే ఈతీర్పు వచ్చిందన్నారు. ఈతీర్పు వచ్చిన తర్వాత 2012లో గ్రామ పంచాయతీ పద్దతిలో పంచాయతీ ఎన్నికలు జరుపాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా బిసి రిజర్వేషన్లను 34% ఉనంచి 22%కు తగ్గిస్తూ జారీచేసిన ఆర్డినెన్స్ వెంటనే ఉపసంహరించుకోవాలని, అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఆర్డినెన్స్ ద్వారా తగ్గించడం అన్యాయమన్నారు. రిజర్వేషన్ల తగ్గింపు వల్ల బిసిల అభివృద్ధికి విఘాతం కల్గిస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెట్టిన తర్వాత బిసిల్లో, ఎన్నికలు 2014 ఎంపిటిసి, జెడ్పీటిసి, మున్సిపల్ ఎన్నికలు బిసిలకు 34% రిజర్వేషన్లను జరిపారన్నారు. అప్పటి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బిసి రిజర్వేషన్లను 34% నుంచి 22%కు తగ్గించడానికి జీవో జారీ చేసిందన్నారు. వెంటనే బిసి సంఘాలు ఉద్యమాలు చేయగా అప్పటి సిఎం బిసి సంఘాలతో చర్చలు జరిపి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి, ప్రముఖులైన న్యాయవాదులను పెట్టి స్టే తీసుకువచ్చి 34% రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే మహిళల నాయకత్వం పెరిగిందన్నారు. బలహీనవర్గాల్లో సామాజిక స్పృహ రాజకీయ చైతన్యం పెరిగిందన్నారు. అలాగే పేద ప్రజల వేష, భాష సంస్కృతిలో మార్పు వచ్చిందన్నారు. ఈదశలో రిజర్వేషన్ తగ్గిస్తే ప్రగతి, పురోగతి తగ్గుతుందన్నారు. సమస్య శాశ్వత పరిష్కారంగా పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టి జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెట్టాలన్నారు. అందుకోసం సిఎం అధ్యక్షతన అఖిలపక్షాని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానితో చర్చలు జరిపి పార్లమెంటులో



పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన బిసి నేతలు

సర్పంచ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల తగ్గింపు

ఆర్డినెన్స్ ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సిఎం నూతన వత్సర శుభాకాంక్షలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి /హైదరాబాద్, డిసెంబరు 31: నూతన సంవత్సరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర ్నర్ నరసింహన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవ త్సరంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు పోవాలని ఆకాంక్షించారు.ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లి విరిసేలా దీవిం చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. కాగా, పుర ప్రముఖులను, ప్రజలను కలుసు కునేందుకు రాజ్‌భవన ్‌లో మంగళవారం సాయంత్రం సాయం్ర తం 4-30 గంటల నుంచి 5-30 గంటల వరకు దర్బార్ హాల్‌లో ఓపెన్ హైౌజ్ కార్యక్రమం ఉంటుందని రాజ్‌భవన్ అధికారులు తెలిపాయి.

హోంమంత్రి శుభాకాంక్షలు

హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలి ప్రజలకు నూతర సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ఏడాదిలాగా ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలో శాంతియుత వాతావరణం వుండాలని భగవంతు డిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడు కలకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని హోం మంత్రి మహమూద్ అలి, డిజిపి మహేందర్ రెడ్డిని ఆదేశించారు. కాగా హోం మంత్రి మహమూద్ అలిని ఫైర్ సర్వీస్ అధికారులు సచివాలయంలో కలిశారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఫైర్‌స్టేషన్ల ప్రారం భోత్సవా లకు రావాలని వారు హోం మంత్రిని కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు, టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ, పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, హిందూపురం నందమూరి బాలకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు.

సిఎంఓ అధికారులను కొనసాగిస్తూ ఉత్తర్వులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి /హైదరాబాద్, డిసెంబరు 31: రెండోసారి ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన కార్యాలయంలోని ఐఏఎస్ అధికారులందరినీ తిరిగి నియామకం చేశారు. సిఎంఓ స్పెషల్ సెక్రటరీలుగా భూ పాల్‌రెడ్డి (ఐఎఫ్ఎస్ రిటైర్డ్), రాజశేఖం ్‌రెడ్డి(రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ (గ్రేడ్-1, డిప్యు టేష ్‌న్‌పై), ముఖ్యకార్యదర్శిగా నర్సింగ్‌రావు (రిటైర్డ్ ఐఏఎస్), కార్యదర్శులుగా స్మిత సబర్వాల్, సందీ ప్‌కుమార్ సుల్తానియా, అదనపు కార్యదర్శిగా కె.మానిక్‌రాజ్‌లను నియామకం చేశారు.

పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అర్హతలు.. నిబంధనలు

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గరిష్టంగా నాలుగు సార్లు నామి నేషన్ వేయవచ్చు...అంగన్‌వాడీ వర్కర్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు...నీటి వినియోగదారుల సంఘం సభ్యులు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు... ఇలా చెప్పుకుంటూ పోతే పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేయడానికి చాలా నిబంధనలు ఉన్నాయి. ఇప్పటికే పంచాయతీ ఎన్నికల్లో గ్రామాలు, వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. దీంతో పోటీకి ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. కాగా సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థులకు, వార్డు అభ్యర్థులకు అనర్హతలు తెలంగాణ పంచాయితీరాజ్ నూతన చట్టం-2018 కొన్ని మార్గదర్శకాలను సూచిస్తున్నాయి. ఇప్పటికే నియమ నిబంధనలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తికి నామినేషన్ పరిశీలనకు రోజుకు ముందు ఒకరు చనిపోతే ప్రస్తుతం ఉన్న పిల్లలకు లెక్కలోకి తీసుకుని అతని అర్హతలను నిర్ణయిస్తారు...ఇద్దరు పిల్లలు ఉన్న తరువాత భార్య గర్భవతి అయినా పోటీకి అనర్హులు...

ఇక అభ్యర్థులు నామినేషన్ రుసుంను పరిశీలిస్తే...ఎస్సీ, ఎస్టీ, బిసిలు జనరల్ సీట్లలో పోటీ చేస్తే దరావత్తు సొమ్ములో రాయితీ పొందే అవకాశం ఉంది. వార్డు సభ్యుడి పదవికి ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులకు నామినేషన్ రుసుం కింద రూ.250, ఇతరులకు రూ.500, సర్పంచ్ పదవికి పోటీ చేసే ఎస్సీ, ఎస్టీ, బిసి, అభ్యర్థులకు రూ.1000, ఇతరులకు రూ.2000లు చెల్ల్లించాలి. జనరల్ స్థానాల్లో పోటీ చేసే, ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులు, వార్డు సభ్యుల పదవి కోసం రూ.250, సర్పంచ్ పదవికి రూ.1000 నామినేషన్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం-2018 ప్రకారం నామినేషన్ పరిశీలన నాటికి అభ్యర్థి వయస్సు 21 సంవత్సరాలు ఉండాలి. పోటీ చేసే వారు గ్రామపంచాయితీ ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయి ఉండాలి. ఒకే వ్యక్తి ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు లేదు.ఒకవేళ ఆ వ్యక్తికి 31.05.1995 కంటే ముందే ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్నట్లయితే అమె/అతడు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కలిగి ఉంటారు. ఆ తరువాత 01.06.1995 కంటే తరువాత ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉంటే పోటీకి అనర్హుడు. ఉమ్మడి రాష్ట్రంలో హైకోర్టు ఉత్తర్వులు డబ్లుపినెంబరు.17947/2005 తేది 19.07.2006 తీర్పు ప్రకారం దత్తత ఇచ్చిన పిల్లలు స్వంత తల్లిదండ్రులకు చెందిన పిల్లలుగానే పరిగణించబడతారు.

కానీ వారిని దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు చెందిన పిల్లలుగా పరిగణింపబడరు. ఒక వ్యక్తి ముగ్గురు పిల్లలు ఉంటే వారిలో ఒకరిని దత్తత ఇచ్చినా కూడా అనర్హుడుగానే పరిగణింపబడతారు. ఒక వ్యక్తి తమ మొదటి భార్య ద్వారా ఇద్దరు పిల్లలు కలిగి ఉండి భార్య చనిపోయినా తరువాత రెండో భార్య ద్వారా ఇంకో సంతానాన్ని పొందితే అతనికి ముగ్గురు సంతానంగా పరిగణిస్తారు. కానీ అతని రెండో భార్య ఒక్క సంతానం కలిగి ఉన్నందున ఆమె పోటీ చేయడానికి అర్హురాలు. ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తికి నామినేషన్ పరిశీలనకు రోజుకు ముందు ఒకరు చనిపోతే ప్రస్తుతం ఉన్న పిల్లలకు లెక్కలోకి తీసుకుని అతని అర్హతలను నిర్ణయిస్తారు.

ఇద్దరు పిల్లలు ఉన్న తరువాత భార్య గర్భవతి అయినా పోటీకి అనర్హులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలలో ఉద్యోగం చేస్తున్న వారు పోటీకి అర్హులు కాదు. కానీ తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం 2018 ప్రకారం నామినేషన్ పరిశీలన తేది నాటికి పోటీ చేస్తున్న వారు తమ ఉద్యోగానికి రాజీనామా చేసి అది ఆమోదించిన తరువాత మాత్రమే పోటీకి అర్హులుగా పరిగణించి నామినేషన్ పరిశీలన చేస్తారు. రేషన్ దుకాణం డీలర్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు అని ఉమ్మడి హైకోర్టు డబ్ల్యుపి నెంబరు 14189/2006లో సోమాద్ద్ వి విక్రం, కె అరుక్ కేసులో సుప్రింకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని రేషన్ షాప్ డీలర్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు అని తీర్పు చెప్పింది.

అంగన్ వాడీ వర్కర్లు ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు కారు. నీటి వినియోగదారులు సంఘం సభ్యులు ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు. సహకార సంఘాల సభ్యులు పంచాయితీ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హత కలిగి ఉంటారు. సహకార సంఘాల చట్టం 1954 కింద సహకార సంస్థలు రిజిస్టరు అవుతాయి. వారు ప్రత్యేక శాసనసభ ద్వారా చట్టం చేయబడి చట్టం ద్వారా నియమించలేదు. అందుకే వారికి అవకాశం ఉంది. స్వచ్ఛంద సంస్థల, మత సంబంధ సంస్థలు, ఛైర్మన్లు, సభ్యులు ఎన్నికల్లో పోటీ చేయరాదు. 1987 హిందూ మత సంస్థల చట్టం, దేవాదాయ శాఖ సెక్షన్ 15 ప్రకారం సంస్థలు ఏర్పాటు చేయబడి ఉన్నాయి.


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ, సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌లో పని చేస్తున్న వారు తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం 25శాతం కంటే ఎక్కువ పెట్టుబడి కలిగిన సంస్థలు, కంపెనీల మేనేజింగ్ ఏజెంట్లు, మేనేజర్లు, సెక్రటరీ పోటీ చేయరాదు. కానీ ఆయా సంస్థలలో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హులు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా 25శాతం కంటే తక్కువ పెట్టుబడి ఉన్న సంస్థలు, కంపెనీ మేనేజింగ్ ఏజెంట్లు, మేనేజర్లు, సెక్రటరీ పోటీ చేయడానికి అర్హులు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థికి ప్రతిపాదకుడుగా ఉన్న వ్యక్తి అదే వార్డు. ప్రాదేశిక నియోజకవర్గం నుంచి పోటీ చేయవచ్చు.అభ్యర్థి తప్పుడు సమాచారం ఇచ్చినప్పటికీ నామినేషన్ తిరస్కరించరు. కానీ అభ్యర్థిపై ఇతరులు ఫిర్యాదు చేస్తే దానికి రిటరి ్నంగ్ అధికారి అభ్యర్థి ఇచ్చిన నామినేషన్ పత్రాలలో ఇచ్చిన సమాచారం తప్పు అని భావించినట్లయితే నేరుగా ఐపిసి సెక్షన్, 177, క్రిమినల్ ప్రోసీసర్ కోడ్ 195 ప్రకారం అదే ప్రాంతానికి చెందిన న్యాయస్థానంలో ఫిర్యాదు చేయాలి. కానీ నామినేషన్ తిరస్కరించరాదు. పోటీ చేస్తున్న వ్యక్తి మతి స్థిమితం లేకుంటే పోటీకి అనర్హుడు అవుతాడు. ల్యునసిచట్టం 1912 ప్రకారం నిర్ధారణ అయితే అనర్హత వేస్తారు. కానీ దానికి ఆ వ్యక్తి తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం నిర్ణీత న్యాయస్థానం ఆ అభ్యర్థి మతి స్థిమితం లేనట్లు నిర్ధారిస్తేనే అతడు అనర్హుడు.

నామినేషన్ వేస్తున్న వ్యక్తి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు అదే రోజు ఇవ్వకపోయినా నామినేషన్ తీసుకుంటారు. కానీ చెక్‌లిస్టులో ఎలాంటి పత్రాలు సమర్పించలేదని, నమోదు చేయాలి. ఆ తరువాత ఇతర డాక్యుమెంట్లు నామినేషన్ల చివరి తేది సాయంత్రం 5గంటల లోపు సమర్పించాలి. ఆ తరువాత ఇచ్చిన స్వీకరించరు. నామినేషన్ తిరస్కరణ అనేది పరిశీలనలో నిర్ణఇంచబడుతుంది.పోటీ చేస్తున్న అభ్యర్థి ప్రతిపాదకుడు నామినేషన్ పత్రాలపై సంతకం పెట్టకుంటే అఫిడవిట్ సమరిప ంచాలి. కానీ దానికి రిటర్నింగ్ అధికారి తనంతటతాను సంతృప్తి పొందాలి. ప్రతిపాదకుని సంతకం ఫోర్జరీ అని తేలితే దానికి రిటర్నింగ్ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి విచారణ తరువాత ఆ నామినేషన్‌తను తిరస్కరించవచ్చు. ఒక అభ్యర్థి ఎక్కువ నామినేషన్లు వేసిన చెల్లుబాటు జాబితాలో ఒక్కసారి మాత్రమే ఉంటుంది. అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరణకు చెల్లుబాటు జాబితా ప్రకటించే వరకు నిరీక్షించి ఉపసంహరించుకోవాలి.నామినేషన్ వేయడానికి అభ్యర్థి, ప్రతిపాదకుడుతో పాటు మరో ముగ్గురిని రిటర్నింగ్ అధికారి తన గదిలోకి అనుమతిస్తారు.

నామినేషన్‌లో అభ్యర్థి సంతకం మరిచిపోతే దానిని తిరస్కరించవచ్చు. ఒకసారి నామినేషన్ వేసిన తరువాత మార్పులు చేర్పులకు అవకాశం లేదు.అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ నోటీసును స్వయంగా సంతకం చేసి నమూనాలో సమయంలోపు రిటర్నింగ్ అధికారికి ఇవ్వాల్సి. అభ్యర్థి ఇవ్వలేని సమయంలో రాతపూర్వకంగా అధికారం ఇవ్వబడిన ప్రతిపాదకుడు, ఎన్నికల ఏజెంట్ ద్వారా రిటర్నింగ్ అధికారికి సమర్పించవచ్చు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎసీ ్స, ఎస్టీ, బిసిలు రూ.1000, ఇతరులు రూ.2000 చెల్లించాలి. అభ్యర్థి ఒక్క సారి నామినేషన్ ఉపసంహరణ తరువాత దానికి రద్దు చేసుకోవడానికి వీలు లేదు. రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరిస్తే దానికి తెలంగాణ పంచాయితీరాజ్ చట్టం ప్రకారం, మరుసటి రోజు సబ్ కలెక్టర్, ఆర్‌డిఓకు అభ్యర్థి రిటర్నింగ్ అధికారి నిర్ణయానికి వ్యతిరేకంగా అప్పీల్ చేయవచ్చు. ఒక వ్యక్తి ఎక్కువ ప్రాదేశిక నియోజకవర్గాలలో/వార్డులలో పోటీ చేయకూడదని తెలంగాణ పంచాయితీరాజ్ చట్టంలో ఎక్కడా లేదు. కానీ ఓటు హక్కు మాత్రం ఒక్కసారి మాత్రమే వినియోగించుకోవాలి.

పోటీ చేస్తున్న వ్యక్తిపై నేరారోపణపై శిక్షపడి దోషిగా నిర్ధారించబడితే పోటీ చేయడానికి అనర్హుడు అవుతాడు. కానీ శిక్షణ అనుభవించకుండా బెయిల్‌పై ఉంటే అనర్హత నుంచి బయటపడినట్లు భావించాలి.

ఫైరింగ్ సాధనలో సిటీ పోలీస్ బాస్‌లు



పోలీసు అకాడమిలో జరిగిన ఫైరింగ్ సాధనలో రివాల్వర్‌తో ఫైరింగ్ చేస్తున్న పోలీ సు కమిషనర్ అంజనీ కుమార్

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: నగర పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు తుపాకులకు పదునుపెట్టారు. నగర శివార్లలోని హిమాయత్ సాగర్‌లో గల రాజ్‌బహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమిలో తమ సర్వీసు రివాల్వర్లు, పిస్టళ్లతో సాధన చేశారు. 30 గజాలు, 50 గజాల దూరం నుంచి గురిచూసి కాల్చడంలో పోటీపడ్డారు. ఇందుకోసం అకాడమిలోని ఫైరింగ్ రేంజిలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఫైరింగ్ సాధనలో పోలీసు కమిషనర్ అంజనీ కుమార్‌తో పాటు అదనపు పోలీసు కమిషనర్లు, జాయింట్ పోలీసు కమిషనర్లు, డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపి స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ సాధన జరిగింది.

ఏడాదిలో మీడియా అకాడమీకి శాశ్వత భవనం

సంస్థ ఛైర్మన్ అల్లం నారాయణ

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త : మీడియా అకాడమీకి కొత్త భవన నిర్మాణం కోసం ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో టెండర్లు ఖరారయ్యాయని రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. పాత భవనం కూల్చివేత పూర్తయిందనీ, త్వరలో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని కొత్త భవనానికి శంకుస్థాపన జరుపుతామని వెల్లడించారు. నూతన అకాడమీ భవన నిరా ్మణం పూర్తయితే రూ. వంద కోట్ల నిధి నుంచి శాశ్వత తరగతులలో జర్నలిజం కోర్సును ప్రారంభించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. సోమవారం సమాచార భవన్‌లోని బోర్డు రూమ్‌లో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది. తెలంగాణ మీడియా అకాడమీకి భారీ ఎత్తున నిధులు కేటాయించడంతో పాత భవనం కూల్చివేత పూర్తయిందని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అకాడమి భవనానికి రూ. 15 కోట్లు మంజూరు చేశారని చెప్పారు.

'కొత్త జిల్లాలకు నవోదయ స్కూళ్లను కేటాయించండి'

న్యూఢిల్లీ, డిసెంబరు 31, ప్రభాతవార్త : తెలంగాణలోని కొత్త జిల్లాలకు నవోదయ విద్యాలయాలను కేటాయించాలని సోమవారం లోక్‌సభలో టిఆర్ఎస్ ఎంపీ వినోద్‌కుమార్ కేంద్రాన్ని కోరారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలను కేటాయించాలని కేంద్ర విద్యాశాఖను కోరినట్లు చెప్పారు. తెలంగాణలోని కొత్త జిల్లాలకు నవోదయ స్కూళ్లను ఏర్పాటు చేయడం వల్ల ఉన్నత విద్య మరింత పటిష్టం అవుతుందన్నారు. దేశవ్యాపంగా రైతులను ఆదుకునే పథకాల తెలంగాణ ప్రభుత్వం వద్ద ఉన్నాయని వినోద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

8, 9 తేదీల్లో దేశవ్యాప్త కార్మిక సమ్మె

హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా జనవరి 8, 9 తేదీల్లో దేశ వ్యాపిత సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కార్మిక వ్యతిరేక విధానాలను సమ్మెతో తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ సమ్మెలో దేశ వ్యాప్తంగా 12 కార్మిక సంఘాలతోపాటు, ఇతర ట్రేడ్ యూనియన్‌లు కలిపి కార్మికుల సమస్యలపై సమ్మెలో పాల్గొంటున్నాయి. ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలను రూ.18 వేల రూపాయలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం, కోల్ ఇండియాలో ఒప్పందాలను అమలు చేయాలని, కనీసం 8 గంటల పని ఉండాలని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని తదితర డిమాండ్ల సాధనకు సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో సింగరేణి, ఆర్టీసీ తదితర సంస్థలతోపాటు, బ్యాంకు రంగ ఉద్యోగులు పాల్గొంటున్నారు.

కన్నడ నటుడు లోక్‌నాథ్ మృతి

బెంగళూరు, డిసెంబరు 31: సీనియర్ కన్నడ నటుడు లోక్‌నాథ్ (91) కన్ను మూసారు. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలసమయంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని రవీంద్రకళాక్షేత్ర ప్రాంగణంలో అభిమానుల సందర్శనం కోసం ఉంచారు. సాయంత్రి నాలుగు గంటలకు బాణశంకరి ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు. దాదాపు 650 చిత్రాలు, వెయ్యినాటకాల్లో లోక్‌నాథ్‌నటించారు. 1970లో సంస్కార అనే చిత్రంతో ఆయన కన్నడ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఈ సినిమా ఆయనకు జాతీయ అవార్డునుసైతం తెచ్చి పెట్టింది. అభిమానులు ఆయన్ను అంకుల్ అని సంబోధిస్తుంటారు. ఆయన చివరగా బీమతీరడల్లి చిత్రంలోనటించారు.

పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

ఇసికి ప్రభుత్వం లేఖ

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త : రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలకు సంబంధించి లైన్ క్లియర్ అయింది. రాష్ట్రంలో నిర్వహించాలనుకుంటున్న గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్‌లను ఇప్పటికే జిల్లాలకు పంపించిన అధికారులు, వాటి వివరాలను పూర్తిచేశారు. పంచాయితీ ఎన్నికల్లో మరో కీలక అడుగు ముందుకు పడింది. గ్రామపంచాయితీ రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయితీరాజ్ శాఖ పంపించింది. అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు సిద్దంగా ఉన్నామని లేఖ రాసింది. పంచాయితీ ఎన్నికలకు సంబంధించి మరో రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. కాగా మూడు విడుతలలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తుంది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లీగల్‌గా గెలిచారు

ట్యాంపరింగ్, అధికార దుర్వినియోగంపై న్యాయపోరాటం

ఓటమిపై టి. కాంగ్రెస్ మేధోమథనం

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో జరిగిన అవకతవకలపై హైకోర్టును ఆశ్రయించాలని టీ కాంగ్రెస్ నిర్ణయించింది. 31 నియోజకవర్గాలలో అతి తక్కువ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓడిన చోట రీ కౌంటింగ్ జరపాలని కోరితే ఎన్నికల కమిషన్ స్పందించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జనవరిలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో భారీ సంఖ్యలో అభ్యర్థులను గెలిపించుకుని సత్తా చాటాలనీ, ఈ దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని తీర్మానించింది. ఈ మేరకు సోమవారం ఇక్కడి ఓ హోటల్‌లో అసెంబ్లీ ఎన్నికలలో ఓటమికి గల కారణాలపై టీ కాంగ్రెస్ నేతలు సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ ఆర్‌సి కుంతియా, టీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్టీ అగ్ర నేతలు దామోదర రాజనర్సింహ్మా, జానారెడ్డి, షబ్బీర్ అలీ, మధుయాష్కితో పాటు ఎన్నికలలో ఓటమిపాలైన పలువురు నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ కుంతియా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కేసీఆర్ ఇల్లీగల్‌గా వ్యవహించారని ఆరోపించారు. 22 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని స్వయంగా ఈసీ రజత్‌కుమార్ ఓటర్లను క్షమాపణ కోరారనీ, ఎన్నికలలో జరిగిన అవకతవకలకు ఈసీ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందనీ, పోలింగ్‌కు, కౌంటింగ్‌కు ఓట్లలో తేడాలు ఉన్నాయని పేర్కొన్నారు.

టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన డ్రగ్స్ స్మగ్లర్లు


రూ.10 లక్షల విలువచేసే కొకైన్ స్వాధీనం

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: నూతన సంవ త్సర వేడుకల్లో క్లబ్బులు, పబ్బులకు విక్రయించేందుకు గోవా నుంచి హైదరాబాద్‌కు కొకైన్ స్మగ్లింగ్ చే సేందుకు యత్నించిన ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి పది లక్షల రూపాయల విలువచేసే 89 గ్రాముల నాణ్యమైన కొకైన్‌ను, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ సోమవారం మీడియాకు వెల్లడించారు. గోవాకు చెందిన లివియో జోసెఫ్ అల్మెద అఇయాస్ పియూష్ (34) గోవాకు వచ్చే పర్యాటకులకు వాహనాలను అద్దెకు ఇచ్చే వ్యాపారం చేసేవాడు. అయితే ఇందులో ఆశించిన లాభాలు రాకపోవడంతో మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడసాగాడు. గోవాకు వచ్చే నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్లతో పరిచయం పెంచుకుని వారి వద్ద నుంచి రెండు వేల రూపాయల నుంచి మూడు వేల రూపాయలకు ఒక గ్రాము కొకైన్‌ను కొని దానిని ఆరు వేల రూపాయల నుంచి ఏడు వేల రూపాయలకు విక్రయించసాగాడు. ఈ క్రమంలో ఇతను హైదరాబాద్‌కు కూడా తరచూ వచ్చి ఇక్కడి క్లబ్బులు, పబ్బులకు వచ్చే వారికి కొకైన్‌ను అమ్మే ్మ వాడు. హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో ఎనిమిది నెలల క్రితం బంజారాహిల్స్‌కు చెందిన శంకర్ (41) అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. గోడలకు రంగులు వేసే శంకర్ కూడా తన కు వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని నడపడం కష్టంగా వుండడంతో పియూష్‌తో చేతులు కలిపేందుకు సిద్ధమయ్యాడు. ఇలా పియూ ష్, శంకర్‌లు కొన్ని నెలలుగా హైదరాబాద్‌లో తమకు నమ్మకంగా వున్న వారికి కొకైన్ అమ్మసాగారు. కొన్నిసార్లు ఇద్దరు కలిసి మాదకద్రవ్యాలను అమ్మగా ఇంకొ న్నిసార్లు ఎవరికి వారు వేరు వేరుగా అమ్మేవారు. పియూష్ నుంచి మూడు వేల రూపాయలకు ఒక గ్రాము కొకైన్‌ను కొనే శంకర్ దానిని పది వేల రూపాయల నుంచి 11 వేల రూపాయలకు అమ్మేవాడు. ఇలా ఇద్దరు కొన్ని నెలలుగా డ్రగ్స్ దందాలో దండిగా సంపాదించారు. సోమవారం రాత్రి జంట నగరాలలో జరిగే నూతన సంవత్సర వేడుకల కోసం క్లబ్బులు, పబ్బులు సిద్ధమవుతుండగా ఇదే సమయంలో పియూష్, శంకర్‌లు 89 గ్రాముల నాణ్యమైన కొకైన్‌ను గోవా నుంచి హైదరాబాద్‌కు సోమవారం ఉదయం తీసుకు వచ్చారు. ఈ సరుకును మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తమకు పరిచయం వున్న వారికి ఇవ్వాల్సి వుంది. అయితే దీనిపై ముందే సమాచారం వున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ సిబ్బంది బంజారాహిల్స్‌లోని ఫిల్మ్ నగర్ వద్ద కాపుకాయగా మాదక ద్రవ్యాలతో పియూ ష్, శంకర్ లు దొరికిపోయారు. వీరి వద్ద మూడు సెల్‌ఫోన్లు కూడా లభ్యమయ్యాయి. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో కీలక సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లోకేశ్వరరావును కమిషనర్ అంజనీ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు కూడా పాల్గొన్నారు.



డ్రగ్స్ స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న కొకైన్‌ను చూపుతున్న పోలీసు కమిషనర్ అంజనీ కుమార్. ఫోటోలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు కూడా వున్నారు.

దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌ఒకు ఆర్‌విఎన్‌ఎల్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి



పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న ఉమాశంకర్‌కుమార్

సికింద్రాబాద్ (మెట్టుగూడ), డిసెంబరు 31, ప్రభాతవార్త : దక్షిణ మధ్యరైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి (సిపిఆర్‌ఓ)గా పనిచేసిన ఎం. ఉమాశంకర్‌కుమార్ రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు అయన సికింద్రాబాద్‌లో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీరించారు. ఉమాశంకర్ 1997 వ సంవత్సరం ఇండియన్ రైల్వే సర్వీసెస్ అఫ్ సిగ్నల్ ఇంజనీర్స్ బ్యాచ్‌కి చెందిన వారు.ఈయన ఓ.యూ నుంచి ఈసీఈ ఇంజనీరింగ్ పట్టా అందుకున్నారు. ఈయన సింగాపూర్‌లోని లీ కువాన్ యూ స్కూల్ అఫ్ పిబ్లిక్ పాలసీలో ప్రొఫెషనల్ ట్రైనింగ్ పొందారు. ఇండియన్ స్కూల్ అఫ్ బిజినెస్ పబ్లిక్ పాలసీ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేయడం జరిగింది.

మీడియాల్లో వార్తా ప్రసారాలను క్రియాశీలకంగా అందించడంలో ఈయన చేసిన నిరంతర కృషితో దక్షిణ మధ్య రైల్వేకు రైలు వినియోగదారులతో విశ్వసనీయమైన సత్సంబంధాలు ఏర్పడ్డాయి. స్వచ్ఛ రైల్ -స్వచ్ఛ భారత్ పరిశుభ్రత ఉద్యమంలో ఈయన ప్రధాన పాత్రపోషించారు. ప్రజా సంబంధాల విభాగానికి ఎన్నో ప్రశంసలు గుర్తింపులతో పాటు 2018 ఎప్రిల్‌లో భోపాల్‌లో జరగిన అల్ ఇండియా రైల్వే ఎగ్జిబిషన్‌ల్లో ప్రథమ బహుమతి సాధించి రికార్డు కొట్టారు.

రైల్వే బోర్డు ఛైర్మన్‌గా వినోద్‌కుమార్ యాదవ్

దక్షిణ మధ్య రైల్వే జి.ఎం. వనోద్‌కుమార్ యాదవ్, ఐఆర్ఎస్ఈఈ రైల్వే బోర్డు మంత్రిత్వశాఖ ఛైర్మన్‌గా, భారత ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఉన్నత స్థాయి నియామక మంత్రి వర్గ కమీటి అయన నియామకాన్ని నేడు అమోదించి ప్రస్తుత ఛైర్మన్ అశ్వని లోహాని తరువాత అయన స్థానంలో భాధ్యతలు స్వీకరిస్తారు. వినోద్‌కుమార్ యదవ్ భారతీయ రైల్వే సర్వీస్ అఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీయర్స్ (ఐఆర్ఎస్ఇఇ) 1980 బ్యాచ్‌కు చెందిన వారు వీరు ఎంబిఏ (టెక్నికల్ మానేజ్‌మెంట్) డిగ్రీ, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచులర్స్ డిగ్రీని యూ.పి, అహాబాద్ యూనివర్సీటీ నుండి పొందారు. రైల్వేలో ఫిబవరి 1982లో అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా ప్రారంభమైన అయన ఉద్యోగ జీవితం ఎన్నో సంస ్థల్లో కార్యనిర్వాహణకు పనిచేశారు. ఏడిఆర్ఎం (అపరేషన్)గా ఢిల్లీ డివిజన్‌లో డిఆర్ఎంగా పని చేశారు. ఛీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా ఉత్తర్ రైల్వేలో సేవలు అందించారు.

ఎపి సిఎం చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంది

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందనిమాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ ంధ్రా ప్రజలే చంద్రబాబుకు ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఓటమికి బాబు ఇప్పట్నుంచే సాకులు చెబుతున్నట్లు ఉన్నారన్నారు. తెలంగాణభవన్‌లో చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసిఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు బాబు సమాధానం చెప్పకుండా ఏవేవో మాట్లాడుతన్నారన్నారు. మోడీతో బిజెపితో టిఆర్ఎస్‌కు ఎపుడూ రాజకీయ సంబంధాలులేవన్నారు. కేవలం రాజ్యాంగబద్ధమైన సంబంధమే కేంద్రంతో ఉందన్నారు. చంద్రబాబు పూటకో విదానంతో ముందుకు పోతున్నారని విమర్శించారు.

హైకోర్టుపై అఫిడవిట్ గురించి చంద్రబాబును మాట్లాడమని కేసిఆర్ అడిగితే వేరేది మాట్లాడుతున్నారన్నారు. ఎన్టీఆర్‌ను దించేందుకు కేసిఆర్ సూత్రధారి అయితే కేసిఆర్‌యే అపుడు సిఎం అయ్యే వారు కదా అని పేర్కొన్నారు. చంద్రబాబు తన అబద్దాలతో ఏపీ ప్రజలను వంచిస్తున్నారని ఆయన తెలిపారు. కేసిఆర్ తెలంగాణ కోసం గొంగళి పురుగునైనా ముద్దు పెట్టుకుంటానన్నారు.

2004లో కాంగ్రెస్‌తో 2009లో టిడిపితో టిఆర్ఎస్ పొత్తు పెట్టుకుందని తెలంగాణ కోసమేనన్నారు. తెలంగాణ కోసం అన్ని పార్టీలను ఒప్పించిన ఘనత కేసిఆర్‌దన్నారు. చివరకు చంద్రబాబును తెలంగాణ కోసం ఒప్పించే కేసిఆర్ టిడిపితో పొత్తు పెట్టుకున్నారన్నారు. 2004లో చంద్రబాబును బండకేసి కొట్టింది కా ంగ్రెస్, టిఆర్ఎస్ పొత్తేనని గుర్తు చేశారు. 2009లో టిఆర్ఎస్‌తో పొత్తుకు ముందుకొచ్చింది టిడిపియేనన్నారు. అణువణువునా తెలంగాణపై వ్యతిరేకత ఉన్న చంద్రబాబుతో కూడా జై తెలంగాణ అనిపించడంతో సహా 36 పార్టీలను తెలంగాణ కోసం ఒప్పించిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. చంద్రబాబే కేసిఆర్ దారిలోకి వచ్చారనీ..కేసిఆర్ బాబు దారిలోకి రాలేదన్నారు. కేసిఆర్ తన ప్రెస్‌మీట్‌లో బాబుతో పాటు మోడీని ఎండగట్టారని గుర్తు చేశారు. మొన్నటి ఎన్నికల్లో మోడీ కేసిఆర్ దోస్తీ అంటూ బాబూ ఎంత చెప్పినా ప్రజలు టిఆర్ఎస్‌ను ఆదరించారని..రేపు ఏపిలో కూడా అదే జరుగుతుందన్నారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం చంద్రబాబు లాగా కేసిఆర్ అబద్దాలు చెప ్పలేదన్నారు. గోబెల్సే ఆశ్చర్యపడే రీతిలో బాబు అబద్దాలు ఆడుతున్నారని దుయ్యబట్టా ్టరు.

రాష్ట్రాలు విడిపోయినా హైకోర్టు ఎందుకు కలిసి ఉండాలన్న కారణం బాబు చెప్పలేకపోయారనాను. నాలుగున్నరేళ్లలో హైకోర్టు భవనం కూడా కట్టలేకపోయారని జగదీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసిఆర్‌తో చంద్రబాబు అభివృద్ధిలో పోటీ పడలేరని..ఎవరిని అడిగినా తెలంగాణ అభివృద్ధి గురించి చెబుతారన్నారు. మోడీ, జగన్‌లతో ఎలా వ్యవహరించాలో కేసిఆర్‌కు తెలుసునన్నారు. పక్కరాష్ట్రాలతో సంబంధాల విషయంలో కేసిఆర్ రాజకీయ పరిణితో వ్యవహరించారన్నారు. మహారా ష్ట్రతో సాగునీటి ఒప్పందం ఒక్కటి చాలునని, కేసిఆర్ రాజకీయ పరిణతి తెలుసుకోవడానికన్నారు. చంద్రబాబు.. కేసిఆర్‌తో పాలనలో పోటీ పడాలని కోరారు. ఇకనైనా చంద్రబాబు అబద్దాలు ఆపాలన్నారు. కేసిఆర్ బూచి చూపించి ఏపిలో ఓట్లు పొందాలనుకుంటే అది బాబు తెలివితక్కువతనమే అవుతుందన్నారు. బాబు.బాబ్లీ తరహా రాజకీయాలు అందరికి తెలుసునని జగదీశ్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

ఐసిసి టీ20 కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్



దుబాయ్ : భారత మహిళా క్రికెటర్ హర్మన ప్రీత్ కౌర్ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) టీ20 కెప్టెన్‌గా ఎంపికయ్యారు. ఈ ఏడాదికిగాను అత్యుత్తమ మహిళా క్రికెట్ జట్లను ఐసిసి ఎంపిక చేయగా, అందులో టీ20 విభాగంలో హర్మన్ ప్రీత్ కెప్టెన్‌గా నియమించబడ్డారు. ఈ మేరకు సోమవారం అత్యుత్తమ మహిళా వన్డే, టీ20 జట్లను ఐసిసి ప్రకటించింది. టీ 20 ఫార్మాట్లలో భారత నుంచి హర్మన్‌తో పాటు స్మృతీ మంధాన, పూనమ్ యాదవ్‌లకు చోటు దక్కింది. ఇక వన్డే విభాగంలో భారత్ నుంచి స్మృతీ మంధాన, పూనమ్ యాదవ్‌లకు మాత్రమే స్థానం దక్కగా, కెప్టెన్‌గా న్యూజిలాండ మహిళా క్రికెటర్ సుజీబేట్స్ నియమించబడ్డారు. 2018గాఉ క్రీడాకారిణుల ప్రదర్శనలో భాగంగా మీడియా-బ్రాడ్‌కాస్టర్స్ సభ్యులతో కూడిన బృందం విడివిడిగా రెండు అత్యుత్తమ జట్లను ఓటింగ ద్వారా ఎన్నుకుంది. నవంబర్‌లో జరిగిన ఐసిసి వహిళల వరల్డ్ టీ 20 లో భారత జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరడంలో హర్మన్ ప్రీత్ కీలక పాత్ర పోషించారు. ఆ టోర్నమెంట్‌లో కౌర్160.5 స్ట్రైక్‌రేట్‌తో 183 పరుగులు చేశారు. 2018లో హర్మన్ ప్రీత్ 25టీ 20 మ్యాచ్‌లు ఆడి 126.1 స్ట్రైక్‌రేట్‌తో 663 పరుగులు సాధించారు. మరొకవైపు ఐసిసి టీ 20 ర్యాంకింగ్స్‌లో కౌర్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు.

ఐసిసి మహిళా టీ20 జట్టు : హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్, భారత్), స్మృతీ మంధాన(భారత్), అలైస్సా హేలీ (ఆస్ట్రేలియా, వికెట్ కీపర్), సుజీబేట్స్ (న్యూజిలాండ్), నాటేటీ స్కీవర్(ఇంగ్లండ్), ఎలైసె పెర్రీ (ఆస్ట్రేలియా), అష్లే గార్డనర్(ఆస్ట్రేలియా), కాస్పెర్క్ (న్యూజిలాండ్), మెగాన్ స్కట్(ఆస్ట్రేలియా), రుమానాఅహ్మాద్ (బంగ్లాదేశ్), పూనమ్ యాదవ్(భారత్)

ఐసిసి వన్డే జట్టు : సుజీ బేట్స్ (కెప్టెన్, న్యూజిలాండ్), స్మృతీ మంధాన, టామీ బీమౌంట్(ఇంగ్లండ్), డేన్‌వాన్ నీకెర్క్(దక్షిణాఫ్రికా), సోఫీ డివైన్(న్యూజిలాండ్), అలైస్సా హేలీ(వికెట్ కీపర్, ఆస్ట్రేలియా), మారింజన్నే కాప్(దక్షిణాఫ్రికా), దాటిన్ (వెస్టిండీస్), సానా మిర్(పాకిస్తాన్), సోఫీ ఎక్లేస్టోన (ఇంగ్లండ్), పూనమ్ యాదవ్ (భారత్)

తేడా.. కోహ్లీ, పుజారా!



క్రీడావిభాగం : ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య ప్రధాన తేడా విరాట్ కోహ్లీ, చతేశ్వరా పుజారా అని ఆసీస్ కోచ్ జస్టిన లాంగర అన్నాడు. తమ బ్యాటింగ లైనప్‌లో ప్రపంచ స్థాయి బ్యాట్స్‌మెన్ లేకపోవడం ఇబ్బందికరంగా మారిందన్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత 131 పరుగులు తేడాతో విజయం సాధించింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో నిలిచింది. కీలకమైన నాలుగో టెస్టు గురువారం సిడ్నీలో మొదలవుతుంది. నిజం చెప్పాలంటే ఈ దశలో సిరీస్‌లో ప్రధాన తేడా పుజారా, కోహ్లీ తొలి ఇన్నింగ్స్‌లో పుజారా సగటు 53, కోహ్లీ సగటు 46. రెండో ఇన్నింగ్స్‌లో పరుగులేమి చేయలేదు. దీన్నుంచి మేం నేర్చుకున్న పాఠం వారు ఒత్తిడిని అధిగమించారు. బ్యాటింగ ఒక కళ! ఇందులో ఒత్తిడిని ఆస్వాదించడం కీలకం.టెస్టు క్రికెట్‌లో చాలా సమయం ఉంటుంది. ప్రస్తుత టీ 20 యుగంలో అన్నీ త్వరగా, వెంటనే కావాలి. పైగా స్ట్రైక్‌రేట్ గురించి మాట్లాడుతున్నారు. మా కుర్రాళ్లు ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నారు. అలా జరక్కపోతే ఇలాంటి ఓటములే ఎదురవుతాయి. అని లాంగర అన్నాడు. మెల్‌బోర్న్ టెస్టు చాలా కఠినంగా సాగింది. మేం పూర్తిగా అలసిపోయాం. నాలుగో టెస్టు ముందు విశ్రాంతి అవసరం. ఫించ్‌లో నిలకడ లోపించింది. మిడిలార్డర్ సైతం ఇదే సమస్యతో సతమతం అవుతోంది. కుర్రాళ్లు ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నారు. సిరీస్ గెలవకుండా డ్రాతో టీమిండియాను పంపిస్తే మాకు బాగుంటుంది. అని లాంగర్ పేర్కొన్నాడు.



మెల్‌బోర్న్‌లో మెరిసిన కోహ్లీ సేన

- సిరీస్లఓ 2-1తో ఆధిక్యం
- టెస్టులో భారత్‌కిది 150వ విజయం

ఆసీస్ గడ్డపై టీమిండియా ఎన్నడూ 2-1తో ఆధిక్యం సాధించలేదు.. ఈ సారి గెలిచి చూపించింది. బాక్సింగ్ డే టెస్టులో భారత్‌పై ఆస్ట్రేలియా జట్టుకు ఓటమి లేదు. ఈ సారి వారికి ఆ రుచి తెలిసేలా చూపించింది. పెర్త్ టెస్టులో దారుణ ఓటమితో కసిగా చెలరేగిన టీమిండియా సమష్టి కృషికి దక్కిన ప్రతిఫలమిది. ఇక ఏడు దశాబ్దాల సిరీస్ కలను నెరవేర్చుకునేందుకు భారత్‌కు మరొక్క విజయం చాలు.. ప్రత్యర్థి ఆటగాళ్లతో పాటు కామెంటేటర్లు కూడా రెచ్చగొట్టిన వేళ.. ఆటతోనే వారికి బదులిస్తూ మెల్‌బోర్న్ మైదానంలో కోహ్లీ సేన మెరిసింది. అంతేనా.. ఈ విజయంతో జట్టు పరంగా, వ్యక్తిగతంగానూ పలు రికార్డులను కూడా తిరగరాస్తూ విమర్శకులకు తమ సత్తా ఎలాంటిదో చూపించింది. ఆఖరి రోజు కేవలం రెండు వికెట్ల దూరంలో నిలిచిన భారత విజయంపై వరుణుడు కాస్త ఉత్కంఠ రేపినా.. మ్యాచ్‌ను ముగించేందుకు కోహ్లీ సేనకు 27బంతులు సరిపోయాయి. అలాగే ఈ ఫార్మాట్‌లో టీమిండియాకిది 150వ విజయం కావడం విశేషం.

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో భారత్ 137 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఆదివారం ఆఖరి రోజు ముగిసిన ఈ మ్యాచ్‌లో మిగిలిన రెండు వికెట్లను భారత్ 4.3 ఓవర్లలోనే నేలకూల్చింది. ఆసీస్ తమ ఓవర్‌నైట్ స్కోరుకు మూడు రన్స్ మాత్రమే జత చేసింది. ఫలితంగా తమ రెండో ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 261 పరుగులకు ఆలౌటైంది. ఈ గెలుపుతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యం సాధించడంతో పాటు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కూడా నిలబెట్టుకుంది. ప్యాట్‌కమిన్స్(114 బంతుల్లో 5ఫోర్లు, 1 సిక్స్‌తో 63) పోరాటం ఐదో రోజు ఎక్కువసేను సాగలేదు. బుమ్రా, జడేజాలకు మూడేసి వికెట్లు, ఇషాంత్, షమి రెండేసి వికెట్లు సాధించారు. మొత్తం 9 వికెట్లతో విజయంలో కీలక పాత్ర పోషించిన బుమ్రాకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దక్కింది.

భయపెట్టిన వర్షం : ఆఖరి రోజు తొలి గంటలోపే మ్యాచ్‌ను ముగించేద్దామనుకున్న టీమిడియాను.. తమ జట్టు విజయానందాన్ని చూద్దామనుకుని టివి ఆన్ చేసి ఫ్యాన్స్‌ను భారీ వర్షం టెన్షన్ పెట్టింది. సమయం గడుస్తున్నా ఎంతకీ తెరిపినివ్వకపోవడంతో అసలు మ్యాచ్ జరిగేనా? అనే సందేహం నెలకొంది. అటు తొలి సెషన్ మొత్తం తుడిచి పెట్టుకుపోయింది. వర్షం అగే సూచనలు కనిపించకపోవడంతో కాస్త ముందుగానే లంచ బ్రేక్ ప్రకటించారు. చివరికి రెండున్నర గంటల తర్వాత కానీ ఆట సాధ్యపడలేదు. ఇక 258/8 ఓవర్ నైట్‌తో స్కోరుతో రండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆసీస్.. కమిన్స్, లియాన్ నుంచి అద్భుతం ఆశించినా భారత పేసర్లు వారిని చావుదెబ్బ తీశారు. ముందుగా మ్యాచ్‌ను ఐదో రోజుకు తీసుకొచ్చిన ప్యాట్ కమిన్స్‌ను 89వ ఓవర్‌లో బుమ్రా అవుట్ చేశాడు. అతడు వేసిన అవుట్ స్వింగర్ ఎడ్జ్ తీసుకుని స్లిప్‌లో ఉన్న పుజారా చేతుల్లో పడింది. ఆ తర్వాతి ఓవర్లోనే లియాన్‌ను ఇషాంత్ పెవిలియన్‌కు చేర్చగా 37 ఏళ్ల తర్వాత ఎంసిజిలో భారత్ ఆటగాళ్లు సింహనాదం చేశారు.

హారికకు 21వ స్థానం

క్రీడావిభాగం : వరల్డ్ బ్లిట్జ్ చెస్ చాంపియన్‌షిప్ మహిళల విభాగంలో తెలుగు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక(10.5పాయింట్లు) 21వ, కోనేరు హంపి(10 పాయింట్లు) 24వ స్థానాల్లో నిలిచారు. మొత్తం 17 రౌండ్లపాటు జరిగినటోర్నీలో రష్యాకు చెందిన కేటరియా లెగ్నో(13.5) విజేతగా నిలిచింది. ఓపెన్‌లో దిగ్గజం విశ్వనాథన ఆనంద్ 21 రౌండ్లలో 12 పాయింట్లతో 46వ స్థానంలో నిలిచాడు. కాగా, మరో గ్రాండ మాస్టర్ పెంట్యాల హరికృష్ణ 13 రౌండ్లలో 5.3 పాయింట్లతో 193వ స్థానానికి పరిమిత మయ్యాడు. నార్వే గ్రాండ్ మాస్టర్ మాగ్నస్ కార్ల్‌సన్ టైటిల్ నెగ్గాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.